
మీడియాకు సంబంధించిన అన్ని విషయాల కోసం 9246213493
సహాయ
మీడియా సర్వీసు రి.
3-7-255,మన్సూరాబాద్,ఎల్బీనగర్,హైదరాబాద్-68

www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083
అనుక్షణం
# నవభూమి
ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక
Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
Navabhoomi daily fallows..
హైదరాబాద్ | 19 గురువారం | డిసెంబర్ 2024 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:3 సంచిక: 94

ANU FURNITURE®
HYDERABAD | BENGALURU
Call: +91 9100913033, 8688003033



# 3 కీలక బిల్లులకు ఆమోదం



- వాడీవేడిగా తెలంగాణ అసెంబ్లీ
- అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య మాటల తూటాలు
- యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్
- యూనివర్సిటీ, విశ్వవిద్యాలయాల చట్టసవరణ,
- జీఎస్టీ చట్ట సవరణ బిల్లులకు అసెంబ్లీ ఆమోదం
- స్పోర్ట్స్ యూనివర్సిటీ బిల్లును సీఎం తరపున శాసనసభలో ప్రవేశపెట్టిన మంత్రి కొండా సురేఖ
- బీఆర్ఎస్,బీజేపీల నిరసనల మధ్యే బిల్లు ఆమోదం

హైదరాబాద్-నవభూమిబ్యూరో
తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు బుధవారం వాడీవేడిగా సాగాయి. అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య మాటల తూటాలు పేలాయి. అయినప్పటికీ ఈ సమావేశంలోనే శాసనసభ మూడు ప్రభుత్వ బిల్లులకు ఆమోద ముద్ర వేసింది. యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, విశ్వవిద్యాలయాల చట్టసవరణ, జీఎస్టీ చట్ట సవరణ బిల్లులకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. స్పోర్ట్స్ యూనివర్సిటీ బిల్లును ముఖ్యమంత్రి తరపున దేవాదాయశాఖా మంత్రి కొండా సురేఖ శాసనసభలో ప్రవేశపెట్టారు. స్పోర్ట్స్ యూనివర్సిటీ ఉద్దేశాలు, లక్ష్యాలను మంత్రి తెలియజేశారు. ఈ దశలో బీఆర్ఎస్, బీజేపీ సభ్యులు సభలో ఆందోళనకు దిగారు. పరిశ్రమల కోసం భూసేకరణ, రైతుల అక్రమ అరెస్టులపై తామిచ్చిన వాయిదా తీర్మానాన్ని చర్చకు చేపట్టాలని బీఆర్ఎస్ పట్టుబట్టింది. ప్లకార్డులతో బీఆర్ఎస్ సభ్యులు ఆందోళనకు దిగారు. మరోవైపు, ఇదే సమయంలో ఆరు గ్యారెంటీలు అమలు చేయనందుకు తాము ఇచ్చిన సభా హక్కుల ఉల్లంఘన నోటీసు విషయమై బీజేపీ సభ్యులు పట్టుబట్టారు. ఇరు పార్టీల సభ్యులు సభలో నినాదాలు చేస్తూ ఆందోళన కొనసాగించారు. బీఆర్ఎస్, బీజేపీ సభ్యుల నిరసనల మధ్యే కాంగ్రెస్ సభ్యులు క్రీడా విశ్వవిద్యాలయం బిల్లుపై చర్చలో పాల్గొన్నారు. విపక్ష సభ్యుల ఆందోళనపై ఘాటుగా స్పందించారు అసెంబ్లీ వ్యవహారాల శాఖా మంత్రి శ్రీధర్ బాబు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం సరికాదని, పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో ఏం జరిగిందో అందరికీ తెలుసని శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సభా హక్కుల ఉల్లంఘన నోటీసును సభాపతి నిబంధనల మేరకు చేపడతారన్నారు.

# ఘోర పడవ ప్రమాదం

- ముంబై అరేబియన్ సముద్ర జలాల్లో నీట మునిగిన పడవ
- గేట్ వే ఆఫ్ ఇండియా నుండి ఎలిఫెంటా కేవ్స్‌కు వెళ్తుండగా ప్రమాదం
- 110 మందిని తీసుకెళ్తున్న ఫెర్రీ పడవను ఢీకొన్న స్పీడ్ బోట్
- ముగ్గురు నావికా సిబ్బందితో సహా 13 మంది మృతి
- పలువురి ఆచూకీ గల్లంతు..101 మందిని రక్షించినట్లు సీఎం ప్రకటన
- మృతుల కుటుంబాలకు ఐదులక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా



ముంబై-నవభూమిబ్యూరో
ముంబై సముద్ర తీరంలో బుధవారం ఘోర పడవ ప్రమాదం చోటు చేసుకుంది. గేట్ వే ఆఫ్ ఇండియా నుంచి ఎలిఫెంటా ద్వీపానికి ప్రయాణికులతో వెళ్తోన్న ఫెర్రీ మునిగి పోయింది. ఈ ప్రమాదంలో 13 మంది మృతి చెందారని, 101 మందిని కాపాడినట్లు మహా రాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ వెల్లడించారు. కాగా, ఈ ఘటన ఫెర్రీని స్పీడ్ బోటు ఢీకొనడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో మరికొందరి ఆచూకీ లభ్యం కాలేదని, వారికోసం గాలింపు కొనసాగుతోం దని దేవేంద్ర ఫడ్నవీస్ తెలిపారు. దీంతో మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. 'గేట్ వే ఆఫ్ ఇండియా' నుంచి ఎలిఫెంటా గుహలకు 'నీల్‌కమల్' అనే ఫెర్రీ.. 110 మందికిపైగా పర్యటకులతో బయల్దేరింది. అయితే, చక్కర్లు కొడుతూ వేగంగా వచ్చిన ఓ చిన్న బోటు దాన్ని బలంగా ఢీకొట్టింది. దీంతో ఫెర్రీ మునిగి పోయింది. దీంతో తమను కాపాడాలంటూ ప్రయాణికులు ఆర్తనాదాలు చేశారు. వెంటనే స్పందించిన రెస్క్యూ బృందాలు భారీ ఆపరేషన్ చేపట్టాయి. 11 నేవీ పడవలతో సహా తీర ప్రాంత దళాలకు చెందిన మూడు పడవలు, నాలుగు హెలికాప్టర్లు కూడా ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. 101 మందిని రెస్క్యూ బృందాలు కాపాడాయి. అయితే, అప్పటికే లైఫ్ జాకెట్లు కాపాడలేకపోవడంతో 13 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. పలువురు గల్లంతయ్యారు. కాగా, ప్రమాద ఘటనకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.
'ఎలిఫెంటా ద్వీపానికి వెళ్లే మార్గంలో నీల్కమల్ పడవ ప్రమాదానికి గురైందని మాకు సమాచారం అందింది. నేవీ, కోస్ట్ గార్డ్, పోర్ట్,

# ఛలో రాజ్ భవన్
# అధికార కాంగ్రెస్ ఆందోళన

- అదాని ఆర్థిక అవకతవకలపై ప్రధాని స్పందించడం లేదంటూ ఏఐసీసీ దేశ వ్యాప్త ఆందోళనకు పిలుపు
- టీపీసీసీ పిలుపు మేరకు నెక్లెస్ రోడ్డు వద్ద కాంగ్రెస్ ఆందోళన
- సీఎం రేవంత్,టీపీసీసీ నేత మహేశ్,పరిశీలకురాలు దీపాదాస్ మున్షీతో పాటు కాంగ్రెస్ శ్రేణులు హాజరు




హైదరాబాద్-నవభూమిబ్యూరో
తెలంగాణ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ నేడు చలో రాజభవన్ కు పిలుపునిచ్చింది. ఈ క్రమంలో నెక్లెస్ రోడ్‌లో ఇందిరా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, శ్రేణులు భారీగా తరలివచ్చారు. గౌతమ్ అదాని ఆర్థిక అవకతవకలతో దేశ ప్రతిష్ట దిగజారినా భారత ప్రధాని నరేంద్ర మోదీ దీనిపైన స్పందించడం లేదని కాంగ్రెస్ అధిష్టానం తీవ్ర విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే. అధికార కాంగ్రెస్ భారీ నిరసన ఈ సమయంలో కాంగ్రెస్ ఢిల్లీ పెద్దలు పిలుపుతో తెలంగాణ రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్ నిరసన నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా నేడు టిపిసిసి చలో రాజభవన్ కు పిలుపునిచ్చింది. ఈ క్రమంలో నెక్లెస్ రోడ్డు వద్ద కాంగ్రెస్ శ్రేణులు చలో రాజభవన్ కు రంగంలోకి దిగారు. అమెరికాలో అదానిపై నమోదైన కేసుల్లో విచారణ జరపాలని, జెపిసి వేసి విచారణ చేయాలని ఈ క్రమంలో డిమాండ్ చేస్తున్నారు. అంతేకాదు మణిపూర్లో తీవ్రమైన శాంతిభద్రతల సమస్య ఉన్నప్పటికీ ప్రధాని నరేంద్ర మోదీ ఇప్పటివరకు సందర్శించక పోవడాన్ని కూడా నిరసిస్తూ నేడు చలో రాజభవన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇక చలో రాజ్ భవన్ నిరసన ర్యాలీలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఏఐసిసి ఇన్చార్జి దీపా దాస్ మున్షి తో పాటు మంత్రులు ఇతర ప్రజాప్రతినిధులు కూడా పాల్గొననున్నారు. ఏఐసిసి దేశవ్యాప్త ఆందోళనలకు పిలుపు ఈ కార్యక్రమం ద్వారా దేశవ్యాప్త సమస్యల పైన తెలంగాణ అధికార కాంగ్రెస్ ప్రధానంగా ఫోకస్ చేయనుంది. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఏఐసిసి దేశవ్యాప్త ఆందోళనలకు పిలుపునిచ్చిన క్రమంలో నేడు తెలంగాణ రాష్ట్రంలోనూ చలో రాజభవన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

# బంగాళాఖాతంలో ధరణి

- తెలంగాణాలో ఇకపై భూ భారతి..మంత్రి పొంగులేటి కీలక ప్రకటన!
- గత ప్రభుత్వంలో తీసుకొచ్చిన ధరణితో ఎన్నో సమస్యలు తలెత్తాయన్న మంత్రి
- ధరణి కారణంగా భూములు ఉన్న రైతులు, లక్షలాది మందికి ఎంతో ఇబ్బంది
- భూ యజమానికి తెలియకుండానే భూమి చేయి దాటిపోయిన పరిస్థితులు
- కొత్తగా భూభారతి చట్టాన్ని తెస్తున్నాం..ఆర్వోఆర్ చట్టం-2020 ప్రక్షాళన
- తెలంగాణ భూ భారతి బిల్లు 2024ను సభలో ప్రవేశపెట్టిన మంత్రి పొంగులేటి



హైదరాబాద్-నవభూమిబ్యూరో
తెలంగాణా అసెంబ్లీలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. భేషజాలకు పోయి ధరణిని రద్దు చేయటం లేదని, ప్రజా సమస్యల పరిష్కారానికే ధరణి పోర్టల్ రద్దు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నేడు నాలుగో రోజు కొనసాగుతున్నాయి. ముందుగా ప్రశ్నోత్తరాల సమయం కొనసాగింది. తెలంగాణ భూ భారతి బిల్లు 2024ను సభలో ప్రవేశపెట్టిన మంత్రి ఆ తర్వాత ప్రభుత్వం సభలో రెండు కీలక బిల్లులు... తెలంగాణ జీతాలు, ఫించన్ చెల్లింపు అనర్హతల తొలగింపు బిల్లు 2024ను శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి మంత్రి శ్రీధర్ బాబు ప్రవేశ పెట్టగా..., తెలంగాణ భూ భారతి బిల్లు 2024ను రెవిన్యూ, గృహ నిర్మాణం, సమాచార,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రవేశ పెట్టారు. ధరణితో సమస్యలు, కోర్టుల్లో భూ వివాదాలు ఈ సందర్భంగామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలంగాణ భూ భారతి బిల్లుపై సభలో వివరణ ఇచ్చారు. గత ప్రభుత్వంలో తీసుకొచ్చిన ధరణితో ఎన్నో సమస్యలు తలెత్తాయని ఆయన పేర్కొన్నారు. రెవెన్యూ అధికారుల దగ్గర పరిష్కారం కావలసినవి కూడా కోర్టులకు చేరాయనీ చెప్పారు. ధరణి

# ఏపీలో జికా వైరస్ కలకలం

- మర్రిపాడు మండలం వెంకటాపురం బాలుడికి జికా వైరస్ లక్షణాలు
- బాలుడి రక్త నమూనాలు పూణే ల్యాబ్‌కు పంపిన అధికారులు
- గ్రామంలోనే బాలుడికి వైద్య పరీక్షలు..కార్పొరేట్ వైద్యం కోసం చెన్నైకు
- గ్రామస్థులందరికీ వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్న మంత్రి ఆనం



నెల్లూరు-నవభూమిబ్యూరో
ఏపీలో జికా వైస్ కలకలం సృష్టిస్తోంది. నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం వెంకటా పురం గ్రామానికి చెందిన ఆరేళ్ల బాలుడికి జికా వైరస్ లక్షణాలు కనిపించాయి. దీంతో, స్థానికులు ఆందోళనకు గురయ్యారు. వెంటనే జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. బాలుడి రక్త నమూనాలను పూణే ల్యాబ్ కు పంపారు. బాలుడికి చెన్నై అపోలో ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. స్పందించిన ప్రభుత్వం ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రకటించింది. బాలుడు గ్రామంలో అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. కరోనా తరువాత అందరినీ భయపెట్టిన జికా వైరస్ మరోసారి కనిపించింది. జికా వైరస్ లక్షణాలతో ఆరేళ్ల బాలుడుని గుర్తించారు. వెంటనే స్థానిక యంత్రాంగం అప్రమత్తమై చర్యలు తీసుకుంది. బాలుడి రక్త పరీక్షలు సేకరించింది. ఆ గ్రామంలో ఇంకా ఎవరైనా అనారోగ్యానికి గురయ్యారా అని ఆరా తీస్తోంది. ఎవరూ ఎటువంటి అనుమానాలకు గురి కావాల్సిన అవసరం లేదని చెబుతోంది. ఇదే సమయంలో జిల్లా మంత్రి ఆనం రామనారా యణ రెడ్డి స్పందించారు. బాలుడికి జికా వైరస్ సోకిందని నిర్ధరణ కాలేదని చెప్పారు. బాలుడికి కార్పొరేట్ వైద్యం అందించేందుకు చెన్నైకు తరలించామని వెల్లడించారు. వ్యాధి సోకిన బాలుడికి మెరుగైన చికిత్స అందిస్తామని మంత్రి ఆనం ప్రకటించారు. అదే విధంగా బాలుడి కి

# పట్నం నరేందర్ రెడ్డి సహా రైతులకు బెయిల్

- లగచర్ల కేసులో జైలు జీవితాన్ని అనుభవిస్తున్న పట్నం,రైతులు
- పట్నంతో పాటు 24 మందికి బెయిల్ మంజూరు చేసిన నాంపల్లి కోర్టు
- సూత్రధారిగా ఉన్న ఏ2 సురేశ్ తోపాటు మరొకరికి బెయిల్ నిరాకరణ



హైదరాబాద్-నవభూమిబ్యూరో
లగచర్ల కేసులో నిందితుడిగా ఉన్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డికి నాంపల్లి కోర్టు బుధవారం బెయిల్ మంజూరు చేసింది. నరేందర్ రెడ్డితోపాటు ఇదే కేసులో నిందితులుగా ఉన్న మరో 24 మందికి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. పట్నం నరేందర్ రెడ్డి రూ. 50 వేల పూచీకత్తుపై, మిగితా రైతులకు రూ. 20 వేల పూచీకత్తు సమర్పించాలని కోర్టు ఆదేశించింది. ఈ కేసులో సూత్రధారిగా ఉన్న ఏ2 సురేశ్

# నటికి లైంగిక వేధింపులు

- యూట్యూబర్ ప్రసాద్ బెహ్రా అరెస్ట్
- ప్రసాద్‌పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు
- బెహ్రా వేధింపులపై నటి జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు



ప్రముఖ యూట్యూబర్ ప్రసాద్ బెహ్రాను పోలీసులు అరెస్ట్ చేశారు. వెబ్ సిరీస్ షూటింగ్ సమయంలో సహచర నటిని వేధించిన కేసులో యూట్యూబర్ ప్రసాద్ బెహ్రాను అరెస్ట్ చేసినట్లు జూబ్లీహిల్స్ పోలీసులు తెలిపారు. ప్రసాద్‌పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. వెబ్ సీరిస్ షూటింగ్ సమయంలో యువతిని లైంగిక వేధింపులకు గురి చేయడంతోపాటు, పలుమార్లు అసభ్య పదజాలంతో దూషించాడు ప్రసాద్ బెహ్రా. షూటింగ్ సమయంలో యువతి ప్రయివేట్ భాగాలను తాకుతూ ఆమెపై ప్రసాద్ బెహరా లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. ప్రసాద్ బెహ్రా వేధింపులపై జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు బాధిత యువతి. దీంతో ప్రసాద్ బెహరాపై 75(2),79,351(2)BNS సెక్షన్స్ కింద కేసు నమోదు చేశారు పోలీసులు. ఆ తర్వాత ప్రసాద్ బెహరాను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు. 'మా విడాకులు'.. 'పెళ్లి

# నాగబాబు ఎంట్రీకి బ్రేక్?

- రాజ్యసభ సీటు దక్కని నాగబాబుకు మంత్రిగా అవకాశం ఇవ్వాలని సీఎం చంద్రబాబు నిర్ణయం
- తొలుత మంత్రిగా అవకాశమిచ్చి, ఆరునెలల్లో ఎమ్మెల్సీ ఛాన్సివ్వాలన్న ఆలోచన
- అటవీ పర్యావరణ లేదా సినిమాటోగ్రఫీ మంత్రిగా శాఖలు కేటాయించే ఆలోచనల్లో సీఎం
- తాజాగా ఎమ్మెల్సీగా ఎన్నికైన తర్వాత మంత్రి పదవి ఇవ్వాలన్న యోచనలో చంద్రబాబు



మరావతి-నవభూమిబబ్యూరో
మెగా బ్రదర్ ఏపీ మంత్రిగా ఛాన్స్ దక్కింది. ప్రకటన వచ్చి రోజులు గడుస్తున్నాయి. కానీ, నాగబాబు మంత్రి అయ్యేదెప్పుడు అనేది మాత్రం ఇంకా స్పష్టత రావటం లేదు. రాజ్యసభ సీటు దక్కని నాగ బాబుకు మంత్రిగా అవకాశం ఇవ్వాలని చంద్రబాబు నిర్ణయించారు. మంత్రిని చేసి ఎమ్మెల్సీగా తీసుకోవాలని డిసైడ్ అయ్యారు. అయితే, ఇప్పుడు కొత్త అంశాలు తెర మీదకు వస్తున్నాయి. నాగబాబు మంత్రిగా ప్రమాణ స్వీకారంకు సిద్దం అవుతున్న "మెగా" బ్రేక్ ఆసక్తి కరంగా మారింది. నాగబాబు మంత్రిగా ఎప్పుడు రాజ్యసభ రేసులో చివరి వరకు నాగబాబు పేరు వినిపించింది. కానీ, సానా సతీశ్‌కు రాజ్యసభ ఖాయం కావటంతో నాగబాబుకు మంత్రిగా అవకాశం ఇవ్వాలని చంద్రబాబు నిర్ణయించారు. ఈ మేరకు అధికారికంగా ప్రకటించారు. నాగబాబు ఏ సభలోనూ సభ్యుడు కాదు. దీంతో, మంత్రిగా చేసి ఆరు నెలల్లో మంత్రిని చేయాలని తొలుత భావించారు. దీంతో, నాగబాబుకు ఇచ్చే శాఖ పైన సీఎం చంద్రబాబు ... డిప్యూటీ సీఎం పవన్‌తో చర్చించారు. నాగబాబుకు ప్రస్తుతం కందుల దుర్గేశ్ వద్ద ఉన్న టూరిజం, సినిమాటోగ్రఫీ నాగబాబుకు బదలాయించాలని దాదాపు నిర్ణయానికి వచ్చినట్లు ప్రభుత్వ వర్గాల సమాచారం. శాఖల పైనా చర్చ ఇక, కందుల దుర్గేశ్‌కు ప్రస్తుతం పవన్ ప్రాతినిధ్యం వహిస్తున్న అటవీ పర్యావరణ శాఖ ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే.. అసలు నాగబాబు మంత్రిగా ప్రమాణ స్వీకారం ఎప్పుడు అనే దాని పైన కూటమిలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. నాగబాబును మంత్రిగా ప్రకటన చేసిన తరువాత కుటుంబ పాలన అంశం పైన సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరిగింది. అదే విధంగా జనసేన లో బీసీ వర్గాలకు అవకాశం దక్కకుండా నాగబాబు ను మంత్రిగా తీసుకోవటం పైన అంతర్గతంగా చర్చ సాగుతోంది. టీడీపీ నుంచి పలువురు మంత్రి పదవి ఆశించి భంగ పడ్డారు. ఇప్పుడు, మెగా కుటుంబం నుంచే ఒకే కేబినెట్ లో ఇద్దరు మంత్రులు ఏంటనే చర్చ తెర మీదకు వచ్చింది. %ూశీషవతీవం దీ౦% ఎమ్మెల్సీ అయినాకనే ఇదే సమయంలో ముందుగా మంత్రిని చేసి.. ఆ తరువాత ఎమ్మెల్సీ చేయాలనే అభిప్రాయం తో పవన్ విభేదించినట్లు తెలుస్తోంది. నాగబాబు ఎమ్మెల్సీ అయిన తరువాతనే మంత్రిగా తీసుకోవాలి అని సూచన చేసారని చెబుతున్నారు. అయితే, వైసీపీకి చెందిన ఎమ్మెల్సీలు చేసిన రాజీనామాలు ప్రస్తుతం మండలి ఛైర్మన్ వద్ద పెండింగ్ లో ఉన్నాయి.

## పవన్‌కు కేంద్రం
# బిగ్ షాక్!

- సముద్రంలో నిలిపివేసిన షిప్‌ను విడుదల చేయాలని కోరిన కేంద్ర ప్రభుత్వ సంస్థ
- బియ్యం ఎగుమతులపై ఆఫ్రికా దేశంతో డీల్
- నౌక ఆగిపోవడంతో దౌత్య సంబంధాలపై ప్రభావం

కాకినాడ-నవభూమిబ్యూరో
సీజ్ ది షిప్. దేశ వ్యాప్తంగా ట్రెండింగ్ అయింది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కాకినాడ పోర్టు లో ఇచ్చిన ఆదేశం. షిప్ సీజ్ చేయండి.. కేంద్రం తో నేను మాట్లాడుతాను అంటూ.. పవన్ నాడు పోర్టు లో



నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in





# కాంగ్రెస్ నేతలకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విందు..

**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బుధవారం కాంగ్రెస్ నేతలకు తాజ్ దక్కన్ హోటల్ లో విందు ఇవ్వనున్నారు. టీపీసీసీ చీఫ్ గా బాధ్యతలు చేపట్టి 100 రోజులు దాటిన సందర్భంగా డిన్నర్ పార్టీ ఇస్తున్నారు. ఈ విందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రులు హాజరుకానున్నారు. అలాగే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్ దీపాదాస్ మున్షీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ముఖ్య నేతలు పాల్గొంటారు.కాగా బుధవారం టీపీసీసీ ఆధ్వర్యంలో ఛలో రాజ్ భవన్ నిరసన కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ నిరసన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తదితరులు పాల్గొంటారు. అదానీ, మణిపూర్ అంశాలపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ మౌనంపై దేశవ్యాప్త నిరసనలకు ఏఐసీసీ పిలుపిచ్చింది. ఈరోజు ఉదయం 11 గంటలకు ఛలో రాజ్ భవన్ కార్యక్రమం నిర్వహిస్తారు. నెక్లెస్ రోడ్ లోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద భారీ జన సమీకరణకు కాంగ్రెస్ కసరత్తు చేసింది. ఇందిరా గాంధీ విగ్రహం నుండి రాజ్‌భవన్‌కు ర్యాలీగా కాంగ్రెస్ నేతలు వెళ్లనున్నారు.ప్రదర్శన కార్యక్రమంలో ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొననున్నారు. అమెరికాలో గౌతమ్ అదానీ ఆర్థిక అవకతవకలు దేశవ్యాపార, ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసాయని కాంగ్రెస్ విమర్శించింది. అవినీతి, మోసం, మనీ లాండరింగ్, మార్కెట్ మానిప్యులేషన్ లాంటి అంశాలలో అదానీ దేశ ప్రతిష్టను దెబ్బతీసారని కాంగ్రెస్ ఆరోపించింది. మణిపూర్లో వరసగా జరిగిన అల్లర్లు, విధ్వంసాలపై ప్రధాని మోదీ స్పందించకపోవడంపై కాంగ్రెస్ నిరసన కార్యక్రమానికి పిలుపిచ్చింది.



# 28న చర్లపల్లి టెర్మినల్ ప్రారంభం



**హైదరాబాద్-నవభూమి:** చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను ఈ నెల 28న ఆవిష్కరించనున్నారు. కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో పాటు మరో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో కలిసి ప్రారంభించనున్నారు. దాదాపు రూ.430 కోట్ల వ్యయంతో రైల్వేశాఖ అభివృద్ధి చేసింది. ఈ స్టేషన్‌లో ఆరు ఎస్కలేటర్లు, ఏడు లిఫ్ట్‌లు, ఆరు బుకింగ్ కౌంటర్లు ఏర్పాటు చేశారు. మహిళలకు, పురుషులకు వేర్వేరు వెయిటింగ్ హాల్స్, హైక్లాస్ వెయిటింగ్ ఏరియా, గ్రౌండ్ ఫ్లోర్‌లో ఎగ్జిక్యూటివ్ లాంజ్‌ని నిర్మించారు. టెర్మినల్ తొలి అంతస్తులో కెఫ్ టేరియా, రెస్టారెంట్, రెస్ట్ రూమ్ తదితర సౌకర్యాలను కల్పించారు. ప్రయాణికులకు ఉచిత వైఫై సదుపాయం అందుబాటులో ఉంటుంది.

సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి స్టేషన్లపై ఒత్తిడి తగ్గించేందుకు చర్లపల్లి టెర్మినల్‌ను రైల్వేశాఖ అభివృద్ధి చేసింది. చర్లపల్లి టెర్మినల్‌ను ప్రారంభించిన అనంతరం ఇక్కడి నుంచే వివిధ ప్రాంతాలకు రైళ్లు రాకపోకలు సాగించనున్నాయి. దాదాపు 25 ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఇక్కడి నుంచే నడపాలని దక్షిణ మధ్య రైల్వే నిర్ణయించింది. ఈ మేరకు బోర్డుకు ప్రతిపాదనలు పంపింది. ఇందులో పలు రైళ్లకు సంబంధించి అనుమతి ఇచ్చింది. ఎక్స్‌ప్రెస్ రైళ్లతో పాటు గూడ్స్ రైళ్లు సైతం ఇక్కడే అన్‌లోడ్ చేసుకునే వీలుంటుందని రైల్వే అధికారులు పేర్కొన్నారు.

# ఆర్టీసీలో ఉద్యోగాల భర్తీ



**హైదరాబాద్-నవభూమి:**తెలంగాణ ఆర్టీసీలో ఉద్యోగాల భర్తీపై రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. త్వరలోనే సంస్థలో ఉద్యోగాల భర్తీ ఉంటుందని అన్నారు. కొత్తగా 3,039 ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. కొత్త బస్సులను సైతం ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు.మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అందిస్తోన్న సంగతి తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లకు ఎక్కడి నుంచి ఎక్కడికైనా జీరో టికెట్ ద్వారా ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నారు. దీంతో బస్సుల్లో రద్దీ విపరీతంగా పెరిగింది. ప్రభుత్వం కొత్తగా బస్సు సర్వీసులు కూడా ఏర్పాటు చేసింది. కొన్ని రూట్లలో అదనపు బస్సు సర్వీసులను కూడా నడుపుతోంది. అయితే అదనపు బస్సులకు సరిపడా సిబ్బంది లేకపోవటంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి.ఈ నేపథ్యంలో ఆర్టీసీలో సిబ్బందిని రిక్రూట్ చేసుకోవాలని యాజమాన్యం భావిస్తోంది. ఇదే అంశంపై రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పలు వేదికల్లో రిక్రూట్‌మెంట్‌పై అప్డేట్ ఇచ్చారు. తాజాగా.. తెలంగాణ అసెంబ్లీలో ఆర్టీసీలో ఉద్యోగాల భర్తీపై కీలక ప్రకటన చేశారు. ఆర్టీసీలో కొత్తగా 3,039 ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు మంత్రి పొన్నం అసెంబ్లీ వేదికగా వెల్లడించారు. త్వరలోనే ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ఉంటుందని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ద్వారా రద్దీ పెరిగిందని అందుకు అనుగుణంగా కొత్త బస్సులను కూడా కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు సిబ్బంది నియామకం ఉంటుందని మంత్రి పొన్నం స్పష్టం చేశారు.ఇక జిల్లా కేంద్రాలకు లింక్ బస్సులను ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. వేములవాడ, ధర్మపురి, కొండగట్టు క్షేత్రాలను కలుపుతూ బస్సుల లింకింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్ర ఆవిర్భావం సమయంలో %=ఇజ%లో 55,000 మంది ఉద్యోగులుంటే, ప్రస్తుతం 40,000 మంది ఉన్నారని చెప్పారు. త్వరలోనే ఖాళీలను భర్తీ చేయనున్నట్లు చెప్పారు. 15 ఏళ్లు దాటిన బస్సులను స్క్రాప్‌కు పంపిస్తున్నామని మంత్రి పొన్నం సభలో వెల్లడించారు. త్వరలోనే హైదరాబాద్ నగరంతో పాటుగా రాష్ట్ర వ్యాప్తంగా ఎలక్ట్రిక్ బస్సులను నడపనున్నట్లు చెప్పారు.మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు జిల్లా కేంద్రాల నుంచి హైదరాబాద్ నగరానికి బస్సులను నడపనున్నట్లు చెప్పారు. జిల్లా కేంద్రాల నుంచి హైదరాబాద్ నగరానికి సూపర్ లగ్జరీ, డీలక్స్ బస్సులు నడుపుతామని మంత్రి పొన్నం గతంలోనూ ప్రకటించారు. ప్రభుత్వం చెప్పినట్లుగా కొత్త బస్సులు, సిబ్బంది నియాకం పూర్తయితే.. బస్సుల్లో రద్దీ తగ్గే ఛాన్స్ ఉంటుంది.

# 2026 డిసెంబరు నాటికి పాలమూరు-రంగారెడ్డి పనులు పూర్తి: ఉత్తమ్

**హైదరాబాద్-నవభూమి:** పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనులను 2026 డిసెంబరు చివరినాటికి పూర్తి చేయనున్నట్టు సాగు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు రూ.32,305 కోట్లు ఖర్చయిందని, మరో రూ.33,201 కోట్ల నిధులు అవసరమన్నారు. శాసనమండలిలో బుధవారం ప్రశ్నోత్తరాల సందర్భంగా పలువురు అడిగిన ప్రశ్నలకు మంత్రి ఉత్తమ్ సమాధానమిచ్చారు. 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు మొదటి దశ పంపింగ్ యూనిట్‌ను గత ఏడాది సెప్టెంబరు 16న ప్రారంభించినట్టు గుర్తు చేశారు. 18 ప్యాకేజీలుగా ప్రాజెక్టు పనులు సాగుతున్నాయని పేర్కొన్నారు.గత ప్రభుత్వం పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టునకు ఎలాంటి అనుమతులు పొందకుండానే పనులు ప్రారంభించిందని, రూ.27,500 కోట్ల నిధులు ఖర్చు చేసి ఒక్క ఎకరాకు సాగునీళ్లు ఇవ్వలేకపోయిందన్నారు. మహాలక్ష్మి పథకం కింద42,90,246 తెల్లరేషన్ కార్డులున్న కుటుంబాలకు రూ.500కే సబ్సిడీపై ఎల్పీజీ సిలిండర్లను సరఫరా చేస్తున్నట్టు మంత్రి ఉత్తమ్ తెలిపారు. సబ్సిడీ సిలిండర్ల కోసం 91.5 లక్షల కుటుంబాలు దరఖాస్తు చేసినట్టు చెప్పారు. సబ్సిడీ సిలిండర్ల పథకంలో లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియగా పేర్కొన్నారు.

# మేడిగడ్డ కుంగిపోవడంపై ప్రశ్నల వర్షం కురిపించిన కాళేశ్వరం కమిషన్..



**హైదరాబాద్-నవభూమి:** కాళేశ్వరం ప్రాజెక్టు లోపాలు, అందులో భాగమైన మేడిగడ్డ ప్రాజెక్టు కుంగుబాటుపై ఏర్పాటైన కాళేశ్వరం కమిషన్ విచారణను వేగవంతం చేసింది. హైదరాబాద్ బీఆర్కే భవన్‌లో ఇవాళ (బుధవారం) రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు, ఇరిగేషన్ శాఖ మాజీ కార్యదర్శులు ఎస్కే జోషి, రజత్ కుమార్‌ను కమిషన్ విచారించింది. ఈ మేరకు ఓపెన్ కోర్టు నిర్వహించిన కమిషన్ ఛైర్మన్ పినాకి చంద్రఘోస్ మాజీ అధికారులను ప్రశ్నించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణాలకు సంబంధించి ప్రభుత్వపరంగా విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడంలో భాగస్వామ్యం ఉన్న నేపథ్యంలో కమిషన్ వీరిని విచారించింది. అలాగే మరికొంత మంది అధికారులను సైతం గురువారం విచారణకు పిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. స్మితా సబర్వాల్, రిటైర్డ్? సీఎస్? సోమేశ్?కుమార్, మాజీ ఫైనాన్స్ సెక్రటరీ రామకృష్ణారావు సహా పలువురిని విచారణకు పిలిచే అవకాశం ఉంది.

కాగా, నీటి పారుదల శాఖ మాజీ కార్యదర్శి రిటైర్డ్ ఐఏఎస్ రజత్ కుమార్‌ను కాళేశ్వరం కమిషన్ విచారించింది. మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడానికి కారణం గేట్ల ఆపరేషన్స్ సరిగ్గా లేకపోవడమేనని కమిషన్‌కు రజత్ కుమార్ తెలిపారు. 2015లో అసెంబ్లీలో ప్రాజెక్టుపై ప్రజెంటేషన్ ఇచ్చిన కేసీఆర్ 2016లో ప్రాజెక్టుకు అనుమతి ఇచ్చారని ఆయన కమిషన్‌కు తెలిపారు. బ్యారేజీల్లో నీళ్లను ఎందుకు స్టోర్ చేశారని కమిషన్ చీఫ్ ప్రశ్నించారు. మూడు బ్యారేజీల్లో నీళ్లను లిఫ్ట్ చేయడం కోసమే స్టోరేజ్ చేసినట్లు రజత్ కుమార్ వెల్లడించారు. ఎన్నికల కోడ్ వల్ల బ్యారేజీల్లో జరిగిన డ్యామేజీలను రిపేర్ చేయలేకపోయామని ఆయన చెప్పారు. ఫియర్స్ కుంగిపోవడానికి కారణమేంటని కమిషన్ ప్రశ్నించగా.. బ్యారేజీ ఫౌండేషన్ కింద ఇసుక కొట్టుకపోవడంతో వల్లే పియర్స్ కృంగిపోయాయనే అనుమానం ఉందని, అలాగే క్వాలిటీ కంట్రోల్ సరిగ్గా లేకపోవడం వల్ల కూడా ప్రమాదం జరిగి ఉంటుందని ఆయన కమిషన్‌కు తెలిపారు.

మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజ్ తర్వాత మరమ్మతుల విషయంలో అధికారుల పాత్ర ఏంటని రజత్ కుమార్‌ను కమిషన్ ప్రశ్నించింది. 2019 నుంచి 2022 వరకూ మూడు సంవత్సరాలు వరసగా వరదలు వచ్చినా బ్యారేజీలు తట్టుకున్నాయని ఆయన తెలిపారు. మూడు సంవత్సరాలలో ఎక్కడా ఇలాంటి లోపాలు లేకుండా బ్యారేజీలు ఉన్నాయని ఆయన వెల్లడించారు. నిబంధనల ప్రకారమే కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపులు జరిగాయని రజత్ కుమార్ చెప్పారు. బ్యారేజీ వద్ద డ్యామేజ్ జరిగితే ఫీల్డ్ లెవల్‌లో అధికారులు ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ ఈఎన్సీ బాధ్యత వహించాలని చెప్పారు. ఎన్డీఎస్ఏ కామెంట్స్‌పై మాత్రం మాజీ ఐఏఎస్ రజత్ కుమార్ స్పందించలేదు. కార్పొరేషన్ ద్వారా తీసుకున్న లోన్స్ ఆదాయం వచ్చే వరకూ ప్రభుత్వమే కట్టాల్సి ఉంటుందని రజత్ కుమార్ తెలిపారు. అధికారులు తప్పులు చేస్తే ప్రజల డబ్బు వృథా అవుతుందని కదా, మీరు ఉన్నతంగా ఆలోచన చేయాలని కదా అని రజత్ కుమార్‌ను పీసీ ఘోస్ అడిగారు. విచారణ అనంతరం రజత్ కుమార్ సమాధానాలపై కమిషన్ చీఫ్ హర్షం వ్యక్తం చేశారు.

# మనీ హంటింగ్ పేరుతో ఓఆర్ఆర్‌పై రీల్.. తిక్క కుదిర్చిన పోలీసులు



**హైదరాబాద్-నవభూమి:**సోషల్ మీడియాలో వైరల్ అయ్యేందుకు కొందరు వెర్రి వేషాలు వేస్తున్నారు. తాజాగా.. హైదరాబాద్ ఓఆర్ఆర్‌పై ఓ యువకుడు విచ్చలవిడిగా డబ్బులు వెదజల్లుతూ రీల్ చేశాడు. మనీ హంటింగ్ పేరుతో వీడియో చేయగా.. పోలీసులు రంగంలోకి దిగారు. అతడుపై కేసు నమోదు చేసి తిక్క కుదిర్చారు.సోషల్ మీడియాలో ఫేమస్ అయ్యేందుకు కొందరు మితిమీరి ప్రవర్తిస్తున్నారు. ఫాలోయింగ్.. లైక్‌లు.. వ్యూయర్స్ పెంచుకునేందుకు కొందరు చిత్ర విచిత్ర వేషాలు వేస్తున్నారు. ఇటీవల కొందరు యువత ప్రాణాలను పణంగా పెట్టి రీల్స్ చేసిన ఘటనలు చూశాం. దూసుకొస్తున్న ట్రైన్‌కు ఎదురెళ్లటం.., బిల్డింగ్ పైనుంచి వేలాడటం ఇలా చాలా వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. తాజాగా ఓ యువకుడు మనీ హంటింగ్ పేరుతో హైదరాబాద్ ఔటర్ రింగు రోడ్డుపై వీడియో చేశాడు. ఇన్‌స్టాగ్రామ్‌లో వ్యూస్ కోసం రోడ్డు పక్కన నోట్ల కట్టలు పడేశాడు. ఎవరైనా వెళ్లి ఆ డబ్బులు తెచ్చుకోవాలని ఛాలెంజ్ విసిరాడు. రోడ్డు మీద పడేసిన డబ్బుల కోసం నెటిజన్లు తన అకౌంట్‌ను ఫాలో అవుతారని, వ్యూయర్స్ పెరుగుతారని భావించిన యువకుడు వీడియో చేశాడు. అయితే అతడి వీడియో పోలీసుల దృష్టికి రావడంతో తిక్క కుదిర్చారు. యువకడిపై చర్యలు తీసుకున్నారు.వివరాల్లోకి వెళితే.. బాలానగర్ ప్రాంతానికి చెందిన భానుచందర్ (చందూ) అనే ఇన్‌స్టాగ్రామ్ ఇన్‌ఫ్లూయెన్సర్ మనీ హంటింగ్ ఛాలెంజ్ (డబ్బు కోసం వేట) అనే పేరితో ఇన్ డబ్బులు వెదజల్లుతున్నాడు. ఇటీవల హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ నంబర్ 9 వద్ద చందూ నోట్ల కట్టలతో వీడియో చేశాడు. 'మీ కోసం మనీ హంటింగ్ ఛాలెంజ్ చేస్తున్నా. రూ.25,000 మనీ హంటింగ్ చేస్తున్నా. ఎవరైనా తీసుకోవాలనుకుంటే మీకోసమే. అక్కడ డబ్బులు వేశా వెళ్లి తీసుకోండి' అంటూ చందూ ఇన్‌స్టా రీల్ చేశాడు. అయితే ఆ రీల్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పలువురు నెటిజన్లు వీడియోపై తమదైన శైలిలో కామెంట్లు పెట్టారు. ఈ వీడియో పోలీసుల దృష్టికి వెళ్లగా.. అతడిపై చర్యలకు సిద్ధమయ్యారు.

సోషల్ మీడియాలో వైరల్ అయ్యేందుకు ఔటర్‌రింగ్ రోడ్డు పక్కన డబ్బులు వెదజల్లుతూ.. ఆ వీడియో ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేసిన యువకుడిపై ఘట్‌కేసర్ పీఎస్‌లో కేసు నమోదైంది. పెట్రోలింగ్ సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై రాచకొండ సీపీ సుదీర్ బాబు స్పందించారు. 120 కిలోమీటర్ల వేగంతో వెళ్లే ఓఆర్ఆర్ రోడ్డుపై ఇలాంటి పని చేయడం నిబంధనలకు విరుద్ధమన్నారు. రోడ్డు పక్కన కార్లు ఆపితే.. ప్రమాదాలు జరిగే ఛాన్స్ ఉందన్నారు. అందుకే ఇతడిపై చర్యలు తీసుకోవాలని ఘట్‌కేసర్ పోలీసులను ఆదేశించినట్లు చెప్పారు. సోషల్ మీడియాలో వెరల్ అయ్యేందుకు వెర్రి వేషాలు వేస్తే చర్యలు తప్పవని సీపీ హెచ్చరించారు.

# పవన్‌కు కేంద్రం బిగ్ షాక్!

**(1వపేజీ తరువాయి)**చెప్పుకొచ్చారు. ఈ షిప్‌లో బియ్యం ఎగుమతుల పైన అధికారిక లెక్కలు .. రాజకీయ విమర్శలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ కో ఆపరేటివ్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్ ఏపీకి కీలక సూచన చేసింది. షిప్ నిలిపివేత సరి కాదని తేల్చింది. పరోక్షంగా పవన్ కు కేంద్రం బిగ్ షాక్ ఇచ్చింది. ఎన్సీఈఎల్ లేఖతో కొద్ది రోజుల క్రితం కాకినాడ నుంచి ప్రజా పంపిణీకి వినియోగించే బియ్యం రవాణా పై డిప్యూటీ సీఎం పవన్ సీరియస్ అయ్యారు. నేరుగా సముద్రంలోకి వెళ్లి షిప్ లో రవాణా చేస్తున్న బియ్యం పై ఆరా తీసారు. ఆ రోజునే సీజ్ ది షిప్ అంటూ ఆదేశించారు. షిప్ ను చూడకుండా తనను అడ్డుకుం టున్నారని చెప్పుకొచ్చారు. తనను కాకినాడ పోర్టుకు రాకుండా ఒత్తిడి వచ్చిందని పేర్కొన్నారు. ఇక, పవన్ చేసిన సీజ్ ది షిప్ కామెంట్స్.. బియ్యం రవాణా అంశం రాజకీయంగా సంచలనంగా మారింది. ఈ వ్యవహారం పైన తాజాగా కాకినాడ జిల్లా కలెక్టర్ ప్రకటన చేసారు. ఏ మేర బియ్యం ఎగుమతుల పేరుతో తరలిస్తుందీ వివరించారు. డీల్ పై ప్రభావం పవన్ పర్యటన..వివాదం తరువాత ప్రభుత్వం బియ్యం ఎగుమతుల పైన నియమించిన సిట్ విచారణ మొదలు పెట్టింది. ఇక, ఇదే సమయంలో షిప్ సీజ్ చేసే అధికారం పైన భిన్నాభిప్రాయా లు వ్యక్తం అయ్యాయి. దీని పైన తాజాగా కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ కో ఆపరేటివ్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్ స్పందించింది. ఏపీ ప్రభుత్వానికి.. కాకినాడ కలెక్టర్ కు లేఖ రాసింది. అందులో ఆఫ్రికా తో ఒప్పందాలకు ఇబ్బంది తీసుకురావద్దని సూచించింది. తనిఖీల పేరిట ఆటంకాలతో దేశానికి ఇబ్బంది వస్తుందని పేర్కొంది. ఆకలి నివారణ కోసం ఆఫ్రికాతో జీటూజీ డీల్ చేసుకున్న విషయా న్ని గుర్తు చేసింది. కాకినాడ పోర్టు నుంచి నూక బియ్యం ఎగుమతులు జరుగుతాయని వాటి నిలిపివేతతో ఒప్పందానికి దెబ్బగా వివరించింది. భారత్ - ఆఫ్రికా ఒప్పందం మేరకే దీనికి కొనసాగింపుగా కాకినాడ పోర్టు నుంచి ఆఫ్రికా దేశాలకు ఎగుమతయ్యే నూకల విషయంలో అధికారులు తనిఖీల పేరుతో ఇక్కట్లు కలిగించవద్దని ఎన్సీఈఎల్ కోరింది. జీటూజీ ఒప్పందంలో భాగంగా కాకినాడ యాంకరేజ్ పోర్టు నుంచి ఆఫ్రికా దేశాలకు ఎన్‌సీఈఎల్ నూక బియ్యాన్ని ఎగు మతి చేస్తోందని ఆ సంస్థ సీఈవో అనుపమ్‌కౌశిక్ వివరించారు. ఇందులో ఫోర్టిఫైడ్ రైస్ ఆనవాళు ఉన్నాయనే కారణంతో కొంతకాలంగా బియ్యాన్ని స్వాధీనం చేసుకోవడంతోపాటు ఎగుమతి చేయ కుండా కాకినాడ అధికారులు అడ్డుకోవడం సరికాదని లేఖలో ఎన్‌సీఈఎల్ తన లేఖలో పేర్కొంది. ఇదే విషయమై భారత విదేశీ వ్యవహారాలశాఖ తరచూ ఎన్‌సీఈఎల్‌కు మెయిల్స్, ఫోన్లు చేస్తూ ఎగుమతులు ఆగడంపై ప్రశ్నిస్తోందని ఆ లేఖలో ప్రస్తావించింది. కేంద్ర హోంశాఖ తోపాటు సహకార శాఖ పరిధిలో ఎన్‌సీఈఎల్ పనిచేస్తుంది.

# సీఎం అనుమతితోనే పరామర్శ...అల్లు అరవింద్

**హైదరాబాద్-నవభూమి:**సంధ్య థియేటర్ తొక్కిసలాటలో గాయపడి కిమ్స్ హస్పటల్‌లో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ ఈ రోజు (బుధవారం) పరామర్శించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన హస్పటల్ వైద్యాధికారులతో, శ్రీతేజ్ కుటుంబ సభ్యులతో మాట్లాడి శ్రీతేజ్ ఆరోగ్యస్థితిని తెలుసుకున్నారు. కాగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆసక్తికర విషయాలు షేర్ చేసుకున్నారు.

ఆయన మాట్లాడుతూ.. "హాస్పిటల్‌లో ఉన్న శ్రీతేజ్‌ను ఐసీయూలో చూశాను. డాక్టర్లందరితోనూ మాట్లాడాను. అబ్బాయి రోజు రోజుకి రికవరీ అవుతున్నాడు. గత 14 రోజుల్లో.. లాస్ట్ 10 డేస్‌ల్లో రికవరీ బాగా కనిపిస్తుంది. బట్ కోలుకోవడానికి చాలా సమయం పడుతుందని చెప్పారు. అయితే శ్రీతేజ్ కోలుకోవడానికి ఏమైన చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాం. దీంతో పాటు ప్రభుత్వం కూడా మేము కూడా శ్రీతేజ్‌ను సంపూర్ణ ఆరోగ్యంగా చూడటానికి రెడీగా ఉన్నాం అని చెప్పడం అభినందనీయం. చాలా మంది అభిమానులు, బంధువులు, మిత్రులు అల్లు అర్జున్ ఎందుకు హస్పటల్‌కు వెళ్లలేదు అని అడుగుతున్నారు. దానికి కారణం. తొక్కిసలాట జరిగిన మరుసటి రోజే ఉదయమే అర్జున్ హస్పటల్‌కు వెళ్లదామనుకున్నాడు. కానీ హస్పటల్ అధికారులు నిన్నే కదా ఈ సంఘటన జరిగింది. మీరు హస్పటల్‌కు వచ్చే కార్యక్రమం వాయిదా వేసుకోమని అన్నారు. కరెక్ట్ అనిపించింది. అందుకే రాలేదు. ఇక ఆ రోజే అర్జున్‌పై కేసు వచ్చింది. ఆ కేసులో లీగల్ టీమ్ హెడ్ నిరంజన్ రెడ్డి హస్పటల్‌కు వెళ్లకూడదు.. వారిని కలవకూడదు అని ఆయన స్ట్రాంగ్‌గా చెప్పారు. ఆ తరువాత మేము రావడానికి ఎన్నో నిబంధనలు ఉన్నాయి. ఇక బన్నీ ఒక రోజు బాధపడుతూ ఉన్నాడు. నేను చూడలేకపోయాను.. మీరైనా వెళ్లండి.. డాడీ అన్నాడు. అందుకే నేను ఇక్కడికి రావడానికి ముందు తెలంగాణ ప్రభుత్వం పర్మిషన్ తీసుకున్నాను. ఈ రోజు వచ్చాను. ఈ అనుమతి నాకు ఇచ్చిన తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు గౌరవనీయులు శ్రీ రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు. అలాగే పోలీస్ శాఖ వారికి, హాస్పిటల్ యజమాన్యానికి, సీఇవో అభిమన్యు, మెడికల్ డైరెక్టర్ సంహిత్‌కు అందరికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను' అంటూ ముగించారు.



# 3 కీలక బిల్లులకు ఆమోదం

**(1వపేజీ తరువాయి)**అయినప్పటికీ.. బీఆర్ఎస్, బీజేపీ సభ్యుల ఆందోళన కొనసాగుతుండటంతో.. ఆ సమయంలోనే బిల్లులను ఆమోదానికి ప్రవేశపెట్టారు. మంత్రి కొండా సురేఖ ప్రవేశపెట్టిన క్రీడా విశ్వవిద్యాలయ బిల్లుకు సభ ఆమోదం తెలిపింది.

# బంగాళాఖాతంలో ధరణి

**(1వపేజీ తరువాయి)**కారణంగా భూములు ఉన్న రైతులు, లక్షలాది మంది ఎంతో ఇబ్బంది పడ్డారన్నారు. భూ యజమానికి తెలియకుండానే భూమి చేయి దాటిపోయిన పరిస్థితులు నెలకొన్నాయి అన్నారు. కొత్తగా భూభారతి చట్టాన్ని తెస్తున్నాం అందుకే సమస్యలు అన్నిటినీ దృష్టిలో పెట్టుకొని లోపభూయిష్టమైన ఆర్వోఆర్ చట్టం-2020ను కూడా పూర్తిగా ప్రక్షాళన చేస్తున్నామని తెలిపారు.కొత్తగా భూభారతి చట్టాన్ని తెస్తున్నాం అని మంత్రి పేర్కొన్నారు . పలు రాష్ట్రాల్లోఆర్వోఆర్ చట్టాలను పరిశీలించి ఈ చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. ధరణి కారణంగా నాలుగు నెలలు వ్యవసాయేతర భూముల రిజిస్ట్రేషన్లు ఆగిపోయాయనీ, 2 నెలలు వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు ఆగిపోయాయనీ అప్పటి పరిస్థితులను మంత్రి సభలో పేర్కొన్నారు.

# పట్నం నరేందర్ రెడ్డి సహా రైతులకు బెయిల్

**(1వపేజీ తరువాయి)**సంగారెడ్డి సెంట్రల్ జైలులో రైతు హీర్యానాయక్‌కు బేడీలు వేసిన ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేస్తూ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించిన నేపథ్యంలో ఉన్నతాధికారులు విచారణ జరిపారు. వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల ఎస్పీలతో కలిసి ఐజీ సత్యనారాయణ 4 గంటలపాటు జైలు సిబ్బందిని విచారించారు. ఆ తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. సంగారెడ్డి సెంట్రల్ జైలు సిబ్బంది తప్పిదం వల్లే రైతుకు బేడీలు వేయాల్సి వచ్చిందని ఐజీ సత్యనారాయణ తెలిపారు. హీర్యానాయక్‌ను జైలు నుంచి ఆస్పత్రికి తరలించే క్రమంలో జైలు అధికారులు ముందుస్తుగా వికారాబాద్ పోలీసులకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదన్నారు. నేరుగా సైబరాబాద్ పోలీసులకు సమాచారం పోలీసులకు సమాచారం ఇచ్చారని తెలిపారు. అయితే, హీర్యానాయక్‌ను లగచర్ల కేసులో నిందితుడిగా పేర్కొనలేదని.. బాలానగర్‌లోని ఓ కేసులో నిందితుడిగా ఉన్నారని చెప్పారు. ఇది ఉద్దేశపూర్వకంగా చేశారా?్టక పొరపాటు జరిగిందా? అనే కోణంలో పూర్తిస్థాయిలో విచారణ చేశామన్నారు. లగచర్ల కేసులో ఏ2గా ఉన్న సురేష్ జైలు నుంచి ఎవరితోనో ఫోన్లో మాట్లాడారని తెలిపారు. హీర్యానాయక్ కు గుండె నొప్పి అని చెబితే బెయిల్ వస్తుందని సురేష్ చెప్పాడని ఐజీ తెలిపారు. అయితే, సురేష్ ఎవరితో మాట్లాడారనేదానిపై ఆరా తీస్తున్నామని ఐజీ సత్యనారాయణ తెలిపారు. ఇక, హీర్యానాయక్ కు బేడీలు వేసిన ఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంగారెడ్డి జైలు సూపరిండెంట్సంజీవరెడ్డిని, జైలర్‌ను సస్పెండ్ చేశారు. ఈ మేరకు జైళ్ల శాఖ ఐజీ సౌమ్యమిశ్రా ఆదేశాలు జారీ చేశారు.

# నటికి లైంగిక వేధింపులు

**(1వపేజీ తరువాయి)**వారమండి'.. 'మెకానిక్' వెబ్ సిరీస్‌లతో పేరు తెచ్చుకున్నాడు ప్రసాద్ బెహరా. ఇటీవల రిలీజయిన కమిటీ కుర్రాళ్ళు సినిమాతో నటుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు ప్రసాద్ బెహ్రా. పెళ్లివారమండి అనే వెబ్ సిరీస్ షూటింగ్ సమయంలో ప్రసాద్ పరిచయమయ్యాడని, షూట్ సమయంలో తన పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని.. అతడ్ని నిలదీయడంతో క్షమాపణలు చెప్పాడని బాధితురాలు వెల్లడించారు. ఆ తర్వాత మెకానిక్ అనే వెబ్ సిరీస్‌లో కలిసి పనిచేశామని, ఆ సమయంలోనూ అందరి ముందూ తన పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని నటి తెలిపారు.

# నాగబాబు ఎంట్రీకి బ్రేక్?

**(1వపేజీ తరువాయి)**అవి ఆమోదం పొంది..ఎన్నికల సంఘం ఉప ఎన్నికలకు నిర్ణయిస్తే అందులో ఒకటి నాగబాబుకు కేటాయించే ఛాన్స్ ఉంది. ఇక, మార్చి లో మరో నలుగురు ఎమ్మెల్సీలు పదవీ విరమణ చేయనున్నారు. ఆ సమయంలో అయినా నాగబాబు కు ఎమ్మెల్సీగా ఛాన్స్ దక్కనుంది. దీంతో, ఎమ్మెల్సీ అయిన తరువాతనే నాగబాబు మంత్రి అవుతారనే వాదనతో మంత్రిగా మెగాబ్రదర్ ప్రమాణ స్వీకారం పై ఉత్కంఠ కొనసాగుతోంది.

# ఘోర పడవ ప్రమాదం

**(1వపేజీ తరువాయి)**పోలీసు బృందాల నుంచి రెస్క్యూ బోట్‌లను వెంటనే పంపించారు. మేము జిల్లా, పోలీసులతో నిరంతరం టచ్‌లో ఉన్నాం. చాలా మంది ప్రయాణీకులను కాపాడటం జరిగింది. అయితే రెస్క్యూ కార్యకలాపాలు కొనసాగుతు న్నాయి. రెస్క్యూ ప్రయత్నాల కోసం అందుబాటులో ఉన్న అన్ని వనరులను ఉపయోగించమని జిల్లా అధికారులకు సూచించాం' అని సీఎం ఫడ్నవీస్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.


# ఏపీలో జికా వైరస్ కలకలం

**(1వపేజీ తరువాయి)**జికా వైరస్ సోకిందనే అనుమానంతో గ్రామస్తులందరికీ వైద్య పరీక్షలు నిర్వహిస్తామని మంత్రి వెల్లడించారు. ప్రస్తుతం బాలుడి పరిస్థితి మెరుగ్గానే ఉందని..ఆందోళన అవసరం లేదని చెప్పుకొచ్చారు. గ్రామంలో మొత్తం 150 గృహాలు ఉండగా ప్రతి కుటుంబానికీ వైరస్‌పై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. జ్వరాలు సోకిన వారికి రక్త పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఎవరూ పుకార్ లను నమ్మవద్దని సూచించిన మంత్రి ఆనం..అదే సమయంలో ఎవరికైనా అనారోగ్యంగా ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని గ్రామస్థులను కోరారు.

# పరిటాల రవి హత్య కేసులో.. ఐదుగురు దోషులకు బెయిల్

**అనంతపురం-నవభూమి:**మాజీ మంత్రి దివంగత పరిటాల రవి హత్య కేసులో ఐదుగురు దోషులకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దోషులు పి.నారాయణ రెడ్డి(ఏ3), రేఖమయ్య(ఏ4), బజన రంగనాయకులు(ఏ5), వడ్డే కొండ(ఏ6), ఓబిరెడ్డి(ఏ8)లకు షరతులతో కూడిన బెయిల్ ఇచ్చింది. అనంతపురం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు సంతృప్తి మేరకు రూ.25 వేలతో ఒక్కొక్కరూ రెండు పూచీకత్తులు సమర్పించాలని స్పష్టం చేసింది. ప్రతి సోమవారం ఉదయం 11 గంటలకు పిటిషనర్లు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్ ముందు హాజరయ్యేలా చూడాలని మేజిస్ట్రేట్‌కు సూచించింది. న్యాయాధికారి విధించిన షరతును ఉల్లంఘిస్తే బెయిల్ రద్దు చేస్తామని తెలిపింది. క్షమాభిక్ష కోసం సంబంధిత అధికారులకు దరఖాస్తు చేసుకునేందుకు వెసులుబాటు కల్పించింది. వారు దరఖాస్తులను 4 వారాల్లో పరిష్కరించాలని అధికారులకు స్పష్టం చేసింది.ఈ మేరకు న్యాయమూర్తులు జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి, జస్టిస్ టి.మల్లికార్జునరావుతో కూడిన ధర్మాసనం ఈ నెల 13న ఉత్తర్వులు ఇచ్చింది. అనంతపురంలో 2005 జనవరి 24న పరిటాల హత్యకు గురయ్యారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3 హైదరాబాద్ గురువారం 19, డిసెంబర్, 2024



## పంటకు కనీస మద్దతు ధర ఇవ్వాలంటూ పంజాబీ రైతుల రైల్‌రోకో



**చండీఘడ్-నవభూమి:**పంజాబీ రైతులు రైల్ రోకోనిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఛలో ఢిల్లీ ప్రయత్నం విఫలం కావడంతో.. ఆ రైతులు ఇప్పుడు రైళ్లను ఆపేస్తున్నారు. మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకు రైళ్లను నిలిపివేశారు. రాష్ట్రంలోని అనేక మార్గాల్లో మూడు గంటల పాటు రైల్ రోకో నిర్వహించారు. పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని రైతులు ఆందోళన చేపడుతున్న విషయం తెలిసిందే.సంయుక్త కిసాన్ మోర్చాతో పాటు కిసాన్ మజ్దూర్ మోర్చాలు రైల్ రోకో నినాదాన్ని ఇచ్చాయి. రైల్వే ట్రాకులపై రైతులు బైఠాయించినట్లు కిసాన్ మజ్దూర్ మోర్చా నేత సర్వాన్ సింగ్ పందేర్ తెలిపారు. ఢిల్లీ మార్చును అడ్డుకోవడంతో ఫిబ్రవరి 13వ తేదీ నుంచి శంభూ, కన్నౌరి బోర్డర్ల మధ్య రైతులు ధర్నా చేపడుతున్న విషయం తెలిసిందే.కన్నౌరు బోర్డర్ పాయింట్ వద్ద పంజాబీ రైతు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ ఆమరణ దీక్ష చేపడుతున్నారు. పంటలకు ఎంఎస్పీ ఇవ్వాలని కేంద్రాన్ని రైతులు డిమాండ్ చేస్తున్నారు. 101 మంది రైతులు డిసెంబర్ 6,8, 14వ తేదీల్లో ఢిల్లీలో ప్రవేశించేందుకు ప్రయత్నించారు. కానీ ఆ ప్రయత్నాలను హర్యానా భద్రతా దళాలు అడ్డుకున్నాయి.పంటలకు ఎంఎస్పీతో పాటు రుణమాఫీ, పెన్షన్, విద్యుత్తు ధరల తగ్గింపు, పోలీసు కేసులు ఎత్తివేత లాంటి డిమాండ్లపై రైతులు పోరాడుతున్నారు. రైల్ రోకో నిర్వహిస్తున్న పంజాబ్ రైతులు

## కేంద్ర మంత్రి ప్రయాణిస్తున్న విమానం దారి మళ్లింపు.. ఎందుకంటే?



**అమరావతి-నవభూమి** కేంద్ర రక్షణ సహాయ మంత్రి సంజయ్‌సేథ్ ప్రయాణిస్తున్న విమానానికి వాతావరణం అనుకూలించకపోవడంతో ముందు జాగ్రత్తగా విమానాన్ని హైదరాబాద్‌కు దారి మళ్లించారు. నౌకాదళం హైడ్రో గ్రాఫిక్ సర్వేల కోసం ఉద్దేశించిన ఐఎన్ఎస్ నిర్దేశక్ నౌకను విశాఖ నావెల్ డాక్ యార్డ్?లో ఉదయం జరగనున్న కార్యక్రమానికి జాతికి అంకితం చేసే కార్యక్రమానికి ఆయన విమానాశ్రయంలో బయలు దేరారు.విమానంలో సాంకేతిక లోపం ఏర్పడడంతో విమానాన్ని దారి మళ్లించడంతో కార్యక్రమాన్ని మధ్యాహ్నానికి వాయిదా వేశారు. కోల్?కత్తాలోని జీఆర్ఎస్ఈలో దేశీయంగా 80 శాతం పరికరాలతో ఐఎన్ఎస్ నిర్దేశక్ నౌక నిర్మాణం జరిగింది. 110 మీటర్ల పొడవు, 3800 టన్నుల బరువైన ఈ నౌకను రెండు ఇంజిన్లతో రూపకల్పన చేశారు. అత్యాధునిక హైడ్రో గ్రాఫిక ఓషనో గ్రాఫిక్ సర్వే పరికరాలతో ఈ నిర్దేశక్?ను తీర్చిదిద్దారు. హైడ్రోగ్రాఫిక్ సర్వేలకు సంబంధించిన రెండో నౌక ఇదే కావడం గమనార్హం. గతంలో 32 ఏళ్ల పాటు భారత నౌకాదళంలో సేవలందించి 2014లో వీడ్కోలు తీసుకున్న నిర్దేశక్ స్థానంలో ఈ కొత్త నౌక రూపుదిద్దుకుంది. 25 రోజుల పాటు నిరంతరాయంగా 18 నాట్ల గరిష్ట వేగంతో ప్రయాణించడం ఈ నౌక ప్రత్యేకత అని నౌక అధికారులు తెలిపారు.

## ఇండియాకు వార్నింగ్ ఇచ్చిన ట్రంప్



**న్యూయార్క్-నవభూమి** ఇండియాకు వార్నింగ్ ఇచ్చాడు ట్రంప్. కాబోయే అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్.. పన్నుల అంశంలో భారత విధానాన్ని తప్పుపట్టారు. అమెరికా ఉత్పత్తులపై భారీగా దిగుమతి సుంకాన్ని భారత్ వసూల్ చేస్తున్నదని, దానికి ప్రతీకారంగా మేం కూడా ట్యాక్స్‌ను వసూల్ చేయనున్నట్లు ట్రంప్ తెలిపారు. ఒకవేళ భారత్ పన్ను వసూల్ చేస్తే, వాళ్లకు కూడా మేం ట్యాక్స్ వేస్తామని, ఇది ప్రతిచర్యగా ఉంటుందని, దాదాపు అన్ని అంశాల్లో భారత్ అధిక దిగుమతి సుంకాన్ని వసూల్ చేస్తున్నదని, కానీ తామేమీ ట్యాక్స్ వసూల్ చేయడం లేదని ట్రంప్ తెలిపారు. చైనాతో జరిగిన వాణిజ్య ఒప్పందంపై ప్రశ్న వేసిన సమయంలో.. ట్రంప్ ఈ సమాధానం ఇచ్చారు. ఇండియాతో పాటు బ్రెజిల్ కూడా తమ ఉత్పత్తులపై అధిక దిగుమతి సుంకాన్ని వసూల్ చేస్తున్నట్లు ట్రంప్ ఆరోపించారు.

## జమ్ముకశ్మీర్ కథువాలో భారీ అగ్నిప్రమాదం.. ఆరుగురి మృతి



**శ్రీనగర్-నవభూమి:** జమ్ముకశ్మీర్‌లోని కథువాలో బుధవారం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. శివనగర్‌లోని ఓ ఇంట్లో మంటలు చెలరేగడంతో ఇల్లంతా దట్టమైన పొగ వ్యాపించింది. దీంతో ఊపిరాడక ఆరుగురు మరణించారు. మరో ముగ్గురు అపస్మారకస్థితిలోకి వెళ్లారు. వారిని చికిత్స నిమిత్తం కథువాలోని జీఎంసీ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.కాగా, అగ్ని ప్రమాదం గురించి తెలియగానే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలు ఆర్పివేసే ప్రయత్నం చేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఇంటికి మంటలు అంటుకున్నట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు.

## బిల్లు ఏం చెప్తున్నది?

**హైదరాబాద్:-నవభూమి**లోక్‌సభలో మంగళవారం జమిలి ఎన్నికలకు సంబంధించి కేంద్రం ప్రవేశపెట్టిన రెండు బిల్లుల్లో మొదటిది లోక్‌సభ, అసెంబ్లీల కాలపరిమితులను సవరించే రాజ్యాంగ సవరణ బిల్లు కాగా రెండోది ఢిల్లీ, కేంద్రపాలిత ప్రాంతాల ఎన్నికలకు సంబంధించినది.

**బిల్లులో ఏ ఆర్టికల్ ఏం చెప్తున్నది?**

ఏకకాల ఎన్నికల నిర్వహణకు 129వ రాజ్యాంగ సవరణ బిల్లు, 2024లో రాజ్యాంగంలోని మూడు ఆర్టికల్స్‌ను సవరించడంతో పాటు కొత్తగా ఆర్టికల్ 82ఏను చేర్చాలని కేంద్రం బిల్లులో ప్రతిపాదించింది.

ఆర్టికల్ 82ఏలో తీసుకొచ్చే ఆరు క్లాజులు

ఆర్టికల్ 82ఏ(1): జమిలి బిల్లు ఆమోదం పొందిన తర్వాత సాధారణ ఎన్నికలు జరిగిన పిదప కొలువుదీరే తొలి లోక్‌సభలో రాష్ట్రపతి ఈ క్లాజును నోటిఫై చేయాలి. ఆ రోజునే అపాయింటెడ్ డేగా పరిగణించాలి.ఆర్టికల్ 82ఏ(2): అపాయింటెడ్ డే తర్వాత ఏర్పడిన అన్ని రాష్ట్రాల అసెంబ్లీల కాలపరిమితి ఆ లోక్‌సభ కాల పరిమితితోనే ముగుస్తుంది. అంటే అవసరమైతే, అసెంబ్లీల కాలపరిమితిలో కుదింపు జరుగొచ్చు. అలాగే, లోక్‌సభ కంటే ముందు ఏర్పడిన అసెంబ్లీల కాలపరిమితి లోక్‌సభ కాలపరిమితికి అనుగుణంగా పొడిగింపు కూడా ఉంటుంది.

ఆర్టికల్ 82ఏ(3): లోక్‌సభకు, అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికల సంఘం (ఈసీ) ఎలక్షన్స్‌ను నిర్వహిస్తుంది.

ఆర్టికల్ 82ఏ(4): ఈ క్లాజు జమిలి ఎన్నికలను నిర్వచిస్తుంది. లోక్‌సభ, అసెంబ్లీలకు ఏకకాల ఎన్నికలు నిర్వహించడమే దీని లక్ష్యం.

ఆర్టికల్ 82ఏ(5): కొన్ని అనివార్య పరిస్థితులు తలెత్తినప్పుడు లోక్‌సభతో పాటు ఏదైనా అసెంబ్లీకి ఒకేసారి ఎన్నికలను నిర్వహించలేని వెసులుబాటు ఈసీ కలిగి ఉంది.

ఆర్టికల్ 82ఏ(6): లోక్‌సభతో కాకుండా కొంత జాప్యంతో ఎన్నికలు జరిగిన అసెంబ్లీ కాలపరిమితి ఆ లోక్‌సభతోనే ముగిసిపోతుంది.

**సవరణ చేయబోతున్న ఆర్టికల్స్**

ఆర్టికల్ 83: ఈ ఆర్టికల్‌లో మళ్లీ ఐదు క్లాజులు ఉన్నాయి. లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు ఐదేండ్ల కాలపరిమితి ఉంటుందని తొలి క్లాజు పేర్కొంటున్నది. ఐదేండ్ల కాలపరిమితితో కొలువుదీరే లోక్‌సభ మధ్యలో రద్దైతే మిగిలిన కాలాన్ని వీగిపోని కాలంగా (అన్‌ఎక్స్పైర్డ్ టర్మ్) పరిగణించాలని రెండో క్లాజు చెప్తుంది. లోక్‌సభ రద్దైన తర్వాత మిడ్‌టర్మ్ ఎన్నికలతో కొత్త లోక్‌సభ కొలువుదీరుతుందని మూడో క్లాజు తెలియజేస్తుంది.

## గుంటూరులో ఐపీఎస్ వరుడు.. డాక్టర్ వధువు.. పెళ్లి రచ్చ రచ్చ...!



**గుంటూరు- నవ భూమి:**అసలు విషయం లోకి వెళితే గుంటూరుకు చెందిన ఓ యువ ఐపీఎస్ ఆఫీసర్ గుజరాత్ కేడర్‌లో పని చేస్తున్నాడు. అతడికి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఓ కాంగ్రెస్ నేత కుమార్తె.. డాక్టర్ అమ్మాయితో పెళ్లి కుదిరింది. గుంటూరులో ఓ ఐపీఎస్ వరుడు, మరో డాక్టర్ వధువు మధ్య మంగళవారం జరగాల్సిన పెళ్లి ఆగిపోయింది. దీనికి ప్రధాన కారణం ఆ పెళ్లిని వధువు తండ్రి రాజకీయ ర్యాలీగా మార్చేయడమే అని తెలుస్తోంది. అసలు విషయంలోకి వెళితే గుంటూరుకు చెందిన ఓ యువ ఐపీఎస్ ఆఫీసర్ గుజరాత్ కేడర్‌లో పని చేస్తున్నాడు. అతడికి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఓ కాంగ్రెస్ నేత కుమార్తె.. డాక్టర్ అమ్మాయితో పెళ్లి కుదిరింది. మంగళవారం ఈ పెళ్లి జరగాల్సి ఉంది. అయితే వధువు తండ్రి ఈ పెళ్లి ర్యాలీని రాజకీయ ర్యాలీగా చేశారు. పైగా ఈ ర్యాలీలో భారీ ఎత్తున కాంగ్రెస్ జెండాలతో హడావిడి చేశారు. . సామూహిక సమాధులే సాక్షి ఆ యువ ఐపీఎస్ అధికారి గుజరాత్ కేడర్‌లో చేస్తున్నాడు. ఇందులోనూ కాంగ్రెస్ జెండాలతో ఆయన పెళ్లిలో ర్యాలీ అంటే గుజరాత్ బీజేపీ ప్రభుత్వంలో ఏదైనా ఇబ్బంది వస్తుందన్న భయం ఆ ఐపీఎస్‌కు పట్టుకుందని ప్రచారం జరుగుతోంది. ఈ ర్యాలీ తర్వాత ఇరు వర్గాలు దెబ్బలాడుకోవడంతో పెళ్లి ముహూర్తం దాటిపోయి పెళ్లికి బ్రేక్ పడినట్టు తెలిసింది. చివరకు పెళ్లికి వరుడి తల్లిదండ్రులు కూడా తీవ్ర అభ్యంతరం చెప్పారట. అయినా కూడా ఆ కాంగ్రెస్ నేత వెనక్కు తగ్గలేదు. దీంతో పెళ్లి కుమార్తె తల్లికి గుండెపోటు రావడం.. పెళ్లి చేసుకునేందుకు వరుడు ఒప్పుకోకపోవడం అన్నీ జరిగాయట. అయితే ఇరు వర్గాల పెద్దలు కూర్చొని మాట్లాడుకుని చివరకు బుధవారం పెళ్లి చేయాలన్న నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. అయితే బుధవారం అయినా పెళ్లి జరుగుతుందా ? అన్న డౌట్ అయితే ఉంది. పెళ్లి కుమారుడు, పెళ్లి కుమార్తె ఇద్దరూ మాత్రం మంచి అండర్ స్టాండింగ్‌తో ఉన్నట్టు సమాచారం. అందుకే బుధవారం పెళ్లి జరగవచ్చని చాలా మంది భావిస్తున్నారు. అయితే చాలా మంది మాత్రం పెళ్లికుమార్తె ర్యాలీలో కాంగ్రెస్ జెండాలు ఎందుకుని ఆ మాజీ ఎమ్మెల్యే తీరును తప్పుపడుతున్నారు.

## 2029 నుంచే జమిలి ప్రక్రియ?

**న్యూఢిల్లీ-నవభూమి:** లోక్‌సభలో కేంద్రం మంగళవారం ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లు ఎలాంటి సవరణలూ లేకుండా ఆమోదం పొందితే.. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే విషయంపై న్యాయనిపుణుల మధ్య చర్చ జరుగుతోంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 82కు చేర్చిన సవరణలో.. సార్వత్రిక ఎన్నికల తర్వాత లోక్‌సభ మొదటి సిటింగ్ జరిగే రోజు రాష్ట్రపతి నోటిఫికేషన్ జారీ చేస్తారని, ఆ నోటిఫికేషన్ తేదీని సభ నియామక తేదీగా నిర్ణయిస్తారని పేర్కొనడం గమనార్హం. దీంతో 2029లో జరిగే సార్వత్రిక ఎన్నికల తర్వాతే జమిలి ఎన్నికల ప్రక్రియ ప్రారంభమవుతుందని న్యాయనిపుణులు భావిస్తున్నారు. నియామక తేదీ నుంచి ఐదు సంవత్సరాల పాటే లోక్‌సభ పదవీకాలం ఉంటుంది.

నియామక తేదీ తర్వాత ఏర్పడే అసెంబ్లీల పదవీకాలం కూడా లోక్‌సభ పూర్తి పదవీకాలంతో పాటు ముగుస్తుందని తెలిపింది. అలాగే.. ఒక శాసనసభ పదవీకాలం రద్దయితే మిగిలిన కాలానికే ఎన్నికలు జరుగుతాయని బిల్లు స్పష్టం చేసింది. ఏ అసెంబ్లీకైనా ఎన్నికలు నిర్వహించలేకపోతే ఆ అసెంబ్లీ ఎన్నికలు తర్వాత జరిగినా దాని పదవీకాలం లోక్‌సభ పదవీకాలానికి అనుగుణంగానే ఉంటుందని బిల్లు పేర్కొంది. కాగా, ఎన్నికల నిర్వహణకు భారీగా ఖర్చు కావడం, అత్యధిక సమయం పట్టడం, దేశంలో అనేక ప్రాంతాలలో ప్రవర్తన నియమావళి అమలు వల్ల అభివృద్ధి దెబ్బతినడం, సాధారణ ప్రజాజీవనానికి విఘాతం కలగడం, ఉద్యోగులను సుదీర్ఘకాలంపాటు ఎన్నికల నిర్వహణకు నియమించాల్సి రావడం వంటి కారణాల వల్ల జమిలి ఎన్నికలు తప్పనిసరిగా భావించినట్లు బిల్లులో వివరించారు.



## అంబేద్కర్ వివాదంపై స్పందించిన ప్రధాని మోదీ.. రాహుల్, ఖర్గేలతో భేటీ

**న్యూఢిల్లీ-నవభూమి:** కేంద్ర మంత్రి అమిత్ షా.. తన ప్రసంగంలో రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌ను అవమానించినట్లు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలకు ప్రధాని మోదీ(%ూవీ వీశీఎఱ%) రియాక్ట్ అయ్యారు. ఆయన తన ఎక్స్ అకౌంట్‌లో ఇవాళ స్పందించారు. అంబేద్కర్‌తో లింకున్న అయిదు ప్రాంతాలను తమ ప్రభుత్వం డెవలప్ చేస్తోందన్నారు. చైత్య భూమి అభివృద్ధి అంశం కొన్ని దశాబ్ధాలుగా పెండింగ్‌లో ఉన్నట్లు చెప్పారు. అయితే ఆ అంశాన్ని తమ ప్రభుత్వం పరిష్కరించిందన్నారు. అక్కడికి వెళ్లి ప్రార్థన చేసినట్లు మోదీ చెప్పారు. ఢిల్లీలోని అలీపూర్ రోడ్డులో అంబేద్కర్ తన చివరి రోజుల్ని గడిపారని, ఆ ప్రాంతాన్ని కూడా డెవలప్ చేస్తున్నట్లు వెల్లడించారు. లండన్‌లో ఆయన నివసించిన ఇంటిని కూడా స్వాధీనం చేసుకుని డెవలప్ చేస్తున్నట్లు చెప్పారు. అంబేద్కర్‌కు ఇచ్చే గౌరవం, మర్యాదలో లోటు లేదన్నారు.అంబేద్కర్ వల్లే తాము ఇక్కడ ఉన్నట్లు మోదీ చెప్పారు. అంబేద్కర్ విజన్‌ను పూర్తి చేసేందుకు గత దశాబ్ధ కాలం నుంచి తమ నిర్విరామంగా కృషి చేస్తున్నామన్నారు. 25 కోట్ల మందిని పేదరికం నుంచి తొలగించామన్నారు. ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని బలోపేతం చేశామన్నారు. స్వచ్ఛ భారత్, పీఎం ఆవాస్ యోజన, జల్ జీవన్ మిషన్, ఉజ్వల్ యోజన లాంటి తమ పథకాలన్నీ పేద, అణగారిన ప్రజల జీవితాలను మార్చినట్లు వెల్లడించారు.కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారాలు చేస్తోందని, ఆ పార్టీ అబద్దాలతో అంబేద్కర్‌ను అవమానిస్తోందని, వాళ్లు చేసిన తప్పుల్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నట్లు ప్రధాని మోదీ ఆరోపించారు. దశాబ్ధాలుగా ఓ పార్టీ, ఓ కుటుంబం.. అన్ని రకాలుగా అంబేద్కర్ వారసత్వాన్ని, ఎస్సీ, ఎస్టీ వర్గాలను నిర్వీర్యం చేసిందని ప్రధాని తన ట్వీట్‌లో విమర్శించారు.జాతీయ మానవ హక్కుల సంఘం చైర్‌పర్సన్ ఎంపిక నేపథ్యంలో రాహుల్ గాంధీ, ఖర్గేలతో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. అంబేద్కర్ పేరును పదేపదే ప్రతిపక్షాలు లేవనెత్తుతున్నాయని, ఆ పార్టీలకు అదో ఫ్యాషన్ అయినట్లు అమిత్ షా తన రాజ్యసభ ప్రసంగంలో మంగళవారం పేర్కొన్నారు. అంబేద్కర్ పేరుకు బదులుగా దేవుడిని ప్రార్థిస్తే, వాళ్లు స్వర్గానికి వెళ్లేవారు అని షా తెలిపారు. దీన్ని విపక్షాలు తప్పుపట్టాయి. షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశాయి.

## టికెట్ లేకుండా ప్రయాణించడం నేరం..!



**ప్రయాగ్‌రాజ్-నవభూమి:**ప్రయాగ్‌రాజ్‌లో ఫిబ్రవరి 13 నుంచి మహా కుంభమేళా జరుగనున్నది. ప్రస్తుతం అధికార యంత్రాం గమంతా ఏర్పాట్లలో బిజీగా ఉన్నది. మహా కుంభమేళాకు వెళ్లేందుకు రైలులో 'టికెట్లు కొనుగోలు చేయాల్సిన అవసరం లేదు' అనే వార్త తెగ ప్రచారం అవుతున్నది. రైల్వే మంత్రిత్వ శాఖ ఈ వార్తలకు ఫుల్‌స్టాప్ పెట్టింది. ఉచితంగా ప్రయాణించేందుకు అనుమతి ఇవ్వనున్నట్లుగా వస్తున్న వార్తలు పూర్తిగా నిరాధారమని.. తప్పుదోవ పట్టించేలా ఉన్నాయంటూ రైల్వేమంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. మహా కుంభమేళా సందర్భంగా ఉచిత ప్రయాణం కల్పిస్తామని కొన్ని మీడియా నివేదికలు పేర్కొన్నట్లుగా తమ దృష్టికి వచ్చిందని.. ఇందులో ఎలాంటి వాస్తవం లేదని.. ఆ వార్తలను ఖండిస్తున్నట్లు పేర్కొంది. టికెట్ లేకుండా ప్రయాణించడం నేరమని చెప్పింది. చెల్లుబాటయ్యే టికెట్ తప్పనిసరిగా ఉండాల్సిందేనని చెప్పింది.భారతీయ రైల్వే నియమ, నిబంధనల ప్రకారం టికెట్ లేకుండా ప్రయాణించడం నేరమని స్పష్టం చేసింది. మహా కుంభమేళతో పాటు మరో ఇతర సందర్భాల్లోనూ ఉచిత ప్రయాణానికి ఎలాంటి నిబంధనలు లేవంటూ క్లారిటీ ఇచ్చింది. మహా కుంభమేళా సందర్భంగా ప్రయాణం సాఫీగా సాగేందుకు భారతీయ రైల్వేశాఖ కట్టుబడి ఉందని పేర్కొంది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని.. ప్రత్యేకించి ప్రయాణ సమయంలో అదనపు టికెట్ కౌంటర్లు తదితర అవసరమైన సౌకర్యాలను రైల్వేశాఖ ఏర్పాటు చేసిందని తెలిపారు. అయితే, కుంభమేళాకు వెళ్లే వారంతా రైలు టికెట్లు కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని.. ఈ మేరకు రైల్వేశాఖ ప్రతిపాదనలను కేంద్రానికి పంపినట్లుగా పలు మీడియా నివేదికలు పేర్కొన్నాయి. కేంద్రం ఆమోదం తెలిపితే జనరల్ కోచ్‌లో ప్రయాణానికి టికెట్లు అవసరం లేదని మీడియా నివేదికలు పేర్కొన్నాయి. ప్రయాగ్‌రాజ్‌కు 13వేల రైళ్లను నడుపబోతున్నట్లుగా మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ వార్తలను రైల్వేమంత్రిత్వ శాఖ ఖండించింది.

## రైల్లో షాకింగ్ ఘటన.. నగ్నంగా మహిళల కంపార్టుమెంట్‌లోకి యువకుడు..!



**న్యూఢిల్లీ-నవభూమి:** అది మహారాష్ట్ర రాజధాని ముంబై నగరం..! ఓ లోకల్ రైలు ఛత్రపతి శివాజీ మహరాజ్ టెర్మినస్ నుంచి కళ్యాణ్ కు బయలుదేరింది. రైలు ఘట్‌కోపర్ స్టేషన్‌లో ఆగగానే షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. ఓ యువకుడు ఒంటిపై నూలుపోగు లేకుండా రైలెక్కాడు. నేరుగా మహిళల కంపార్టుమెంట్‌లోకే అతడు ప్రవేశించాడు. దాంతో ఒక్కసారిగా కలకలం రేగింది.అతడిని రైల్లోంచి దిగిపోవాలంటూ మహిళలంతా కేకలు వేశారు. అయినా అతడు వినిపించుకోలేదు. రైల్లోంచి దిగేందుకు నిరాకరించాడు. దాంతో రైలు ఆపాలని మహిళలంతా గట్టిగా అరిచారు. మహిళల అరుపులు విని పక్క బోగీలో ఉన్న టీసీ అక్కడికి చేరుకున్నాడు. నగ్నంగా ఉన్న యువకుడిని కిందకు దిగమని హెచ్చరించాడు. అయినా అతడు నిరాకరించడంతో టీసీ అతడిని పక్క స్టేషన్‌లో బలవంతంగా కిందకు తోశాడు.ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. నెటిజన్‌లు రకరకాలుగా స్పందిస్తున్నారు. కొందరు నిందితుడి తీరును తీవ్రంగా ఆక్షేపిస్తున్నారు. మరికొందరు రైళ్లలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. ఇంకొందరు మాత్రం నిందితుడి మానసిక స్థితి సరిగ్గా లేదేమోనని అనుమానం వ్యక్తం చేశారు. చివరికి అధికారుల విచారణలో కూడా నిందితుడి మానసిక స్థితి సరిగా లేదని తేలింది. దాంతో అతడికి దుస్తులు ఇచ్చి బయటికి పంపించారు.

## భవన నిర్మాణాలు సాగాలిలా..



**న్యూఢిల్లీ-నవభూమి:** అక్రమ, అనధికార నిర్మాణాలకు అడ్డుకట్ట వేసేందుకు సుప్రీంకోర్టు కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. బిల్డర్లు, నిర్మాణదారులు, అధికారులు పాటించాల్సిన చర్యలపై మంగళవారం కీలక సూచనలు చేసింది. నిబంధనలను ఉల్లంఘించి చేపట్టిన నిర్మాణాలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది.

మీరట్‌లో అనుమతిలేని వాణిజ్య భవనాన్ని కూల్చివేయాలని అలహాబాద్ హైకోర్టు 2014లో ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ రాజేంద్ర కుమార్ బర్జాత్య అనే వ్యక్తి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ కేసును విచారించిన జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఆర్ మహదేవన్ ధర్మాసనం.. అలహాబాద్ హైకోర్టు తీర్పును సమర్థించింది. అక్రమ నిర్మాణాలపై చేపట్టాల్సిన చర్యలపై మార్గదర్శకాలు జారీ చేస్తూ 36 పేజీల తీర్పు ఇచ్చింది.

అక్రమ నిర్మాణాలపై కీలక మార్గదర్శకాలు

భవన నిర్మాణం పూర్తయ్యాక సంబంధిత అధికారులు బిల్డర్ లేదా నిర్మాణదారుడికి కంప్లీషన్/ఆక్యుపేషన్ సర్టిఫికెట్ జారీ చేయాలి.

ఈ సర్టిఫికెట్ వచ్చిన తర్వాతే భవనాన్ని బిల్డర్ వినియోగదారులకు అప్పగించాలి.

ఈ మేరకు భవన నిర్మాణానికి అనుమతి ఇచ్చేటప్పుడే బిల్డర్ నుంచి అధికారులు హామీ(అండర్‌టేకింగ్) పొందాలి.

నిర్మాణం కొనసాగినన్ని రోజులు భవన నిర్మాణ ప్రణాళిక కాపీని నిర్మాణ స్థలం వద్ద ప్రదర్శించాలి.

నిర్మాణ స్థలాన్ని అధికారులు పలుమార్లు తనిఖీ చేపట్టి, వివరాలను అధికారిక రికార్డుల్లో నమోదు చేయాలి.

నిర్మాణం పూర్తయిన తర్వాత అధికారులు పరిశీలించాలి. నిబంధనలు, ఆమోదించిన ప్రణాళిక మేరకే నిర్మాణం జరిగిందని సంతృప్తి చెందిన తర్వాతే కంప్లీషన్/ఆక్యుపేషన్ సర్టిఫికెట్ జారీ చేయాలి.

ఏదైనా అతిక్రమణను గుర్తిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు డీవియేషన్లను సరి చేసే వరకు కంప్లీషన్/ఆక్యుపేషన్ సర్టిఫికెట్ జారీ చేయొద్దు.

కంప్లీషన్/ఆక్యుపేషన్ సర్టిఫికెట్‌ను సమర్పించాకే భవనానికి విద్యుత్తు, నీటి సరఫరా, మురుగు కనెక్షన్లను ఇవ్వాలి.

ప్రణాళికను ఉల్లంఘించి నిర్మాణం జరిగినట్టు కంప్లీషన్ సర్టిఫికెట్ ఇచ్చాక అధికారులకు తెలిసినా వెంటనే చట్టప్రకారం యాజమానిపై చర్యలు తీసుకోవాలి.

కంప్లీషన్ సర్టిఫికెట్ ఇవ్వలేదని బిల్డర్ చేసే దరఖాస్తులు, అనధికార నిర్మాణాల క్రమబద్ధీకరణ కోసం వచ్చే దరఖాస్తులను అధికారులు 90 రోజుల లోపు వీలైనంత త్వరగా పరిష్కరించాలి.

కంప్లీషన్ సర్టిఫికెట్‌ను పరిశీలించిన తర్వాతే భవనంపై బ్యాంకులు, రుణ సంస్థలు రుణాన్ని జారీ చేయాలి.

## వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లు.. జేపీసీలో ప్రియాంకాగాంధీ..!



**న్యూఢిల్లీ-నవభూమి:** నేషన్, వన్ ఎలక్షన్ బిల్లుపై ఏర్పాటు కాబోతున్న జాయింట్ పార్లమెంటరీ కమిటీ లో కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, వాయనాడ్ ఎంపీ ఎప్రియాంకాగాంధీ కి చోటు కల్పిస్తారని వార్తలు వినిపిస్తున్నాయి. ఏదైనా బిల్లును జేపీసీకి పంపినప్పుడు ఆ బిల్లుపై ప్రభుత్వం ఏర్పాటు చేసే జేపీసీలో ప్రతిపక్ష ఎంపీలకు కూడా చోటు కల్పిస్తారు.అయితే తమ పార్టీ తరపున ఎవరిని జేపీసీలో సభ్యులుగా చేర్చాలనే విషయంలో ప్రతిపక్ష పార్టీలే తుది నిర్ణయం తీసుకుంటాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ.. ప్రియాంకాగాంధీ వాద్రాను వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లుపై ఏర్పాటు కాబోయే జేపీసీలో సభ్యురాలిగా చేరుస్తారనే ప్రచారం జరుగుతోంది. ప్రియాంకాగాంధీతోపాటు మనీష్ తివారి, సుఖ్‌దేవ్ భగత్, రణ్‌దీప్ సుర్జేవాలాకు కూడా జేపీసీలో చోటు కల్పించనున్నట్లు తెలుస్తోంది.దేశమంతటా ఒకే దఫా ఎన్నికలు నిర్వహించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఒక బిల్లును పార్లమెంట్ ముందుకు తీసుకొచ్చింది. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ మంగళవారం బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం బిల్లుపై సమగ్ర అధ్యయనం కోసం జేపీసీకి పంపాలని ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనపై లోక్‌సభ ఓటింగ్ నిర్వహించి జేపీసీకి పంపాలని నిర్ణయించారు.

## రాజస్థాన్‌లో మందుగుండు పేలుడు.. ఇద్దరు జవాన్ల దుర్మరణం



**న్యూఢిల్లీ-నవభూమి:** రాజస్థాన్ బికనీర్ జిల్లాలో ఘోర ప్రమాదం జరి గింది. ప్రమాదవశాత్తు మందగుండు పేలడంతో ఇద్దరు జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. మహాజన్ ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ నార్త్ క్యాంప్ ఆర్టిలరీ ప్రాక్టీస్ సమయంలో ఈ దుర్ఘటన చోటు చేసుకున్నది. ఈ పేలుడులో ఇద్దరు జవాన్లు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. మరో సైనికుడు తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని వెంటనే సూరత్‌గఢ్‌లోని మిలటరీ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. సైనిక విన్యాసాల జరుగుతున్న ఫైరింగ్ రేంజ్‌లోని చార్లీ సెంటర్‌లో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంపై సమాచారం అందుకున్న సైనికాధికారులు ఘటనాస్థలికి చేరుకొని పరిశీలించారు.


మహాజన్ పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జ్ కశ్యప్ సింగ్ ప్రమాదాన్ని ధ్రువీకరించారు. సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ప్రాథమిక సమాచారం ప్రకారం ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ లో ఆర్మీ ప్రాక్టీస్ కొనసాగుతోందని కశ్యప్ సింగ్ తెలిపారు. ట్యాంక్‌లోకి మందుగుండును ఎక్కిస్తున్న సమయంలో పేలుడు చోటు చేసుకున్నది. మహాజన్ ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్‌లో వారం వ్యవధిలో సైనికులు ప్రాణాలు కోల్పోవడం ఇది రెండో ఘటన. ఈ నెల 15న ట్రైనింగ్ సమయంలో ఓ సైనికుడు వీరమణం పొందాడు. చంద్ర ప్రకాష్ పటేల్ టోయింగ్ వాహనానికి తుపాకీని అటాచ్ చేస్తున్నప్పుడు, తుపాకీ గన్ మౌంట్ ర్యాంప్‌పై ట్రాక్షన్ కోల్పోయి వెనుక్కు జారింది. దాంతో జవాన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఫీల్డ్ ఆసుపత్రికి తరలించగా.. వైద్యులు అప్పటికే చనిపోయినట్లుగా తెలిపారు.

## పురుగుమందుల నుంచి రక్షణ కల్పించే కిసాన్ కవచ్

**న్యూఢిల్లీ-నవభూమి:** సేద్యంలో పురుగుమందుల వాడకం తప్పనిసరి. వీటి ప్రభావానికి గురికాకుండా రైతుల రక్షణ కోసం ప్రత్యేకమైన బాడీసూట్(దుస్తులు) 'కిసాన్ కవచ్' మార్కెట్లోకి రాబోతున్నాయి. పురుగుమందు నిరోధక బాడీసూట్(కిసాన్ కవచ్)ను కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ మంగళవారం న్యూఢిల్లీలో ఆవిష్కరించారు. కిసాన్ కవచ్ మొదటి బ్యాచ్ దుస్తుల్ని ఆయన కొంతమంది రైతులకు పంపిణీ చేశారు. పురుగుమందుల వాడకంలో హానికారక రసాయనాల ప్రభావానికి గురికాకుండా 'కిసాన్ కవచ్' దుస్తులు రక్షణ కల్పిస్తాయి.తద్వారా రైతుల్లో తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక దుస్తులు కాపాడుతాయి. బెంగళూరుకు చెందిన 'బ్రిక్-ఇన్‌స్టెమ్', సిపియో హెల్త్ ప్రై.లిమిటెడ్




సంయుక్తంగా తయారు చేసిన 'కిసాన్ కవచ్' దుస్తుల ధర రూ.4,000. వీటిని ఉతికి, కనీసం 150 మార్లు వినియోగించవచ్చునని సంస్థ తెలిపింది. 'ఉతికి, తిరిగి వాడగలిగే ఈ సూట్‌ను కనీసం ఏడాది ఉపయోగించవచ్చు. అత్యంత అధునాతన ఫ్యాబ్రిక్ టెక్నాలజీ పురుగుమందుల ప్రభావాన్ని డీయాక్టివేట్ చేస్తుంది' అని జితేంద్ర సింగ్ చెప్పారు.



## నక్సల్ సమస్యకు పరిష్కారమెలా?


నక్సలైట్లపై పోరులో తన విజయాలను కేంద్రం ఇటీవల చాలా బిగ్గరగా ప్రకటిస్తోంది. కర్కశంగా మాట్లాడుతోంది. యుద్ధ సమాప్తికి చేరువయ్యామని కూడా గట్టిగా చెప్పుతోంది. హతులు, అరెస్టయినవారు, లొంగిపోయినవారి విషయమై కేంద్రం ఏకరువుపెడుతున్న గణాంకాలు ఉత్తేజకరంగా ఉన్నప్పటికీ నక్సలైట్ సమస్యను అవి పరిష్కరించగలవా అన్నది ప్రశ్నార్థకమే.ఈ నెల 7న నక్సల్ ప్రభావిత రాష్ట్రాల సమావేశంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ ఛత్తీస్‌గఢ్‌లో 85 శాతం వామపక్ష తీవ్రవాదులను, మావోయిస్టు పార్టీ అగ్రనాయకులు 14 మందిని నిర్మూలించామని వెల్లడించారు. ఈ ఏడాది ఇప్పటికే 237 మంది మావోయిస్టులు హతమయ్యారని, 812 మందిని అరెస్ట్ చేశామని, 732 మంది లొంగిపోయారని ఆయన తెలిపారు నక్సలైట్ల హింసాకాండ 2014-24 సంవత్సరాల మధ్య, 2004-14 సంవత్సరాల మధ్య కాలంతో పోలిస్తే 53 శాతం తగ్గిందని అమిత్ షా చెప్పారు.నక్సలైట్ల ఉద్యమం కచ్చితంగా వెనుకంజలో పడింది. అక్టోబర్ 4న బస్తర్‌లోని అబూజ్‌మడ్ అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 31 మంది మావోయిస్టు కార్యకర్తలు హతమవడం వారికి కోలుకోని నష్టమే. మార్చి 2026 నాటికల్లా మావోయిస్టు తీవ్రవాద కంటక భూతం నుంచి దేశాన్ని విముక్తం చేస్తామని కేంద్ర హోం మంత్రి తెలిపారు. 2010లోను, అప్పటి కేంద్ర హోంమంత్రి పి. చిదంబరం నక్సలైట్ల సమస్యను రాబోయే మూడేళ్లలో అధిగమించగలుగుతామని చెప్పడం గమనార్హం. చిదంబరం తడబడిన చోట అమిత్ షా సఫలమవుతారా? ఏ పరిస్థితులు నక్సలైట్ల ప్రభావ ప్రాబల్యాలకు కారణమవుతున్నాయనే విషయమై సమగ్ర అవగాహన కొరవడిన దృష్ట్యా పై ప్రశ్నకు ఇదమిత్థమైన సమాధానమివ్వడం కష్టం.గత ఆగస్టు 24న నక్సలైట్ల ప్రభావిత రాష్ట్రాల సమావేశానికి అధ్యక్షత వహించిన అమిత్ షా మాట్లాడుతూ వామపక్ష తీవ్రవాదాన్ని నిర్ధాక్షిణ్యంగా తడిచిపెట్టాల్సిన సమయమాసన్నమయిందని అన్నారు. దృఢ సంకల్పం ప్రశస్తమే కాని మన సొంత ప్రజలతో కనికరం లేని రీతిలో వ్యవహరించడం ఎంత మాత్రం శ్రేయస్కరం కాదు. వామపక్ష తీవ్రవాదాన్ని చావుదెబ్బ తీయడంలో సఫలమయినట్టు భారత రాజ్య వ్యవస్థ ఇంతకు ముందు రెండుసార్లు విశ్వసించింది. తొలుత 1972లో చారు మజుందార్ మరణించిన తరువాత, రెండోసారి 1990ల నడిమి కాలంలో కొండపల్లి సీతారామయ్య నాయకత్వం బలహీనపడిన తరువాత. అయితే ఈ రెండు సందర్భాలలోను నక్సలైట్ ఉద్యమం మరింత శక్తితో, మరింత చురుగ్గా పునర్ విజృంభించింది.ఒక సంక్లిష్ట సమస్య పట్ల మన దృక్పథంలోని మౌలిక లోపాలను అక్టోబర్ 7 సమావేశం బయల్పరిచింది. సత్వర సత్ఫలితాలను సాధించేందుకు కేంద్ర హోం శాఖ భద్రతా దళాలపై పెద్ద ఎత్తున ఆధారపడుతోంది. కేంద్ర సాయుధ పోలీసు దళాలు (సిఎపిఎఫ్) తనకు అప్పగించిన బాధ్యత నిర్వహణలో సమర్థంగా పనిచేస్తోంది. అయితే ఆ భద్రతా దళాలు చేయగలిగేదానికి ఒక పరిమితి ఉన్నది. భద్రతాదళాలు ఒకసారి ఒక ప్రాంతంలో నక్సల్స్‌ను ఏరిపారేసిన తరువాత, అక్కడి గిరిజనుల జీవితాలను మెరుగుపరిచే సదుపాయాలను అభివృద్ధిపరచడం ప్రభుత్వ బాధ్యత. దురదృష్టవశాత్తు ఇదే జరగడం లేదు. ఫలితంగా ఆ ప్రాంతాలను నక్సలైట్లు పునరాక్రమించుకుంటున్నారు. ఈ పరిస్థితిని నివారించేందుకు అవసరమయిందేమిటి? సమస్య పరిష్కారానికి సమస్త ప్రభుత్వ విభాగాల సమష్టి సమన్వయ కృషి (హోల్ ఆఫ్ గవర్నమెంట్ అప్రోచ్). సరిగ్గా ఇవే కనిపించడం లేదు. మరో ముఖ్య లోపం రాష్ట్ర పోలీసు దళాలు సిఆర్‌పిఎఫ్‌కు సహాయక పాత్ర మాత్రమే వహించడం. అలా కాకుండా నక్సలైట్ల వ్యతిరేక పోరులో రాష్ట్ర పోలీసులు అగ్రస్థానంలో ఉండాలి. రాష్ట్ర పోలీసులు భూమి పుత్రులు. తాము పనిచేస్తున్న ప్రాంతం పట్ల వారికి సమగ్ర అవగాహన ఉంటుంది. అలాగే అక్కడి ప్రజల గురించి కూడా. కనుక నక్సల్ వ్యతిరేక పోరాటాలు ప్రారంభించేందుకు వారు మెరుగైన యోగ్యతలు కలిగివుంటారు. అయితే రాష్ట్రాల ప్రతినిధులు మరిన్ని కేంద్ర భద్రతా దళాలు కావాలని అభ్యర్థించడం నిరుత్సాహం కలిగిస్తోంది.అభివృద్ధి సాధనకు ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యమిస్తోంది. ఇక్కడ ఒక హెచ్చరిక చేయవలసిన అవసరం ఉన్నది. అభివృద్ధి అనేది గిరిజనులకు మౌలిక అవసరాలు తీర్చుతూనే వారి సంప్రదాయ జీవనశైలిని చిందరవందర చేయకూడదు. ఇది చాలా ముఖ్యం. స్థానిక హస్తకళలను ప్రోత్సహించాలి. గిరిజన కళలు, సంస్కృతి, భాషలను అభివృద్ధిపరచాలి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలలు నెలకొల్పవచ్చు. అయితే అడవుల విధ్వంసానికి, ఆదివాసీలు నిర్వాసితులు కావడానికి దారితీసే మెగా ప్రాజెక్టుల నిర్మాణాన్ని అనుమతించకూడదు. ఆ ప్రాజెక్టుల వల్ల ఆదివాసీలు తమ భూములను కోల్పోవలసివస్తుంది. భూముల నుంచి దూరమయిన ఆదివాసులు అశాంతికి లోనవుతారు. పర్యావరణ మంత్రిత్వ శాఖ నివేదిక ప్రకారం ఏప్రిల్ 1, 2018 - మార్చి 31, 2023 మధ్య 88,903 హెక్టార్ల అటవీ భూమి అటవీయేతర ప్రయోజనాలకు మళ్లించబడింది. భూమిని కోల్పోవడమనేది గిరిజనులకు చాలా బాధాకరమైన విషయం. 'గిరిజనులు పూర్తిగా అలసిపోయారు, నిరుపేదలుగా కునారిల్లుతున్నారు, తీవ్ర మనోవ్యాకులతకు గురవుతున్నారు' అని గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నివేదిక ఒకటి పేర్కొంది.

# భవిష్యత్తుకు పునాది విద్యే!



ఏదేని ఒక వ్యవస్థ ప్రగతి సాధించాలంటే సదరు వ్యవస్థ విద్యా ప్రాముఖ్యతను గుర్తిస్తూ విద్యా ప్రగతికి కృషి చేస్తే చాలు! ఇక ప్రగతి గమనించబడి తీరుతుంది. విద్యపై పెట్టే పెట్టుబడి వ్యవస్థలో తరతరాల వరకు తన ప్రభావాన్ని చూపిస్తూ అభివృద్ధి పథంలో ఉంచుతుంది. దీనికై విద్య అనేది మానవ జీవితంలో ఒక భాగమై ఉండాలి. ఎప్పుడైతే విద్యకు సముచిత ప్రాముఖ్యత ఇవ్వబడుతుందో అప్పుడు జీవనశైలి మారుతూ, గమనంలో మార్పు వస్తూ వ్యవస్థలు ప్రభావితం అవుతుంటాయి. ఇది సత్యం.ఎందుకంటే,విద్యకు జీవన్మరణ సమస్య లేదు.అంతం లేదు. ఎలాంటి హద్దులు లేవు. విద్యకు సాటి మరొకటి లేదు. విద్యకు విద్యే సాటి! ఈ వాస్తవాన్ని గ్రహిస్తూ అందరూ విద్యకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలి. అప్పుడే గమనంలో మార్పు వస్తూ స్థితిగతులు ఖచ్చితంగా మారుతుంటాయి. ఎందుకంటే విద్య గమనాన్ని నిర్దేశిస్తూ నిరంతరం సెలయేరుగా పయనిస్తూనే ఉంటుంది. అందుకే విద్య చైతన్యవంతమై నిరంతరం ప్రవహించే సెలయేరు లాంటి ప్రక్రియ.సమయాలను, పరిస్థితులను అనుసరిస్తూ మారుతూ పయనిస్తూనే ఉంటుంది. ఈ పయనమే అభివృద్ధికి చిహ్నంగా ఉంటుంది. నా విషయానికి వస్తే ప్రాథమిక మరియు ఉన్నత విద్యా స్థాయి పునాదులు అంతంత మాత్రమే! అనంతరం విద్యా విలువలు తెలుసుకొని ఆ మేరకు ప్రవర్తించడంతో కొంతమేర పట్టు సాధించి, ఈ విధంగా ఉపయోగపడేలా చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాను. ఇది వాస్తవం!

ఒక్క వాక్యంలో చెప్పాలంటే పుట్టినప్పుడు ఏమీ తెలియని శిశువును పరిపక్వత చెందిన మనిషిగా




తీర్చిదిద్దేది విద్య మాత్రమే! కనుక విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిందే! విద్య అనేది జీవితాంతం కొనసాగే నిరంతర ప్రక్రియ. అందుకే విద్య అనేది మనిషిని గర్భం నుండి సమాధి వరకు వెన్నంటే ఉంటుందని మహానుభావులు వివరించారు. నిరంతరం కొనసాగే అభ్యాసనమే విద్యా ప్రక్రియ. అందుచేతనే విద్య నిరంతరం జరిగే ఒక గంభీరమైన గతిశీల క్రియాత్మక ప్రక్రియగా చెప్పబడింది. ఈ మేరకు పాఠశాల విద్యాభ్యాస క్రమంలో వివిధ రకాల అభ్యాసనానుభవాల ద్వారా విద్యార్థులు జ్ఞానం, అవగాహన, నైపుణ్యాలు, విలువలు వంటి అనేక అంశాలను పొందుతుంటారు. ఇవి విధిగా అందజేయబడాలి కూడా! ఇవన్నీ పాఠశాల స్థాయి విద్యలో అందించబడితే ఖచ్చితంగా విద్యార్థులలో మార్పు గమనించబడుతుంది. ప్రాథమిక విద్య యొక్క ఫలితం ప్రభావవంతంగా ఉంటుంది. దీంతో విద్యార్థి(వ్యక్తి )తన నిత్యజీవితంలో తన అవసరాలకు అనుగుణంగా తాను ప్రవర్తిస్తూ, విజ్ఞతతో అన్వయించుకుంటూ, చక్కని జీవన విధానాలను కలిగి ఉంటారు. అందుకే విద్యా ప్రక్రియ ద్వారా విద్యార్థి (వ్యక్తి )ప్రవర్తన శైలిలో మార్పు వస్తుంది (రావాలి). ఈ ప్రవర్తన మార్పు విద్యా ఫలితంగా ఉంటుంది. ప్రతి విద్యార్థి (వ్యక్తి)లో అంతర్గత నైపుణ్యాలు, సామర్థ్యాలు, స్థితిగతులు ఖచ్చితంగా దాగి ఉంటాయి. వీటిని వెలికి తెచ్చేదే విద్య.అట్టి విద్యను అందించేది ఉపాధ్యాయ లోకం.ప్రతి విద్యార్థి పై ప్రత్యేక దృష్టి సారిస్తూ వారి వారి అంతర్గత సామర్థ్యాలను, నైపుణ్యాలను గుర్తిస్తూ తగు రీతిలో మార్గదర్శకం, దిశా నిర్దేశం చేస్తే ఖచ్చితంగా ప్రయోజకులవుతారు. ఇందులో సందేహాలకు తావే లేదు.దీనికి విరుద్ధంగా నీవు ఎందుకు పనికిరావు, వేస్ట్ అంటే దాని ద్వారా మన అజ్ఞానమే వెల్లడవుతుంది. విద్యార్థి వేస్ట్ కాబోడు. మనమే వేస్ట్ అని భావించాల్సి వస్తుంది. దీనికి కారణం విద్యార్థిలో గల అంతర్గత సామర్థ్యాలను, నైపుణ్యాలను మనం సరిగ్గా గుర్తించలేకపోవడమే అవుతుంది.

మహాత్మా గాంధీ అభిప్రాయంలో వ్యక్తిలోని అత్యున్నత శారీరక, మానసిక, ఆధ్యాత్మిక శక్తులను వెలికి తీసేదే విద్య అని స్పష్టం చేయబడింది కదా! అందుచేతనే విద్యాసంస్థల్లో అందించే విద్య కేవలం జ్ఞానానికే పరిమితం కాకుండా విద్యార్థుల్లోని అంతర్గత శక్తులను అభివృద్ధిపరిచేలా ఉండాలి. అప్పుడే విద్య చైతన్యవంతమైన ప్రక్రియగా తగు అర్థాన్నిస్తుంది. విద్యార్థి జీవితాలలో వెలుగును ప్రసాదిస్తుంది. ఉత్తమ వ్యక్తులను సమాజానికి అందిస్తుంది. దీనికి అనేక మంది మహానుభావులు తమ జీవితాల ద్వారా రుజువు చేశారు. మనకు ఆదర్శప్రాయులయ్యారు. రేమంట్ భావన ప్రకారం సంపూర్ణ వ్యక్తిగత మరియు సాంఘిక అభివృద్ధి ద్వారా సంపూర్ణ ఆనందాన్ని మరియు సంపూర్ణ పురోగాభివృద్ధిని అనుభవించేలా చేసేదే విద్యా ప్రక్రియగా చెప్పబడింది. ఈ మేరకు పాఠశాలల్లో విద్యార్థులకు మన బోధనల ద్వారా, అభ్యాసన కృత్యాల ద్వారా, జ్ఞానాన్ని, అవగాహనను, అన్వయాన్ని, నైపుణ్యాలను, అభిరుచులను, వైఖరులను అభినందనలను పెంపొందించాలి. ఈ విధంగా విద్యా అంశాలను అందించడమే విద్యా ప్రక్రియ అవుతుంది.సదరు విద్యా ప్రక్రియల ద్వారా ఆయా అంశాలను అభ్యసించిన తర్వాత విద్యార్థుల్లో కలిగే మార్పులనే విద్యా ఫలితాలుగా చెప్పవచ్చు. అంటే విద్య ద్వారా మార్పులు గమనించబడాలి. సదరు మార్పుల వలననే విద్యార్థి ప్రయోజకుడు అవుతాడు. జాన్ డ్యూయి భావన ప్రకారం విద్య అసహాయ స్థితిలో ఉన్న స్థితి నుండి సంతోషకరమైన, నైతికమైన, సమర్థవంతమైన స్థితిలోనికి ఎదగడానికి తోడ్పడుతుంది. అవును, మానవుని వికాసానికి తోడ్పడునదే విద్య. అందుకే విద్యను చక్కగా ఆదరిస్తే, ఆపాదిస్తే, అక్కున చేర్చుకుంటే అన్నివేళ అన్నింట తోడుండే నమ్మకమైన సహకారాలు అందించేలా వెన్నంటి ఉంటూ చక్కని మార్గదర్శకం చేస్తుంది. అభివృద్ధి పథంలో పయనించేలా చేస్తుంది. విద్య పరిధి చాలా విస్తృతమైనది.విద్యలేని రంగం అనుకున్నంతగా రాణించదు. ఏ వ్యవస్థలో అయినా సరే!రాణించాలంటే సదరు వ్యవస్థలో విద్య(చదువు) అనేది విధిగా చోటు చేసుకోవాల్సిందే! ఎందుకంటే వ్యక్తి శీల నిర్మాణంలో, తన మూర్తిమత్వ వికాసంలో, సర్దుబాటులో, పెరుగుదలలో, అభివృద్ధిలో ఇలా అన్నింట విద్య (చదువు) ప్రముఖ పాత్రను పోషిస్తుంది. చదువు(విద్య) ద్వారానే వ్యక్తి యొక్క ప్రవర్తన పద్ధతులు, విలువలు, వైఖరులు, అభిరుచును, నైపుణ్యాలు మారుతుంటాయి. దీంతో ప్రగతి విధిగా జీవితంలో చోటు చేసుకుంటుంది. చక్కగా చదువుకున్న వ్యక్తులు తమ సమగ్ర మూర్తిమత్వ లక్షణాలను వెల్లడిపరిచి చరిత్రలో మహానుభావులుగా నిలిచిపోయారు. అందుకే విద్యకు విద్యే సాటి.మరొకటి లేదు. ఈ సత్యాన్ని గ్రహిస్తూ ప్రవర్తిస్తే పరిస్థితులు మారిపోతుంటాయి. జీవితం విజయ పరంపరలతో నిరంతరం ముందుకు సాగిపోతుంది.

డాక్టర్ యం. ప్రభుదయాల్
మాజీ సెనెట్ మెంబర్ - కాకతీయ యూనివర్సిటీ,
శాశ్వత సభ్యుడు - ఐఏటిఈ
మండల విద్యాశాఖాధికారి - కొత్తగూడెం

# అమరవీరులు..అష్ఫాఖుల్లా ఖాన్ - రాంప్రసాద్ బిస్మిల్‌ల స్నేహబంధం అపూర్వం - అద్వితీయం



భారత జాతీయోద్యమ చరిత్రలోని 'అగ్నియుగం' నాటి విప్లవ పోరాటయోధులు రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫాఖుల్లా ఖాన్‌ల మధ్య ఏర్పడిన స్నేహబంధం ఎంతో త్యాగపూరితమ్కెంది. రాంప్రసాద్ బిస్మల్ 'హిందూస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్' నాయకుడు. అష్ఫాఖ్ ఖాన్ బిస్మిల్ ఆయన సహచరుడు. అష్ఫాఖ్ ఇస్లాం ధర్మానురక్తుడు. మతం మారిని వారిని శుద్ధి కార్యక్రమం ద్వారా తిరిగి హిందూ మతంలోకి ఆహ్వానించే కార్యక్రమాలను చురుగ్గా నిర్వహిస్తున్న వ్యక్తి రాంప్రసాద్ బిస్మిల్ అర్యసమాజీకుడు. మత ధర్మాలను బట్టి అష్ఫాక్-బిస్మిల్‌ల ధార్మిక బాటలు వేర్వేరుగా ఉన్నా బ్రిటీష్ పాలకుల కబంధ హస్తాల నుండి మాతృభూమిని విముక్తం చేయాలన్న తిరుగులేని వారి సంకల్పం ఆ ఇరువురి బాటను ఏకం చేసింది. ఆ విధంగా ఏర్పడిన వారిరువురి స్నేహబంధం భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో అద్వితీయంగా వెలుగొంది ఆనాటికి - ఈనాటికి ఆదర్శనీయంగా నిలచింది. ఈ స్నేహబంధం ఆనాడు ఎంత సంచలనం సృష్టించిందో, ఈ యోధుల గురించి బంధుమిత్రులు ఏమనుకున్నారో బిస్మిల్ స్వయంగా తన ఆత్మకథలో, 'ఒక పచ్చి ఆర్యసమాజికునికి, ఒక ముస్లిముకు మధ్య యిలా స్నేహం ఎలా కలిసింది? అని అంతా ముక్కుపై వేలేసుకునే వాళ్ళు. నేను ముహమ్మదీయులను శుద్ధి (హిందువులుగా మార్చిడి) చేస్తుండేవాడిని. ఆర్యసమాజ మందిరంలోనే నా నివాసం ఉండేది. కాని నీవీ విషయాలను వేటినీ కించిత్తయినా లేక్కచేయలేదు. నీవు ముహమ్మదీయుడివి కావడం చేత నా మిత్రులు కొందరు నిన్ను తిరస్కారభావంతో చూస్తుండేవారు. కానీ నీవు ధృఢ నిశ్చయంతో నిలిచావు. నన్ను కలుసుకోవడానికి నీవు ఆర్యసమాజ మందిరానికి వచ్చిపోతుండేవాడివి. హిందూ-ముస్లింల కలహాలు చెల రేగినప్పుడు వీరీ పేటలో అందరూ నిన్ను బాహటంగా దూషించేవారు. కానీ నీ వెప్పుడూ వాళ్ళ అభిప్రాయాలతో ఏకీభవించలేదు', అని రాసుకున్నాడు. మాతృభూమి విముక్తికి సంబంధించిన అంశం ప్రధాన మ్కెనప్పుడు హిందువ్కెనా, ముస్లిమ్కెనా ఒకే రకంగా స్పందిస్తారని, ఒకే రకంగా త్యాగాలకు సిద్ధపడతారని, ఈ సంసిద్ధత, త్యాగాలకు మతం ఏమాత్రం అడ్డంకి కానేరదని అష్ఫాఖ్ తన అపూర్వర నిబద్ధతతో, అకుంఠిత దీక్షతో సాక్ష్యం పలికారు. 'చివరకు హిందువులు ముస్లిం లలో ఏదో తేడా ఉందనే ఆలోచనే నా హృదయం నుండి నిష్క్రమించ సాగింది. నీవు నా వీరీద ప్రగాఢ విశ్వాసం, అమిత ప్రీతి కలిగి ఉండే వాడివి', అని సనాతన సంప్రదాయానురక్తుడు, శుద్ధి సంఘం నేత రాంప్రసాద్ బిస్మిల్ స్వయంగా అష్ఫాఖుల్లా గురించి రాసుకున్నారు. ఈ అపూర్వ స్నేహం రాంప్రసాద్ బిస్మిల్ కోసం ప్రాణత్యాగానికి కూడా అష్ఫాఖుల్లాను పురికొల్పింది. జాతీయోద్యమ చరిత్రలో ఉత్తేజ పూరితమ్కెన 'కాకోరి రైలు సంఘటన' బిస్మిల్ నాయకత్వంలో జరిగింది. ఈ సంఘటనలో పాల్గొనడం అష్ఫాఖుల్లా ఖాన్‌కు ఇష్టం లేదు. బాల్య థలో ఉన్న విప్లవోద్యమానికి ఇది గొడ్డలిపెట్టు కాగలదని ఆయన తన సహచరులకు, నాయకుడు బిస్మిల్‌కు నచ్చచెప్పేందుకు విఫల ప్రయత్నం చేశాడు. అత్యధికుల అభిప్రాయాన్ని గౌరవించే ప్రజాస్వామిక వాది అష్ఫాఖుల్లా చివరకు ఉమ్మడి నిర్ణయాన్ని అంగీకరించక తప్పలేదు. ఆ తరువాత జరిగిన కాకొరి రైలు సంఘటనలో ఆయన ప్రధాన పాత్రవహించాడు.ఈ సంఘటనలో పాల్గొన్న వారిలో అష్ఫాఖుల్లా తప్ప మిగిలిన వారంతా వెంటనే పోలీసులకు పట్టుబడగా, అఫ్ఫాఖ్ మాత్రం బ్రిటీష్ ప్రభుత్వాన్ని ముప్పుతిప్పలు పెట్టి చాలా కాలం తరువాత అరెస్టు అయ్యాడు. అపాటికి ఈ కేసులో విప్లవకారులందరికి కఠిన శిక్షలను విధిస్తూ తీర్పులు వెలువడ్డాయి. ఆ తరువాత అందరి అప్పీళ్ళ తిరస్కరించబడి, పలు రకాల శిక్షలు ఖరారయ్యాయి. లండన్ లోని ప్రీవీకౌన్సిల్‌కు అప్పీలు చేసుకోవడం మాత్రమే చివరకు మిగిలింది. ఆ థలో




అరెస్టయిన అష్ఫాఖుల్లా ఖాన్ తన ఆప్తమిత్రుడు, 'హిందూ స్థాన్ రిపబ్లికన్ అసోసి యేషన్' నాయకుడు రాంప్రసాద్ బిస్మిల్‌ను ఉరిశిక్ష నుండి తప్పించ బూను కున్నాడు. న్యాయ వాదులతో సంప్రదిం చాడు. మిత్రుడితో మాట్లాడాడు. చివరకు నేరాన్ని మొత్తంగా తాను స్వీకరిస్తే బిస్మిల్‌ను కాపాడవచ్చని అభిప్రాయానికి వచ్చాడు. మాతృభూమి విముక్తి కోసం పోరాడుతున్న విప్లవకారులు ప్రాణాలు కాపాడుకోవడం కోసం అప్పీలు చేసుకోవడం, క్షమాబిక్ష యాచించడం సరికాదన్నది అష్ఫాఖ్ అభిప్రాయం.ప్రీవీకౌన్సిల్‌కు అప్పీలు చేయడం అష్ఫాక్‌కు ఇష్టం లేకున్నా స్నేహితుడు బిస్మిల్ కోరిక మేరకు సరేనన్నాడు. ఆ మేరకు కాకోరి రైలు సంఘటనకు తానే పూర్తిగా బాధ్యుడనని వివరిస్తూ, నేరాన్ని మొత్తాన్ని తన నెత్తిన వేసుకుంటూ ప్రీవికౌన్సిల్‌కు సమర్పించేందుకు అష్ఫాఖుల్లా ఖాన్ ప్రకటన పత్రం తయారు చేశాడు. ఆ అభ్యర్థన పత్రం చూసిన ఆయన న్యాయవాది కృపాశంకర్ హాజేలా కంగారు పడిపోతూ ఆ విధంగా ప్రకటన చేసినట్టయితే ఆయనకు ఉరిశిక్ష ఖాయమని హెచ్చరించినా అష్ఫాఖ్ వినలేదు. మిత్రుడు, విప్లవోద్యమ నేత బిస్మిల్ కోసం బలికావడానికి సిద్ధపడిన ఆయన న్యాయవాది కృపాశంకర్ హెచ్చరికలను ఖాతరు చేయకుండా ఆ వినతి పత్రాన్ని నేరుగా ప్రీవీకౌన్సిల్‌కు పంపుతూ, చారిత్రాత్మక కాకోరి రైలు సంఘటన నేరభారాన్ని, ఆ నేర బాధ్యతను పూర్తిగా తాను స్వీకరిస్తూ ఒప్పుకోలు ప్రకటన చేశారు. ఈ సందర్భంగా తన న్యాయవాదికి మరింత వివరణ ఇస్తూ, 'ఈ మార్గం కంటక ప్రాయమ్కెనప్పటికి, ఈనాడు దేశం కోసం ప్రాణాలు అర్పించాల్సిన పరిస్థితి చాలా ఉంది. ఇక నేరం అంగీ కరించటం అంటారా? నా వరకు నేను నేరం అంగీకరించడానికి సిద్ధమే కాదు, అందరి నేరాలను నా నెత్తిన వేసుకోడానికి కూడా సిద్ధం,' అని కాకోరి రైలు సంఘటన నేరభారాన్నీ పూర్తిగా అష్ఫాఖుల్లా ఖాన్ తన నెత్తిన వేసుకున్నాడు. ఆ నేర ఒప్పుకోలు పత్రం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన న్యాయవాది కృపాశంకర్ హజేలాతో అష్ఫాఖ్ మాట్లాడుతూ మిత్రుడి మంచిని సర్వదా కోరుకునే స్నేహితుడిగా, నాయకుడి క్షేమాన్ని నిరంతరం ఆకాంక్షించే కార్యకర్తగా, విప్లవోద్యమం పట్ల నిజాయితీ, నిబద్ధత గల విప్లవకారుడిగా, వలస పాలకుల నుండి మాతృభూమి విముక్తి కోసం పోరాడుతున్న స్వాతంత్ర్య సమరయోధుడిగా అఫ్ఫాఖ్ పలికిన పలుకులు ఈనాటికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయి. అష్ఫాఖుల్లా ఖాన్ తన న్యాయవాదితో మాట్లాడుతూ, 'నేను ఎల్లప్పుడు సిపాయిని మాత్రమే. శ్రీ రాంప్రసాద్ బిస్మిల్ మా నాయకుడు. ఆయన నిష్టగల దేశభక్తుడు. మంచి తెలివితేటలు గల వ్యక్తి. నా ప్రాణాలు అడ్డువేసి ఆయనను రక్షించుకోగలిగితే అది మా పార్టీకి, మా లక్ష్యాల సాధనకు ఎంతో మంచిదౌతుంది. నేను సిపాయిని మాత్రమే. ఆయన ఆలోచనలు తీరుతెన్నుల విషయంలో నేను ఆయనతో సరితూగలేను. ఆందువలన ఆయనను రక్షించుకోవాల్సి ఉంది ... భారత జాతీయ కాంగ్రెస్ ఎలాగైతే లక్ష్యసాధనకు తన మార్గాన్ని నిర్దేశించుకుందో అలాగే మేమూ దేశ స్వాతంత్ర్యం కోసం మా మార్గాన్ని ఏర్పచు కున్నాం. అని అన్నాడు. అష్ఫాఖుల్లా ఖాన్ నిర్బంధంలో ఉన్నప్పుడు మతం ఆసరాతో అతడ్ని తమవ్కెపు తిప్పుకునేందుకు పోలీసు ఉన్నతాధికారులు ఎన్నో విధాలుగా మభ్యపెట్టారు. 'రాంప్రసాద్ బిస్మిల్ ఒక హిందువు. ఆర్య సమాజీకుడు. దేశంలో హిందూ రాజ్యం నెలకొల్పడం వాళ్ళ ధ్యేయం. అది ముస్లింల ప్రయోజనాలకు పూర్తిగా విరుద్దమ్కెనది. ఒక ముస్లింగా నీవు వారి మతతత్వాన్ని నిరసించి, ప్రభుత్వంతో సహకరించు, కాఫిర్లతో సహకరించడం మన మత సంప్రదాయాలకు పూర్తిగా విరుద్ధం కాబట్టి ఒప్పుదల వాంగ్మూలం ఇచ్చి నీ ప్రాణాలను, అలాగే నీ మతం ప్రయోజనాలను కాపాడుకో', అంటూ ఆయనను తమ మార్గంలోకి తెచ్చుకునేందుకు చాలాసార్లు విఫలప్రయత్నాలు చేశారు. అష్ఫాఖుల్లాను ఏలాగైనా లొంగదీసుకోవాలనుకున్న ఆ పోలీసు అధికారి మరింత తెలివిగా మాట్లాడుతూ, 'ఇదంతా హిందువుల కుట్ర. రాంప్రసాద్ బిస్మిల్ హిందూ రాజ్యం కోసం పోరాడుతున్నాడు. వీరీరు ముస్లిం అయిఉండి ఎలా మోసపోయారు?' అంటూ మతపరమ్కెన ప్రశ్నలను సంధించాడు. ఆ ప్రశ్న, ఆ ప్రశ్నలోని విభజించి-పాలించు కుతంత్రం, అందులోని కుట్రను గ్రహించిన అష్ఫాఖ్ పోలీసు అధికారికి సూటిగా సమాధానమిస్తూ, 'రాంప్రసాద్ హిందూ రాజ్యం కోసం పోరాడుతున్నాడన్న విషయం అబద్ధం. ఒకవేళ అది నిజమ్కెతే, బ్రిటీష్ రాజ్యం కంటే హిందూ రాజ్యం మేలు కదా', అని అన్నాడు. అంతటితో ఆగకుండా ఈ కేసులో 'నేనొక్కడినే ముస్లిం కావడంతో నా బాధ్యత మరింత పెరిగింది. నేను ఏద్కెనా పొరపాటు చేశానా? ఆది ప్రధానంగా ముస్లింల వీరీద మా పఠాన్ జాతి జనుల వీరీద మాయని మచ్చగా మిగిలి పోతుంది. కనుక నన్ను గౌరవప్రదంగా మరణించనివ్వండి' అని స్పష్టం చేస్తూ అందర్ని ఆశ్చర్యచకితుల్ని చేశాడు, చివరకు ఉరిశిక్షకు సిద్ధమయ్యాడు. ఈ విధంగా అష్ఫాఖుల్లా ఖాన్ ఆదర్శప్రాయమ్కెన స్నేహ బంధాన్ని, సమరయోధుని ధర్మాన్ని ప్రదర్శించాడు. మహత్తర లక్ష్యాన్ని సాధించేందుకు ఏర్పడిన మిత్రత్వం జాతి, మత, కుల ప్రాంతాలకు అతీతంగా ఉంటుందని ఆచరణాత్మకంగా రుజువు చేశాడు. ఈ ఇరువురిని వారి మిత్రులు, బంధువులు మతభ్రష్టులుగా నిందించారు. ఈ సందర్భంగా బిస్మిల్‌ను ఆయన స్నేహితులు హెచ్చరిస్తూ చేసిన వ్యాఖ్యలను బిస్మిల్ ప్రస్తావిస్తూ, 'మా బృందంలో తరచూ నీ గురించి చర్చ వచ్చేది. ఏమో నమ్ముతున్నావు ... మోసపోయేవు సుమా అని అనేవాళ్ళు ... కానీ నీవు నెగ్గావు', అని బిస్మిల్ అత్మకథలో అష్ఫాఖ్‌లోని నికార్సయిన నిజాయితీని స్వయంగా ప్రకటించాడు. ఈ విషయాన్ని బిస్మిల్ మరింతతగా సుదృఢంచేస్తూ, 'నేను నీవు అనే తేడా లేకుండా పోయింది మన మధ్య, తరచూ నీవూ నేను ఒకే కంచంలో తిన్నాము', అన్నాడు. చివరివరకు మతాలకు అతీతంగా వ్యవహరించిన అష్ఫాక్-బిస్మిల్ మిత్రద్వయం మాతృభూమి విముక్తి పోరాటంలో కలసి మెలసి పాల్గొనటం మాత్రమే కాకుండా కంటక ప్రాయమ్కెన ఆ మార్గంలో ఎదురైన అన్ని కష్ట నష్టాలతోపాటు చివరకు ఉరిశిక్షలను కూడా సంతోషంగా స్వీకరించి చిరస్మరణీయులయ్యారు. చివరి రోజుల్లో కూడా మత ప్రసక్తి లేకుండా భారతీయులంతా కలసిమెలసి ఉండాల్సిందిగా అష్ఫాఖుల్లా ఖాన్ ప్రజలను కోరారు. 1927 డిసెంబరు 19న ఆయనను ఉత్తరప్రదేశ్‌లోని ఫైజాబాదు జ్కెలులో ఉరి తీస్తారనగా, డిసెంబరు 16న జ్కెలు నుండి దేశవాసులను ఉద్దేశిస్తూ ఒక లేఖ రాశాడు. ఆ లేఖలో, 'భారతదేశ సోదరులారా మీరు ఏ మతానికి, సంప్రదాయానికి చెందిన వార్కెనా సరే, దేశసేవలో కృషిచేయండి. వృధాగా పరస్పరం కలహించకండి. అన్ని పనులూ ఒకే లక్ష్యాన్ని సాధించేందుకు సాధనాలు. అలాంటప్పుడు ఈ వ్యర్థపు కొట్లాటలూ, కుమ్ములాటలు ఎందుకు? ఐకమత్యంతో దేశంలోని దౌరతనాన్ని ఎదిరించండి. దేశాన్ని స్వతంత్రం చేయం ... చివరగా అందరికి నా సలాం. భారతదేశం స్వతంత్రమగుగాక. నా సోదరులు సుఖంగా ఉందురు గాక', అంటూ తన ఆకాంక్షను వ్యక్తంచేస్తూ ఆ అష్ఫాఖుల్లా ఖాన్ చారిత్రకమ్కెన లేఖను ముగించారు.

సయ్యద్ నశీర్ అహమ్మద్
9440241272

భక్తి

# సద్గురువు ఉండే చోటు



పూర్వం ఒక రాజు ఉండేవాడు. అతనికి పాలనా వ్యవహారాలతో, ఎత్తుగడలతో, ఆడంబరమైన జీవితంతో విసుగు పుట్టింది. ప్రశాంతత కోసం ఆధ్యాత్మికతవైపు అడుగులు వెయ్యాలనుకున్నాడు. ఒక రోజు "ఇక ఆలస్యం చెయ్యకూడదు. ఎలాగైనా సద్గురువును ఆశ్రయిం ఓచాల్సిందే" అని నిర్ణయించుకున్నాడు. అప్పుడు అతనికి కొంతకాలం క్రితం తనను కలిసిన ఒక వృద్ధుడు "సద్గురువు అంటే అసలైన జ్ఞాని. అలాంటి వ్యక్తి అత్యంత సామాన్యమైన జీవితాన్ని గడుపుతూ ఉంటాడు" అని చెప్పిన మాటలు గుర్తుకు వచ్చాయి. వెంటనే... అలాంటి వ్యక్తికోసం రాజు అన్వేషణ మొదలుపెట్టాడు. ఎన్నో ఊర్లు తిరిగాడు, ప్రతి ఆలయాన్ని, ఆశ్రమాన్ని, మఠాన్ని గాలించాడు. ఎందరో ప్రసిద్ధ గురువులను కలిశాడు. కానీ వారిలో ఎవరూ తనకు జ్ఞానమార్గం చూపే సద్గురువుగా అతనికి అనిపించలేదు. ఎవరిలో చూసినా ఆడంబరం, అహంకారం కనిపించాయి. 'నాకు కావలసింది అహంకారంతో, ఆడంబరంగా మాట్లాడే పండితులు, శాస్త్రకోవిదులు కాదు. జ్ఞానజ్యోతిని దర్శించి, సత్యాన్నే మాట్లాడే సద్గుణ సంపన్నుడైన వ్యక్తి. అలాంటి వారు ఎక్కడా లేరు" అనుకొని, తిరిగి రాజధానికి చేరుకున్నాడు.అంతకుముందు తనకు బోధ చేసిన వృద్ధుణ్ణి కలుసుకొని "మీరు మీ మాటలతో నన్ను ఎన్నో ఇబ్బందులకు గురి చేశారు. మీ మాటలు నమ్మి ఏళ్ళ తరబడీ రాజ్యమంతా గాలించాను. సద్గురువులా అనిపించేవారు ఒక్కరూ కనబడలేదు" అన్నాడు. %అప్పుడు ఆ వృద్ధుడు "మహారాజా! మీరు ఏయే ప్రాంతాల్లో వెతికారో వివరంగా చెబుతారా?" అని అడిగాడు. రాజు తను వెతికిన మఠాలు, మందిరాలు, ఆశ్రమాల గురించి చెప్పాడు. అవన్నీ పేరు ప్రఖ్యాతులు కలిగిన గురువులు నివసించే స్థలాలే. అంతా శ్రద్ధగా విన్న ఆ వృద్ధుడు "మహారాజా వెతకరాని చోట వెతికి... విలువైన మీ సమయాన్ని వ్యర్థం చేసుకున్నారు. నిజమైన సద్గురువులు అతి సామాన్యులుగా ఉంటారని చెప్పాను కదా! వాళ్ళు అలాంటి వైభవోపేతమై ప్రదేశాల్లో ఎందుకుంటారు? ఏ వీధి మూలనో, పాడుబడిన ఇంటి సమీపంలోనో, చెత్తను పారేసే ప్రదేశాల దగ్గరలోనో ఉంటారు. ఎవరి నుంచీ ఎలాంటి ప్రత్యేక గౌరవాన్నీ ఆశించరు. దొరికిన తిండి తింటూ, అరకొర వస్త్రాలు ధరిస్తూనో, ధరించకుండానో జీవిస్తూ ఉంటారు" అన్నాడు.ఆ వృద్ధుడి మాటలనే రాజు తలచుకుంటూ మరుసటి రోజు ఉదయం తన మందిరం మేడ మీద కూర్చున్నాడు. వీధిలో వస్తూ, పోతూ ఉండేవారిని చూస్తున్నాడు. ఇంతలో ఒక యాచకుడు వచ్చాడు. రాజ భవనం ప్రధాన ద్వారం ముందు నిలిచి భిక్ష అడుగుతున్నాడు. అతని నడకలో, మాటలో, చూపులో రాజుకు ఏదో ప్రత్యేకత కనిపించింది. మెట్లు దిగి వచ్చాడు. యాచకుడి ముందు నిలబడి, పలకరించాడు. ఇద్దరి మ?ధ్య సంభాషణ నడిచింది. తను వెతుకుతున్న సద్గురువు అతనేననే జ్ఞానం రాజుకు కలిగింది. నిజానికి ఆ యాచకుడు రోజూ రాజమందిరం ముందుకు వస్తూనే ఉన్నాడు. ఇంతకాలం అధికార దర్పం, అహంకారం రాజు కళ్ళను కప్పేశాయి. ఆ యాచకుడిలోని జ్ఞానిని గుర్తించకుండా చేశాయి. ఒక సందర్భంలో ఈ కథను భగవాన్ రజనీశ్ (ఓషో) చెబుతూ" అహంకారాన్ని వదులుకొని, జ్ఞానం కోసం తపించిన రోజున సద్గురువు తనంతట తానే మన ముందుకు వచ్చి దర్శనమిస్తాడు.



## గుండెకు గండం లేకుండా...



ఎవరైనా అకస్మాత్తుగా కుప్పకూలిపోతే గుండెపోటుగా భావించి, హుటాహుటిన ఆస్పత్రికి తరలిస్తూ ఉంటాం. అయితే గుండెలో తలెత్తే కొన్ని ఇబ్బందులకు తక్షణ చికిత్స అవసరమవుతుంది. అలాంటిదే.. సడెన్ కార్డియాక్ అరెస్ట్. హఠాత్తుగా గుండె ఆగిపోయే ఈ అత్యవసర స్థితి, సడెన్ కార్డియాక్ డెత్‌కు దారి తీయకుండా ఉండకుండా తక్షణమే ఎలా స్పందించాలో, ఆ సమయంలో సిపిఆర్ ఎలా కీలకంగా మారుతుందో వైద్యులు వివరిస్తున్నారు. అప్పటివరకూ చలాకీగా, ఆరోగ్యంగా ఉన్న వ్యక్తులు టక్కున కుప్పకూలిపోయి చనిపోతున్న సందర్భాలను చూసున్నాం. ఏం జరిగిందో అర్థం చేసుకుని, ఆస్పత్రికి తరలించేలోపే ప్రాణాలు పోతున్న సందర్భాలు కూడా కోకొల్లలు. ఇలా కుప్పకూలిపోడానికి గుండెపోటు కారణమై ఉంటుందనే అవగాహన మనందరికీ ఉంటోంది. కానీ గుండెపోటుతో పాటు, హఠాత్తుగా గుండె ఆగిపోయే సడెన్ కార్డియాక్ అరెస్టకు గురైనప్పుడు కూడా ఇలాగే కుప్పకూలిపోతూ ఉంటారు. ఇలాంటప్పుడు క్షణాల వ్యవధిలో ప్రాణాలు పోయే ప్రమాదం ఉంటుంది. కాబట్టి ఏమాత్రం తాత్సారం చేయకుండా, తక్షణమే సిపిఆర్‌తో గుండె కొట్టుకునేలా చేసి, ఆ తర్వాతే ఆస్పత్రికి తరలించవలసి ఉంటుంది. సడెన్ కార్డియాక్ అరెస్టకు గుండె జబ్బులు ప్రధాన కారణం. గుండెకు రక్తాన్ని సరఫరా చేసే రక్తనాళాల్లో అవరోధాల వల్ల, గుండె కండరం జబ్బు పడడం వల్ల... ఇలా గుండె, సడెన్ కార్డియాక్ అరెస్టకు గురి అవడానికి ఎన్నో కారణాలుంటాయి. గుండెపోటుకు గురైన ప్రతి సందర్భంలో గుండె ఆగిపోయే పరిస్థితి తలెత్తకపోవచ్చు. ఛాతీ నొప్పి, ఆయాసం లాంటి లక్షణాలతో గుండెపోటుకు గురైతే

# చలికి చెదరని అందం



చలి కాలం చర్మం పొడిబారి, నిర్జీవంగా మారుతుంది. మరి ఇలాంటి వాతావరణంలో మేకప్ ఎలా చేసుకోవాలి? తెలుసుకుందాం!

**మాయిశ్చరైజింగ్ మాస్క్:** చలి కాలంలో మాయిశ్చరైజర్ వాడకం పెంచాలి. చర్మం తేమగా మారడం కోసం మాయిశ్చరైజింగ్ మాస్క్‌లను మేక్‌పకు అరగంట ముందు అప్లై చేసుకుంటూ ఉండాలి. అలాగే ముఖం శుభ్రం చేసుకున్న తర్వాత, మాయిశ్చరైజర్ అప్లై చేసి, అది చర్మంలో పూర్తిగా ఇంకిన తర్వాత మేకప్ మొదలుపెట్టాలి.

**వాటర్‌ప్రూఫ్ మస్కారా:** చలి కాలం చల్లని గాలులు సోకినప్పుడు కళ్లు తడిగా మారతాయి. దాంతో మస్కారా, కాటుకలు చెదిరిపోకుండా ఉండడం కోసం చలి కాలంలో తప్పనిసరిగా వాటర్‌ప్రూఫ్ మస్కారా, కాజల్ అప్లై చేసుకోవాలి.

**ఫౌండేషన్:** పౌడర్ ఫౌండేషన్లను చర్మం పీల్చుకోలేదు. కాబట్టి ఈ కాలంలో లిక్విడ్ ఫౌండేషన్‌ను ఎంచుకో వాలి. వాలైతే మాయిశ్చరైజర్, ఫౌండేషన్ రెండూ కలిపి

# సమకాలీన సమస్యలపై మరో కొత్త ప్రయోగం



'రాజసింహ' మన పురాణాల్లోని నరసింహుడు. దుష్ట శిక్షకుడు. చెడును చీల్చిచెండాడే ఉగ్రరూపుడు. విష్ణుమూర్తి అవతారం. ఆ నరసింహుడుపై ఎన్నో ఏళ్ల క్రితం ప్రజాకవి కాళోజి రాసిన కవిత వసంత కన్నబిరాన్‌కి స్ఫూర్తినిచ్చిం ది. అదే ఆమెను 'రాజసింహ' న ృత్య రూపకాన్ని రచించేలా చేసింది. నరసిం హుడులోని దుష్టసంహార విశ్వరూపం సమకాలీన సమస్యల పరిష్కార మార్గంగా.. నయా కోణంలో వసంత కన్నబిరాన్ అక్షరీకరించారు. వసంత కన్నబిరాన్ ఇంగ్లీషులో రాసిన ఈ రూపకానికి భరతనాట్యంలో కొరియోగ్రఫీ చేసారు ప్రముఖ న ృత్యకారిణి రాజేశ్వరి సాయినాథ్. 'రాజసింహ' ఆంగ్ల నృత్య రూపకాన్ని నేడు తొలిసారిగా రవీంద్రభారతిలో ప్రదర్శించనున్నారు.

**విముక్తికి స్ఫూర్తి నరసింహుడు....** ఈ బ్యాలెట్‌లో నరసింహుడుని 'విముక్తి'కి ప్రతీకగా చూపారు. మానవ వినాశనానికి కారణమవుతున్న ప్రభుత్వాల పాలన, అవినీతి, పర్యావరణం అసమతుల్యత, అడవులను హరించడం, బహుళజాతి కంపెనీల ప్రవేశం, ప్రక ృతి, భూమి వినాశనమవుతుండడం, దురాశకరపోకడలు లాంటి ఎన్నో సమస్యల నుంచి నేటి సమాజంలోని మానవాళిని రక్షించడానికి మరోసారి ఈ భూమ్మిదకు నరసింహుడు తిరిగి రావాలంటారు రచయిత్రి. వీటివల్ల ప్రజలు బతకలేకపోతున్నారని అందులో ఆమె ఆవేదన వ్యక్తంచేస్తారు. వీటి నుంచి మానవాళిని రక్షించకపోతే రానున్న తరాల భవిష్యత్తు నిలువ నీడ లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తంచేస్తారామె. భూమితల్లిని కాపాడాలంటారు. ప్రక ృతిని పరిరక్షించాలంటారు. అడవులను ఆదుకోవాలంటారు. అత్యాచారాలకు మహిళలు బలవకుండా నరసింహుడు నిలబడాలంటారు. అంతేకాదు ఆదివాసులను ఆదుకోవాలంటా రు. వరదలు, సునామీలు, భూకంపాలు, తుఫానులు, అగ్నిపర్వతాల వినాశనాల్ని నుంచి ప్రజల్ని రక్షించాలంటారు. దానితోపాటు రాబోయే తరాలకు పచ్చని భవిష్యత్తుని అందివ్వాలంటారు. భూగోళాన్ని వినాశనం చేసే శక్తులపై విజ ృభించాలంటారు. అంతేకాదు అడవులలో ఉండే ఆదివాసీలను తరిమికొడుతున్న పరిస్థితి, అది స ృష్టించే తీవ్ర పరిణామాల గురించి కూడా రచయిత్రి ఇందులో చెప్పారు. భూమి వినాశనం అవుతున్న తీరు పట్ల ఆందోళన వ్యక్తంచేస్తూ అధికారం, అథారిటీ , అవినీతి, న్యాయం వంటి అంశాలను ఈ సందర్భంగా లేవనెత్తారు. స్వేచ్ఛలోని వైవిధ్యాన్ని చెపుతూ అధికారాన్ని, నమ్మకాన్ని దుర్వినియోగం చేయని సిసలైన స్వేచ్ఛను ప్రజలు అనుభవించాలంటారామె. నరసింహుడు మానవాళికి అలాంటి ఒక గొప్ప మార్గాన్ని, నమ్మకాన్ని, భవిష్యత్తుపై ఆశను రేకెత్తించే, దారి చూపే శక్తిగా, పాజిటివ్ సింబల్‌గా 'రాజసింహ' న ృత్యరూపకంలో చూపే ప్రయత్నం చేశారు.

**కాళోజి గళం నుంచి ఎన్నో సార్లు విన్నా...** కాళోజి గళం నుంచి ఎన్నో సార్లు విన్న 'నరసింహస్వామి' కవిత్వంను మరిచిపోలేనంటారు వసంత. 1966లో యాదగిరిగుట్టలో నరసింహస్వామి మీద కాళోజి రచించి, చదివిన పద్యంపై రూపకం రాయాలనే ప్రగాఢ వాంఛ గత కొన్నాళ్ల నుంచీ తనను వెన్నాడుతూ వచ్చిందని ఆమె తెలిపారు. ఎనిమిదిమంది కళాకారులతో ఒక గంటపాటు సాగే ఈ న ృత్య రూపకం పూర్తిగా భరతనాట్యంలో కొరియోగ్రఫీ చేశారని తెలిపారు. 'న ృత్యంలోని శాస్త్రీయత 'స్పిరిట్' ఏమాత్రం దెబ్బతినకుండా అభినయం సాగడమే కాకుండా న ృత్యరూపకంలోని రాడికల్ ఆలోచనలకు అనుసంధానమయ్యేలా ప్రదర్శనను 'ఇంటర్‌ప్రెట్' చేయడం, ఆవిష్కరించడమే మా ఉద్దేశం. నాకు ఈ రూపకాన్ని రాయడానికి రెండు మూడు నెలలు పైగా పట్టింది. నాకు న ృత్యం గురించి తెలియదు. దీని న ృత్య సారథి రాజేశ్వరి సాయినాథే' అని చెప్పారు వసంత. గతంలో 'మేనక,' 'అహల్య', 'గాంధారి' వంటి పురాణ స్త్రీపాత్రలకున్న స్టీరియోటైపని బ్రేక్ చేస్తూ ఆ పాత్రలను మెటాఫర్స్‌గా ఉపయోగిస్తూ నృత్యరూపకాలు రాసారు. ఎప్పుడూ కొత్తదనాన్ని అన్వేషించే ఆమెలోని ఈ లక్షణమే 'రాజసింహ' ప్రయోగానికి కూడా పూనుకునేట్టు చేసింది.

# అవగాహనతోనే అందలం!



భారతీయ బాలికల్లో నెలసరి కాలం.. ఇప్పటికీ అనేక అనుమానాలు, అపోహలతోనే గడుస్తున్నది. దాదాపు 88 శాతం టీనేజీ అమ్మాయిలకు రుతుస్రావం గురించి సరైన అవగాహన లేదని ఇటీవలి ఓ సర్వేలో తేలింది. ఫలితంగా వేల సంఖ్యలో ఆడపిల్లలు.. నెలలో వారంపాటు చదువుకు దూరంకావాల్సి వస్తున్నది. ఇది వారి పురోగతికి అడ్డంకిగా మారుతూ.. భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తున్నది. వారి కలలను దూరం చేస్తున్నది.

%చైల్డ్ రైట్స్ అండ్ యూ నివేదిక ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా ప్రతిరోజూ 80 కోట్ల మంది బాలికలు, మహిళలు 'రుతుస్రావం' పొందుతున్నారు. వీరిలో 50కోట్ల మందికి.. నెలసరిపై సరైన అవగాహన ఉండటంలేదు. ఈ సందర్భంగా పరిశుభ్రత పాటించే సౌకర్యాలు కూడా లేవు. చాలామందికి 'రుతుస్రావం' రోజుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కనీస అవగాహన కూడా ఉండటం లేదు. భారత్



విషయానికి వస్తే.. దాదాపు 23 శాతం మంది బాలికలు.. నెలసరి సమయంలో పాఠశాలలకు గైర్హాజరు అవుతున్నారట. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తున్నది. ఈ క్రమంలో కౌమారదశలో ఉన్న బాలికల్లో రుతుస్రావం గురించిన విద్యను అందించాల్సిన అవసరం ఉన్నది. ఈ సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? పరిశుభ్రతను ఎలా పాటించాలి అనే విషయాల గురించి అవగాహన కల్పించాలి. నెలసరి అనేది తమ శరీరానికి అవమానకరమైనది కాదనే విషయం ప్రతి బాలికా తెలుసుకోవాలి. పునరుత్పత్తిలో కీలకంగా ఉంటూ.. తమకు గర్వాన్ని తీసుకొస్తుందనే సంగతిని గుర్తెరగాలి. అప్పుడే.. బాలికలకు సాధికారత, సమానత్వంతోపాటు గౌరవం కూడా దక్కుతుంది. నెలసరి గురించిన సరైన అవగాహన ఉన్నప్పుడే.. పీరియడ్స్ టైమ్‌లోనూ ప్రతి ఆడపిల్లా భయపడకుండా పాఠశాలకు వెళ్తుంది. ఒక విముక్తి మార్గం.. బాలికల్లో రుతుక్రమ ఆరోగ్యంపై అవగాహన లేకపోవడం.. వారిని ప్రతికూల వాతావరణంలోకి తోసేస్తుంది. నెలసరి ఆరోగ్య అక్షరాస్యత.. వారికి ప్రాథమిక సమాచారం కన్నా ఎక్కువ. చాలామందికి ఒకరకమైన విముక్తి మార్గం కూడా! ఇది ఆడపిల్లల ఆరోగ్యానికి భరోసా ఇస్తుంది. రుతుక్రమ ఆరోగ్యంపై అవగాహన కల్పించడం ద్వారా బాలికలు తమ ఆరోగ్యంపట్ల మరింత ఎక్కువ శ్రద్ధ వహిస్తారు. తమ రుతుచక్రాలను సమర్థంగా నిర్వహించడాన్ని అర్థం చేసుకుంటారు. అదే సమయంలో ఏదైనా వైద్య సహాయం అవసరమయ్యే లక్షణాలను గుర్తించి, భవిష్యత్తులో ఎలాంటి సమస్యలూ రాకుండా చికిత్స తీసుకునే అవకాశం ఉంటుంది. ఈ విషయంపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతోపాటు అబ్బాయిలకు కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉన్నది. అప్పుడే 'నెలసరి' అవమానాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో వారుకూడా భాగస్వాములు అవుతారు. చివరిగా.. 'నెలసరి'పై అవగాహన అంటే.. కేవలం సానిటరీ ఉత్పత్తులను అందించడమే కాదు. అమ్మాయిల ఆత్మగౌరవాన్ని కాపాడటం. వారిలో ఆత్మవిశ్వాసాన్ని రగిలించడం. బాలికలు ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించడానికి.. ఒక తరాన్ని ప్రేరేపించడం.

## పైల్స్ సమస్యను తగ్గించే చిట్కా..!

పైల్స్... ఈ సమస్య ఎవరికైనా వచ్చిందంటే చాలు. అప్పుడు కలిగే బాధను మాటల్లో చెప్పలేం. కాలక ృత్యాలు తీర్చుకుంటానికి వెళ్లినప్పుడల్లా టాయిలెట్‌లో నరక యాతన అనుభవించాల్సిందే. ఆ తరువాత కూడా మంట, నొప్పితో సతమతం అవ్వాల్సిందే. అయితే పైల్స్ అనేవి రావడానికి ఎన్నో కారణాలు ఉంటాయి. మలబద్ధకం, థైరాయిడ్, డయాబెటిస్, మాంసం, ఫాస్ట్‌ఫుడ్ ఎక్కువగా తినడం, ఎక్కువగా కూర్చుని ఉండడం.. వంటివి దాని వెనుక ఉన్న కొన్ని కారణాలు. ఈ క్రమంలో ఏ కారణం వల్ల పైల్స్ సమస్య వచ్చినా అది ఓ పట్టాన తగ్గదు. అయితే కింద ఇచ్చిన కొన్ని చిట్కాలు పాటిస్తే దాంతో పైల్స్ సమస్య నుంచి విముక్తి పొందవచ్చు. మరి ఆ చిట్కాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందామా..!

1. ఒక పాత్రలో కొద్దిగా నీటిని తీసుకుని అందులో కొన్ని బిర్యానీ ఆకులు (బే లీవ్స్), మూడు వెల్లుల్లి రెబ్బలు వేయాలి. అనంతరం ఆ నీటిని 10 నిమిషాల పాటు బాగా మరిగించాలి. మిశ్రమం మరిగాక దాన్ని చల్లార్చి సమస్య ఉన్న ప్రదేశంలో రాయాలి. ఇలా రోజుకు 3 సార్లు చేస్తుంటే పైల్స్ బాధించవు.

2. చమోమిల్ (తెల్ల చామంతి) పూవును తీసుకుని దాన్ని నీటిలో వేసి డికాక్షన్ కాయాలి. ఆ డికాక్షన్‌ను చల్లార్చి సమస్య ఉన్న ప్రదేశంలో రాస్తే ఫలితం ఉంటుంది.

3. చిన్న గ్లాస్‌లో కొద్దిగా యాపిల్ సైడర్ వెనిగర్ తీసుకుని అందులో కొన్ని కాటన్ బాల్స్ వేసి నానబెట్టాలి. కొద్ది సేపు ఆగాక వాటిని తీసి సమస్య ఉన్న ప్రదేశంలో రాస్తే పైల్స్ నుంచి ఉపశమనం లభిస్తుంది.

4. కలబంద (అలోవెరా) ఆకులను తీసుకుని వాటిని మధ్యలోకి చీల్చి వాటి నుంచి గుజ్జును సేకరించాలి. దాన్ని పైల్స్‌పై అప్లై చేస్తే సమస్య తగ్గుముఖం పడుతుంది.

5. ఒక నిమ్మకాయను పూర్తిగా పిండి అందులో కొద్దిగా అల్లం రసం, తేనె కలిపి ఆ మిశ్రమాన్ని పైల్స్‌పై రాయాలి. దీంతో వాటి నుంచి వెంటనే ఉపశమనం లబిస్తుంది.

6. కొద్దిగా ఆలివ్ ఆయిల్‌ను ఒక గిన్నెలో తీసుకుని అందులో కాటన్ బాల్స్ ముంచి సమస్య ఉన్న ప్రదేశంలో రాయాలి. దీంతో పైల్స్ బాధ నుంచి ఉపశమనం కలుగుతుంది. ఆలివ్ ఆయిల్‌లో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఎక్కువగా ఉన్నందున ఇది పైల్స్‌కు తక్షణ ఉపశమనంగా పనిచేస్తుంది.

7. టీ ట్రీ ఆయిల్ ను ఆముదం లేదా బాదం నూనెతో కలిపి ఆ మిశ్రమాన్ని పైల్స్‌పై రాస్తూ ఉండాలి. దీంతో కొద్ది రోజుల్లోనే పైల్స్ తగ్గిపోతాయి.

# చురుకుదనానికి చిట్కా



ఒక్కోసారి ఏం చేసినా విసుగ్గా అనిపిస్తుంది. ఏ పనీ ఎంతకీ ముందుకు కదలదు. దీనికి కారణం ఒత్తిడే కావొచ్చు. దాన్ని అదుపులో ఉంచుకోవాలంటే ముందు మన జీవనశైలిలో మార్పులు చేసుకోవాలి. అవెలాంటివంటే...

– మెదడు చురుగ్గా, ప్రశాంతంగా ఉండాలంటే ఒత్తిడిగా ఉన్నప్పుడు ఓ పావుగంటైనా సరే! ఒంటరిగా కూర్చోవాలి. చక్కని ఆలోచనలు వస్తాయట. ఆ సందర్భంలోనే కాదు...రోజూ ఓ అరగంట సమయాన్ని ధ్యానం కోసం కేటాయించి చూడండి. మీతో మీరు మాట్లాడుకోండి. మానసికంగా ద ృఢంగా ఉండగలుగుతారు. పనిలో చురుగ్గానూ ఉంటారు.

– ఆలస్యంగా నిద్రలేవడం, హడావుడిగా వంటింట్లోకి పరుగులు తీయడం మనలో చాలామందికి అలవాటే. దీనివల్ల మెదడూ, శరీరం యాంత్రికంగా పనిచేయడానికి అలవాటు పడిపోతాయి. అందుకే మీరు మీ పని మొదలుపెట్టడానికి కనీసం గంట ముందైనా నిద్రలేవండి. చిన్నచిన్న స్ట్రెచింగ్ వ్యాయామాలు, నడక, జాగింగ్, యోగా వంటివేవైనాసరే కాసేపైనా చేయాలి. ఇవి మెదడునీ, శరీరాన్ని సమన్వయం చేస్తాయి. అలాగే గ్రీన్ టీ అలవాటు చేసుకుంటే ఒత్తిడి దరిచేరదు. శరీరం ఉత్సాహంగా ఉంటుంది.

## నిమ్మరసంతో నిగనిగ



ఎక్కువ సేపు బయట తిరిగినప్పుడు ఎండ ప్రభావం వల్ల ముఖం, చేతులూ, పాదాలు నల్లగా మారతాయి. ఇంట్లో ఉండే పదార్థాలతోనే ఆ నలుపు ఎలా వదిలించుకోవాలోచూద్దాం.

–రెండుమూడు చెంచాల పెరుగులో కొద్దిగా పసుపు కలపాలి. ఐదు నిమిషాలయ్యాక ఈ మిశ్రమాన్ని చేతులకు రాసి మర్దన చేయాలి. ఇది పూర్తిగా ఆరాక కడిగేసుకోవాలి. ఇలా క్రమం తప్పకుండా కనీసం రెండు వారాలు రాసుకొని చూడండి. నలుపు తగ్గుతుంది.

– ఒక పెద్ద పాత్రలో గోరువెచ్చని నీళ్లు తీసుకుని అందులో రెండు నిమ్మకాయల రసం కలపాలి. అందులో ఓ అరగంటపాటు పాదాలు ఉంచాలి. నలుపు సమస్య ఎక్కువగా ఉందనుకుంటే నిమ్మరసాన్ని నీళ్లలో కలపకుండా నేరుగా పాదాలకే రాసుకోవచ్చు. ముఖ్యంగా మోచేతి నలుపు తగ్గించడానికి ఈ చిట్కా పనిచేస్తుంది.

– రెండు చెంచాల కీరా రసంలో, ఒక చెంచా నిమ్మరసం, చిటికెడు పసుపు కలపాలి. దీన్ని చేతులకు పట్టించి, ఆరిపోయాక కడిగేయాలి. దీనికి బదులుగా సమస్య ఉన్న ప్రాంతంలో తాజా కీరదోస ముక్కల్ని కూడా రాసి చూసుకోవచ్చు.

– ముఖం నల్లగా మారితే సెనగపిండి పూత ప్రయత్నించి చూడొచ్చు. రెండు పెద్ద చెంచాల సెనగపిండిలో చిటికెడు పసుపూ, ఒక చెంచా పాలు కలపాలి. చల్లదనం కోసం కొన్ని గులాబీనీళ్లు కూడా వాడొచ్చు. ఈ మిశ్రమాన్ని ముఖానికి పూతలా వేసుకుని పూర్తిగా ఆరిపోయాక చల్లటి నీళ్లతో కడిగేసుకుంటే చాలు..శరీరం చురుగ్గా పనిచేయాలన్నా, మెదడు సరిగ్గా ఆలోచించాలన్నా కూడా అవసరమైన శక్తి ఆహారం ద్వారా అందాలి. ముందు అల్పాహారం ఎట్టిపరిస్థితుల్లోనూ మానేయకూడదు. గ్లైసమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండే ఆహార పదార్థాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. అంటే ఎక్కువ మొత్తంలో పీచు, సమపాళ్లలో కొవ్వు, మాంసక ృత్తులు ఉండేలా చూసుకోవాలి. ఇందుకోసం ఆకుకూరలూ, కూరగాయలూ, చేపలూ, పాలూ, పెరుగూ, పప్పుధాన్యాలు వంటివాటికి ప్రాధాన్యం ఇవ్వాలి. అవసరమైన పోషకాలను శరీరానికి అందిస్తాయి. మానసిక శారీరక ఆరోగ్యానికి కారణం అవుతాయి. రాత్రిపూట తినే ఆహారం తేలికగా, స్వల్పంగా ఉండేలా చూసుకుంటే నిద్రలేమి బాధించదు. ఈ జాగ్రత్తలూ మిమ్మల్ని ఉత్సాహంగా ఉంచుతాయి.

## మెంతి కూరతో కలిగే లాభాలివే..!



మెంతి ఆకులను అనేక మంది కూరగా చేసుకుని తింటారు. కొందరు పలు వంటకాల్లో దీన్ని వేస్తారు. అయితే ఎలా వండుకుని తిన్నా మెంతి ఆకుల వల్ల మనకు అనేక అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయి. పలు అనారోగ్య సమస్యలు నయమవుతాయి. శరీరానికి కావల్సిన పోషకాలు కూడా అందుతాయి. ఈ క్రమంలోనే మెంతి ఆకు వల్ల మనకు ఎలాంటి లాభాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.

. లివర్ సమస్యలను తొలగించడంలో మెంతికూర బాగా పనిచేస్తుంది. లివర్‌ను ఇది శుభ్రం చేస్తుంది. గ్యాస్, పేగుల్లో ఏర్పడే సమస్యలు తొలగిపోతాయి. డయేరియాకు చక్కని మందుగా పనిచేస్తుంది. శ్వాసకోశ సమస్యలు మాయమవుతాయి.

మెంతికూర ఆకులు రక్తంలోని లిపిడ్ లెవల్స్‌పై మెరుగైన ప్రభావం చూపుతాయి. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సమర్థవంతంగా పనిచేస్తాయి. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. మెంతి ఆకులను కొంత నీటిలో రాత్రంతా నానబెట్టి ఉదయాన్నే ఆ నీటిని వడకట్టి తాగితే చక్కని ఫలితం ఉంటుంది.

యాంటీ డయాబెటిక్ గుణాలను మెంతి కూర కలిగి ఉంది. రక్తంలోని చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది. టైప్ 2 డయాబెటిస్‌ను నయం చేయడంలో బాగా పనిచేస్తుంది.

మెంతికూరలోని ఔషధ కారకాలు రక్తం గడ్డకట్టకుండా చూస్తాయి. హార్ట్ అటాక్, ఇతర గుండె సంబంధ వ్యాధులు రాకుండా అడ్డుకుంటాయి. అద్భుతమైన యాంటీ ఆక్సిడెంట్లు మెంతి కూరలో ఉన్నాయి. ఇవి శరీర కణజాలాన్ని రక్షిస్తాయి.

చర్మాన్ని ప్రకాశవంతంగా చేయడంలో మెంతి కూర బాగా ఉపయోగపడుతుంది. ప్రధానంగా ముఖంపై ఏర్పడే మచ్చలు తొలగిపోతాయి. మెంతి ఆకులను పేస్ట్‌గా చేసి జుట్టు కుదుళ్లకు పట్టించి కొంత సేపటి తరువాత తలస్నానం చేస్తే జుట్టు ఆరోగ్యవంతంగా మారుతుంది. తరచూ ఇలా చేయడం వల్ల వెంట్రుకలు గట్టిపడి ప్రకాశవంతంగా తయారవుతాయి.




## అంబుజాలోకి సంఘీ, పెన్నా

**న్యూఢిల్లీ-నవభూమి:**అదానీ గ్రూప్‌నకు చెందిన అంబుజా సిమెంట్స్‌లో సంఘీ ఇండస్ట్రీస్, పెన్నా సిమెంట్ విలీనం కానున్నాయి. గత ఏడాది డిసెంబర్‌లో సంఘీ, ఈ ఏడాది ఆగస్టులో పెన్నాలను గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ గ్రూప్ సొంతం చేసుకొన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే సిమెంట్ తయారీ కార్యకలాపాలను ఒక్కచోటికి చేర్చాలని గ్రూప్ భావిస్తున్నది. ఇందులో భాగంగానే ఈ మూడు సిమెంట్ తయారీ సంస్థలను కలిపేయాలన్న నిర్ణయానికి వచ్చింది. షేర్‌హోల్డర్లు, రెగ్యులేటర్ల అనుమతుల దృష్ట్యా 9 నుంచి 12 నెలల్లో ఈ విలీన ప్రక్రియ పూర్తికాగలదన్న ఆశాభావాన్ని అదానీ వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి. విలీనం ఇలా..ప్రస్తుతం అంబుజా సిమెంట్స్‌కు సౌరాష్ట్ర కేంద్రంగా నడుస్తున్న సంఘీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఎస్ఐఎల్), ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పెన్నా సిమెంట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (పీసీఐఎల్)లు అనుబంధ సంస్థలుగా ఉన్నాయి. దీంతో వీటిని తమలో విలీనం చేసుకునేందుకు వేర్వేరు పథకాలను ప్రకటించనున్నామని అంబుజా వర్గాలు చెప్తున్నాయి. తాజాగా జరిగిన సమావేశంలో అంబుజా సిమెంట్ బోర్డు కూడా ఈ స్కీములకు ఆమోదం తెలివింది. కాగా, సంఘీ పెయిడ్-అప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్‌లో అంబుజాకు 58.08 శాతం వాటా ఉన్నది. దీని ప్రకారం అర్హులైన సంఘీ షేర్‌హోల్డర్లకు రూ.10 ముఖ విలువ కలిగిన ప్రతీ 100 ఎస్ఐఎల్ ఈక్విటీ షేర్లకుగాను.. రూ.2 ముఖ విలువ కలిగిన 12 ఈక్విటీ షేర్లను అంబుజా జారీ చేయనున్నది. అలాగే పెన్నా ఈక్విటీ షేర్‌హోల్డర్లకు రూ.10 ముఖ విలువ కలిగిన ప్రతీ ఫుల్లీ పెయిడ్-అప్ ఈక్విటీ షేర్‌కు రూ.321.50 చొప్పున అంబుజా చెల్లించనున్నది.

## స్కోడా కార్లు ప్రియం




**ముంబై-నవభూమి:**స్కోడా కూడా వాహన ధరలను 3 శాతం వరకు పెంచుతున్నట్లు ప్రకటించింది. ఉత్పత్తి వ్యయంతోపాటు నిర్వహణ ఖర్చులు పెరగడం వల్లనే ధరలు పెంచాల్సి వచ్చిందని, ఈ నూతన ధరలు జనవరి 1 నుంచి అమలులోకి రానున్నట్లు పేర్కొంది. ఇటీవల మార్కెట్లోకి విడుదల చేసిన కైలాక్ మాడల్ ఈ పెంపు నుంచి మినహాయింపునిచ్చింది. దీంతో కుషక్, స్లావియా, సూపర్బ్, కొడిక్యూ మాడళ్లు మరింత ప్రియంకానున్నాయి. అలాగే జీప్, సిట్రోయిన్ మాడళ్ల ధరలను కూడా 2 శాతం పెంచుతున్నట్లు స్టెల్లాంటిస్ పేర్కొంది.

# పసిడి కొనుగోలుదారులకు బిగ్ రిలీఫ్..!



**న్యూఢిల్లీ-నవభూమి:**పసిడి ధరలు కొనుగోలుదారులకు ఊరటనిచ్చాయి. దేశవ్యాప్తంగా బంగారం ధరలు స్వల్పంగా తగ్గుముఖం పట్టగా.. వెండి ధర స్వల్పంగా పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధర నిలకడగా కొనసాగుతున్నది. ఈ క్రమంలో దేశీయ మార్కెట్‌లో పుత్తడి ధర పతనమైంది. దేశ రాజధాని ఢిల్లీలో పది గ్రాముల బంగారంపై రూ.200 తగ్గి తులానికి రూ.79,100కి చేరిందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది. గత మూడురోజులుగా తగ్గుతూ వచ్చిన బంగారం బుధవారం రూ.500 పెరిగి.. కిలో ధర రూ.92వేలకు ఎగిసింది. ప్రస్తుతం బంగారం విషయంలో పెట్టుబడిదారులు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. %యూఎస్ ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లపై నిర్ణయాన్ని ప్రకటించనున్నది. అయితే, ఈ సారి వడ్డీ రేట్లలో కోత విధించే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ క్రమంలో పెట్టుబడిదారులు బంగారంపై పెట్టుబడుల విషయంలో అప్రమత్తం వ్యవహరిస్తున్నారు. ఎంసీఎక్స్‌లో గోల్డ్ రేటు రూ.74 పెరిగి.. పది గ్రాముల ధర రూ.76,945కి చేరుకుంది. ఫెడ్ రిజర్వ్ నిర్ణయంపై బంగారం ధరలపై ప్రభావం చూపే అవకాశం ఉందని పలువురు మార్కెట్ నిపుణులు పేర్కొన్నారు. ఇక వెండి ధర ఎంసీఎక్స్‌లో కిలోకు రూ.90,830కి చేరింది. ఆసియా ట్రేడింగ్ సెషన్‌లో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్ 0.08శాతం పెరిగి ఔన్స్‌కు 2,664.10 డాలర్లకు చేరుకుంది. యూఎస్ రిటైల్ సేల్స్ ఊహించినదాని కంటే మెరుగ్గా ఉన్న నేపథ్యంలో బంగారం ధరలు తగ్గాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ అనలిస్ట్ (కమోడిటీస్) సౌమిల్ గాంధీ పేర్కొన్నారు. గ్లోబల్ మార్కెట్‌లో వెండి ఔన్స్‌కు 30.92 డాలర్ల వద్ద స్థిరంగా ఉన్నది. ఇక దేశంలోని వివిధ నగరాల్లో బంగారం ధరలను పరిశీలిస్తే.. ముంబయిలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.71,350 ఉండగా.. 24 క్యారెట్ల పసిడి ధర రూ.77,840 పలుకుతున్నది. చెన్నైలో 22 క్యారెట్స్ గోల్డ్ రూ.71,350 ఉండగా.. 24 క్యారెట్ల స్వర్ణం రూ.77,840 వద్ద కొనసాగుతున్నది. హైదరాబాద్‌లో 22 క్యారెట్స్ గోల్డ్ రూ.71,350 ఉండగా.. 24 క్యారెట్ల పసిడి రూ.77,840 పలుకుతున్నది.

## టాప్ మేనేజ్మెంట్ పేరిట డీప్ ఫేక్ వీడియోలు.. నమ్మొద్దని కస్టమర్లకు ఎస్బీఐ హెచ్చరికలు..!

**ముంబై-నవభూమి:**బ్యాంకు మేనేజ్‌మెంట్‌కు చెందిన వ్యక్తులవి అంటూ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న డీప్ ఫేక్ వీడియోలను నమ్మొద్దని ఎస్బీఐ కస్టమర్లను హెచ్చరించింది. ఆయా వీడియోల్లో పేర్కొన్న పథకాలతో బ్యాంకుకు గానీ, బ్యాంకు అధికారులకు గానీ ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేసింది. ఫలానా పథకంలో పెట్టుబడి పెట్టాలంటూ సదరు వీడియోలో సలహాలు ఇస్తున్నారని, ఇటువంటి అసాధారణ, అవాస్తవమైన రాబడి ఇచ్చే హామీలను ఎస్బీఐ చేయబోనది పేర్కొంది. కనుక ఇటువంటి మోసపూరిత వీడియోల భారీన పడకుండా అప్రమత్తంగా ఉండాలంటూ 'ఎక్స్ (మాజీ ట్విట్టర్)' వేదికగా ఎస్బీఐ పోస్ట్ పెట్టింది. భారీ రిటర్నులు లభిస్తాయంటూ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా టాప్ మేనేజ్‌మెంట్ చెబుతున్నట్లు రూపొందించిన వీడియోలు సోషల్ మీడియా వేదికలపై హల్ చల్ చేస్తున్నాయి. దీనిపై స్పందించిన ఎస్బీఐ.. ఇవన్నీ నకిలీ వీడియోలని స్పష్టం చేస్తూ ఎక్స్ వేదికగా ప్రజలను అప్రమత్తం చేసింది.
ఈ చిన్నారి పొదుపును చూస్తే షాక్ అవుతారు..

## మూడోరోజు స్టాక్ మార్కెట్ల పతనం.. 502.25 పాయింట్లు దిగజారిన సెన్సెక్స్..!



**న్యూఢిల్లీ-నవభూమి:**దేశీయ స్టాక్ మార్కెట్ల పతనం కొనసాగుతున్నది. యూఎస్ ఫెడ్ రిజర్వ్ త్వరలోనే వడ్డీ రేట్లపై నిర్ణయం ప్రకటించనున్నది. ఈ సారి వడ్డీ రేట్లలో కోత విధించవచ్చన్న ఊహాగానాలున్నాయి. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను ఉపసంహరించుకుంటున్నారు. అదే సమయంలో రూపాయి పతనం కొనసాగుతున్నది. ఈ నేపథ్యంలో మార్కెట్‌లో మదుపరులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. మదుపరులు లాభాల స్వీకరణకు దిగుతుం డడంతో మార్కెట్లన్నీ కుదేలవుతు న్నాయి. బుధవారం వరుసగా మూడో రోజు మార్కెట్లు నష్టపోయాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 80,666.26 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటికే సెన్సెక్స్ నష్టాల్లోకి జారుకున్నది. ఇంట్రాడేలో 80,868.02 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. 80,050.07 పాయింట్ల కనిష్ఠానికి చేరు ఒకుంది. చివరకు 502.25 పాయింట్ల నష్టంతో 80,182.20 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 137.15 పాయింట్లు పతనమై.. 24,198.85 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,379 షేర్లు పురోగమించాయి. మరో 2,456 షేర్లు పతనం కాగా.. మరో 92 షేర్లు మారలేదు. ఇక సెక్టోరల్ ఫ్రంట్‌లో ఫార్మా ఒకశాతం పెరిగింది. ఆటో, ఎనర్జీ, పీఎస్‌యూ బ్యాంక్, మెటల్, మీడియా, రియాల్టీ 0.5 శాతం నుంచి 2 శాతం వరకు దిగజారాయి. నిఫ్టీలో ట్రెంట్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, సిప్లా, విప్రో, బజాజ్ ఆటో లాభాల్లో సాగగా.. టాటా మోటార్స్, భారత్ ఎలక్ట్రానిక్స్, పవర్ గ్రిడ్ కార్ప్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎన్‌టీపీసీ నష్టపోయాయి. బీఎస్ఈలో మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు 0.5 శాతం చొప్పున తగ్గాయి.

## రూ. 10 వేల పొదుపుతో రూ. 7 కోట్ల సంపాదన.. ఎలాగో తెలుసా..




**న్యూఢిల్లీ-నవభూమి:**ఓ వ్యక్తి సాధారణ మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చాడు. ఆ క్రమంలో నెల జీతం నుంచి బిల్లులు చెల్లించడం, ఇంటి పనులను చూసుకుంటూ ఉండేవాడు. కానీ ఆ వ్యక్తి ఓసారి ఎక్కువ డబ్బు సంపాదించాలనే కోరికతో ఉన్నాడు. ఇలాగే అనేక రోజులు గడిచాయి. ఆ క్రమంలోనే ఆ వ్యక్తి ఓ పెద్ద ప్రణాళికను సిద్ధం చేసుకునే ప్రయత్నం చేస్తూ, తన ఆర్థిక భవిష్యత్తును సురక్షితంగా ఉంచుకోవాలని నిర్ణయించుకున్నాడు.
నెలకు కొంత మొత్తంలో..అందుకోసం తన మిత్రుడి ద్వారా సిప్ గురించి తెలుసుకున్నాడు. దీంతోపాటు ఇతర పెట్టుబడుల మధ్య దీన్ని పోల్చి చూశాడు. సిప్ విధానంలో ఎక్కువ రాబడులు వస్తున్నాయని గమనించి దీనిలో క్రమంగా పెట్టుబడులు చేయాలని భావించాడు. ఆ క్రమంలో తన ఖర్చుల పోయిన తర్వాత నెలకు రూ. 10,000 మాత్రమే పెట్టుబడిగా పెట్టాలనుకున్నాడు. మొదట్లో పెద్ద లాభాలు కనబడలేదు. కానీ అదే క్రమంగా సంవత్సరాలు గడిచే కొద్దీ, అతని పెట్టుబడులు నెమ్మదిగా పెరుగుతూ వెళ్లాయి.
మొత్తం పెట్టుబడి ఏంతంటే..ఆ విధంగా ప్రతి నెలలో రూ. 10,000 చొప్పున ఆ వ్యక్తి సిప్‌లో పెట్టుబడులు పెడుతూ 30 సంవత్సరాలు సేవ్ చేశాడు. దీంతో పెరిగిన మార్కెట్ ఆధారంగా 15% సగటు వార్షిక రాబడితో తన పెట్టుబడులు భారీగా పెరిగాయి. మొత్తం 30 సంవత్సరాల తర్వాత ఆయన ఖాతాలో దాదాపు రూ. 7,00,98,206 కోట్లు వచ్చాయి. ఆ క్రమంలో ఆయన చేసిన పెట్టుబడులు మొత్తం రూ. 36,00,000 లక్షలు కాగా, ఆదనంగా వచ్చిన మొత్తం మాత్రం 6,64,98,206 కోట్ల రూపాయలు. ఈ క్రమంలో కేవలం లక్షల రూపాయలు సేవ్ చేస్తే కొన్నేళ్లలోనే కోట్ల రూపాయలు సంపాదించవచ్చని నిపుణులు చెబుతున్నారు.
మీ పిల్లల పెళ్లి లేదా..కాబట్టి ఉద్యోగం చేసే సమయంలో చిన్న వయస్సు నుంచే సేవింగ్స్ చేయడం ప్రారంభిస్తే దీర్ఘకాలంలో మంచి రాబడులను పొందవచ్చని అంటున్నారు. సహనంతో పెట్టుబడులు పెడితే అద్భుత ఫలితాలు రావడంతోపాటు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సంపాదించుకోవచ్చని తెలిపారు ఆర్థిక నిపుణులు. దీర్ఘకాలంలో మంచి డబ్బు సంపాదించడానికి అనేక పెట్టుబడి మార్గాలు అందుబాటులో ఉన్నాయి.వాటిలో మ్యూచువల్ ఫండ్ కూడా ఒకటి. దీనిలో దీర్ఘకాలంలో పెద్ద కార్పస్‌ను నిర్మించడంలో మ్యూచువల్ ఫండ్ %వాక్రూ% చాలా సహాయకారిగా ఉంటుంది. దీనిని మీరు మీ పిల్లల చదువులు లేదా మీ పిల్లల పెళ్లి వంటి అనేక ఇతర కార్యక్రమాల కోసం ఉపయోగించుకోవచ్చు. మీ అవసరాలన్నింటినీ తీర్చడంలో మ్యూచువల్ ఫండ్ కీలక పాత్ర పోషిస్తుంది.

# మార్కెట్లకు ఫెడ్ గుబులు



**న్యూఢిల్లీ-నవభూమి:**దేశీయ స్టాక్ మార్కెట్లు మళ్లీ వరుస నష్టాల్లోకి జారుకున్నాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ద్రవ్యసమీక్ష నేపథ్యంలో మదుపరులు ఆచితూచి స్పందిస్తున్నారు. అయితే మెజారిటీ ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణ వైపే మొగ్గు చూపుతున్నారు. దీంతో మంగళవారం సూచీలకు భారీ నష్టాలు తప్పలేదు. బాంబే స్టాక్ ఎక్సేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,064.12 పాయింట్లు లేదా 1.30 శాతం క్షీణించి 81వేల మార్కుకు దిగువన 80,684.45 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలోనైతే 1,136.37 పాయింట్లు పతనమైంది. ఇక నేషనల్ స్టాక్ ఎక్సేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 332.25 పాయింట్లు లేదా 1.35 శాతం పడిపోయి 24,336 వద్ద నిలిచింది. సోమవారం కూడా సెన్సెక్స్ 384.55 పాయింట్లు, నిఫ్టీ 100.05 పాయింట్లు దిగజారిన విషయం తెలిసిందే. ఊగిసలాటలో..
క్రయవిక్రయాల నడుమ మదుపరులు ఊగిసలాటకు లోనయ్యారు. దీని వెనుకున్న కారణాలను విశ్లేషిస్తే.. అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ జపాన్, బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్‌లు ద్రవ్యసమీక్షలు చేసి వడ్డీరేట్లపై నిర్ణయాలను ప్రకటించబోతున్నాయి. దీంతో స్టాక్, బాండ్ మార్కెట్లతోపాటు పెట్టుబడి తీరుతెన్నులు ప్రభావితం కానున్నాయి. గతంలో వడ్డీరేట్లను తగ్గించినప్పటికీ.. ద్రవ్యోల్బణం అదుపే లక్ష్యంగా ఇకపై వడ్డీరేట్లను ఫెడ్ రిజర్వ్ పెంచవచ్చన్న అంచనాలు మదుపరులను భయపెడుతున్నాయి. కాగా, జపాన్, ఇంగ్లాండ్ బ్యాంకులు ఇప్పుడున్న వడ్డీరేట్లనే కొనసాగించే వీలుందంటున్నారు. మరోవైపు భారతీయ క్యాపిటల్ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత మదుపరులు అదేపనిగా పెట్టుబడులను వెనక్కి తీసుకుంటుండటం, అంతర్జాతీయంగా మెజారిటీ స్టాక్ మార్కెట్లు నష్టాల్లోనే కదలాడటం కూడా దెబ్బతీసింది. ఉదయం ఆరంభం నుంచే మార్కెట్లు నష్టాల్లో కదలాడాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫ్‌సీ వంటి ప్రధాన షేర్లు అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి. టెలికం సూచీ అత్యధికంగా 2.18 శాతం పడిపోయింది.

5 లక్షల కోట్లు ఆవిరి

స్టాక్ మార్కెట్ నష్టాలతో ఈ ఒక్కరోజే లక్షల కోట్ల రూపాయల్లో దేశ, విదేశీ మదుపరుల సంపద హరించుకుపోయింది. బీఎస్ఈ నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.4,92,644.06 కోట్లు తగ్గి రూ.4,55, 13,913.24 కోట్లకు క్షీణించింది. రెండు రోజుల్లో సుమారు 6 లక్షల కోట్లు ఆవిరైంది.

నష్టాలకు ప్రధాన కారణాలు

సెంట్రల్ బ్యాంకుల ద్రవ్యసమీక్ష నిర్ణయాలపై భయాలు
లాభాల స్వీకరణలో మదుపరులు
తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు
అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూలతలు
ప్రధాన షేర్లలో అమ్మకాల ఒత్తిడి

## ఈ చిన్నారి పొదుపును చూస్తే షాక్ అవుతారు..



**ముంబై-నవభూమి:**ప్రతి వ్యక్తి తన జీవితంలో ఏదో ఒక విధంగా పొదుపు చేయాలని నిపుణులు చెబుతుంటారు. కొంతమంది తమ ఎఫ్‌డీ ఖాతాలో జమ చేసుకుంటే, మరికొందరు మాత్రం ఇంట్లోనే డబ్బును దాచుకుంటారు. ఆ క్రమంలో పొదుపు చేయాలనే అలవాటును పిల్లలకు కూడా నేర్పుతుంటారు. ఈ నేపథ్యంలో చిన్న చిన్న బాక్సులు లేదా కుండల మాదిరిగా ఉన్న పిగ్గీ బ్యాంకులను ఏర్పాటు చేసుకుని సేవ్ చేస్తుంటారు. ఆ విధంగా ఓ చిన్నారి తనకు ఇచ్చిన డబ్బును తన పిగ్గీ బ్యాంకుల్లో ప్రతిసారి దాచుకుంది. ఆ విధంగా ఏడాదిన్నర సమయంలో చిన్నారి చాలా డబ్బులు దాచుకుంది.

**చిన్న పొదుపు ఎంత ఉందంటే..**

కొన్ని రోజుల తర్వాత ఆ డబ్బు మొత్తం ఎంత అయ్యిందోనని చూసేందుకు ఇటీవల తన తల్లి పిగ్గీ బ్యాంకులను పగులగొట్టి బయటకు చూపించింది. చిన్న చిన్న పొదుపు అంటూ అందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. అది చూసిన నెటిజన్లు షాక్ అవుతున్నారు. మరికొంత మంది మాత్రం వీడియో చూసి చిన్న పొదుపులా అంటూ ఆశ్చర్యపోతున్నారు. వైరల్ అవుతున్న వీడియోలో ఓ మహిళ తన కుమార్తెతో ఇంట్లో కూర్చున్నట్లు కనిపిస్తుంది. ఆమె ముందు మూడు పిగ్గీ బ్యాంకులు కనిపిస్తున్నాయి.
కామెంట్లు..చిన్నారి పొదుపుతో మూడు పిగ్గీ బ్యాంకులను నింపినట్లు ఆ మహిళ తెలిపింది. ఆ క్రమంలో తాము 1.5 ఏళ్లుగా ఆ డబ్బును పొదుపు చేస్తున్నామని మహిళ వెల్లడించింది. ఆ తరువాత ఆమె వాటిని ఒక్కొక్కటిగా పగులగొట్టింది. ఆ క్రమంలో వాటిలో దాచుకున్న నోట్లన్నీ రూ. 500 మాత్రమే ఉండటం విశేషం. అంటే రూ.500 నోట్లను మాత్రమే పిగ్గీ బ్యాంకులో సేవ్ చేశారు. ఆ డబ్బును చూసిన పలువురు అది చిన్న పొదుపు కాదని, పెద్ద పొదుపు అని కామెంట్లు చేస్తున్నారు.
చిన్నారి పొదుపు..మరొక వ్యక్తి వాటిలో రూ. 500 కంటే తక్కువ నోటు ఒక్కటి కూడా లేదన్నారు. ఇక అది చిన్న పొదుపు ఎలా అవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశాడు. మరొక వినియోగదారుడు చిన్నారి పొదుపును ప్రోత్సహించి చాలా మంచిపని చేశారని అంటున్నారు. అంతేకాదు ఆ మొత్తాన్ని దేని కోసం వినియోగిస్తారని ప్రశ్నిస్తున్నారు. ఆ మొత్తం ఎంత వచ్చిందని ఇంకో వ్యక్తి ఆసక్తితో అడిగారు. అయితే ఆ మొత్తం డబ్బు 12.7 లక్షల రూపాయలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## పోకో నుంచి మరో ఎంట్రీ లెవల్ స్మార్ట్ ఫోన్ పోకో ఎం7 ప్రో 5జీ.. ఇవీ డిటెయిల్స్..!




**న్యూఢిల్లీ-నవభూమి:**ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ పోకో తన పోకో ఎం7 ప్రో 5జీ ఫోన్‌ను భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. దీని ధర రూ.13,999 పలుకుతుంది. అత్యంత అందుబాటు ధరలో ఉన్న స్మార్ట్ ఫోన్ ఇదే. 6.67 అంగుళాల ఫుల్ హెచ్డీ౦ డిస్ ప్లే, మీడియాటెక్ డైమెన్సిటీ 7025 అల్ట్రా ఎస్వోసీ, 45వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5110 ఎంఏహెచ్ బ్యాటరీతో వస్తుంది. ఇందులో డ్యుయల్ రేర్ కెమెరా సెటప్ ఉంటుంది. పోకో ఎం7 ప్రో 5జీ ఫోన్ 6 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.13,999, 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.15,999 పలుకుతుంది. ఆలివ్ ట్విలైట్, లావెండర్ ఫ్రాస్ట్, లునార్ డస్ట్ పవర్ బ్లాక్ రంగుల్లో లభిస్తుంది. ఫ్లిప్‌కార్ట్ ద్వారా ఈ నెల 20 నుంచి ఫోన్ల అమ్మకాలు ప్రారంభం అవుతాయి. 2160 హెర్ట్జ్ టచ్ శాంప్లింగ్ రేటు, 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.67-అంగుళాల ఫుల్ హెచ్డీ౦ డిస్ ప్లే కలిగి ఉంటది. కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 5 ప్రొటెక్షన్ స్క్రీనింగ్ ఉంటుంది. 2100 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌తో వస్తోంది. మీడియాటెక్ డైమెన్సిటీ 7025 అల్ట్రా ఎస్వోసీ ప్రాసెసర్‌తో పని చేస్తుంది. ఆండ్రాయిడ్ 14 బేస్డ్ హైపర్ ఓఎస్ ఔటాఫ్ బాక్స్ వర్షన్‌పై పని చేస్తుంది. రెండేండ్ల పాటు ఆండ్రాయిడ్ ఓఎస్ అప్‌డేట్స్, నాలుగేండ్లు సెక్యూరిటీ అప్‌డేట్స్ అందిస్తామని పోకో తెలిపింది. 50-మెగా పిక్సెల్ సోనీ ల్వెతియా ఎల్వైటీ 600 ప్రైమరీ సెన్సర్, 2-మెగా పిక్సెల్ మాక్రో సెన్సర్, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 20-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి. సెక్యూరిటీ కోసం ఇన్-డిస్ ప్లే ఫింగర్ ప్రింట్ స్కానర్, 5జీ, డ్యుయల్ బాండ్ వై-ఫై కనెక్టివిటీ కలిగి ఉంటుంది.

## రూ.10 వాటర్ బాటిల్ రూ.100.. సోషల్ మీడియాలో పోస్ట్ వైరల్



**న్యూఢిల్లీ-నవభూమి:**10 రూపాయల వాటర్ బాటిల్ 100 రూపాయలకు సేల్ చేస్తున్నారని ఓ వినియోగదారుడు ఆగ్రహం వ్యక్తం చేశాడు. అంతేకాదు అందుకు సంబంధించిన బిల్లును సోషల్ మీడియాలో పోస్ట్ చేసి అసహనం వ్యక్తం చేశాడు. ఆ పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫారమ్ ఓ సంగీత కచేరీలో రూ.10 వాటర్ బాటిళ్లను రూ.100కి విక్రయిస్తోందని పల్లబ్ దే అనే వినియోగదారుడు ఈ మేరకు పేర్కొన్నాడు. కచేరీ వేదికలో రూ. 100కి విక్రయించడానికి జొమాటో కు ఎలా అనుమతి వచ్చిందని తెలంగాణ హైకోర్టు న్యాయవాదిని ట్యాగ్ చేస్తూ ఆయన చేసిన పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది.

## కొనసాగుతున్న నష్టాలు.. మూడు రోజుల్లో 600 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ..

**న్యూఢిల్లీ-నవభూమి:**అంతర్జాతీయ మార్కెట్లలో బలహీన సంకేతాలు,బ్యాంకింగ్, ఆటో రంగాల్లో అమ్మకాలు దేశీయ సూచీలకు నెగిటివ్‌గా మారాయి. మళ్లీ విదేశీ మదుపర్లు అమ్మకాలకు దిగడం మరింత ప్రతికూలంగా మారింది. దీంతో నిఫ్టీ మూడు రోజుల్లో ఏకంగా 600 పాయింట్లు దిగజారింది. మంగళవారం వెయ్యి పాయింట్లకు పైగా కోల్పోయిన సెన్సెక్స్ బుధవారం మరో ఐదు వందల పాయింట్లు కోల్పోయింది. ఒక్క ఐటీ మినహా మిగతా రంగాలు నష్టాలను మూటగట్టుకున్నాయి. ఈ రోజు అమెరికా ఫెడరల్ బ్యాంక్ వడ్డీ రేట్ల నిర్ణయాలు వెలువడనున్నాయి
మంగళవారం ముగింపు (80, 684)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత కొద్దిసేపు లాభాల్లోకి దూసుకెళ్లింది. ఆ తర్వాత క్రమంగా నష్టాల్లోకి జారుకుంది.
మధ్యాహ్నం తర్వాత నష్టాలు మరింత పెరిగాయి.

## ప్రత్యక్ష పన్ను వసూళ్లలో రికార్డ్.. ప్రభుత్వానికి రూ. 16 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ-నవభూమి:**ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అంటే డిసెంబర్ 17 వరకు నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు పుంజుకున్నాయి. వార్షిక ప్రాతిపదికన 16.45 శాతం పెరిగి రూ.15.82 లక్షల కోట్లకు పైగా వచ్చాయి. బుధవారం ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాల ప్రకారం ఈ సమాచారం అందింది. ఈ వివరాల ప్రకారం చూస్తే 2024-25లో ఏప్రిల్ నుంచి డిసెంబర్ 17 వరకు మొత్తం ప్రత్యక్ష పన్ను వసూళ్లు రూ.15.82 లక్షల కోట్లు వచ్చాయి. ఈ సమయంలో ముందస్తు పన్ను వసూళ్లలో వార్షికంగా 21 శాతం వృద్ధి నమోదై రూ.7.56 లక్షల కోట్లుగా మారింది.
కార్పొరేట్ పన్ను రూ.7.42 లక్షల కోట్లు దాటింది. అయితే కార్పొరేట్‌యేతర పన్ను (వ్యక్తిగత ఆదాయపు పన్ను) రూ.7.97 లక్షల కోట్లు దాటింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ 1 నుంచి డిసెంబర్ 17 వరకు సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ ట్యాక్స్ రూ.40,114 కోట్లుగా ఉంది. కార్పొరేట్ ట్యాక్స్, పర్సనల్ ఇన్‌కమ్ ట్యాక్స్, ఎస్‌టీటీతో కూడిన స్థూల ప్రత్యక్ష పన్ను వసూళ్లు రూ.19.21 లక్షల కోట్లు దాటాయి. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 20.32 శాతం పెరగడం విశేషం. ఏప్రిల్ 1 నుంచి డిసెంబర్ 17, 2024 మధ్య మొత్తం రూ. 3.39 లక్షల కోట్ల విలువైన రీఫండ్‌లు జారీ చేయబడ్డాయి. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 42.49 శాతం ఎక్కువ. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 17.12.2024 నాటికి ప్రత్యక్ష పన్ను వసూళ్లు, ముందస్తు పన్ను వసూళ్లపై డేటా విడుదల చేశారు.కార్పొరేట్ పన్ను, వ్యక్తిగత ఆదాయపు పన్ను వసూళ్లలో నిరంతర మెరుగుదల కారణంగా ఈ పెరుగుదల జరిగిందని ప్రభుత్వం తెలిపింది. ఈ సేకరణ ఆదాయ లక్ష్యాలను చేరుకోవడమే కాకుండా మూలధన వ్యయం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఆర్థిక వనరులను సమకూరుస్తుందని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు.
నికర ప్రత్యక్ష పన్ను వసూళ్ల పెరుగుదల భారతదేశ ఆర్థిక స్థిరత్వం, బలమైన పన్ను పునాదిని సూచిస్తుంది.



## 2029 నుంచే జమిలి ప్రక్రియ?

**న్యూఢిల్లీ-నవభూమి:** లోక్‌సభలో కేంద్రం మంగళవారం ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లు ఎలాంటి సవరణలూ లేకుండా ఆమోదం పొందితే.. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే విషయంపై న్యాయనిపుణుల మధ్య చర్చ జరుగుతోంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 82కు చేర్చిన సవరణలో.. సార్వత్రిక ఎన్నికల తర్వాత లోక్‌సభ మొదటి సిటింగ్ జరిగే రోజు రాష్ట్రపతి నోటిఫికేషన్ జారీ చేస్తారని, ఆ నోటిఫికేషన్ తేదీని సభ నియామక తేదీగా నిర్ణయిస్తారని పేర్కొనడం గమనార్హం. దీంతో 2029లో జరిగే సార్వత్రిక ఎన్నికల తర్వాతే జమిలి ఎన్నికల ప్రక్రియ ప్రారంభమవుతుందని న్యాయనిపుణులు భావిస్తున్నారు. నియామక తేదీ నుంచి ఐదు సంవత్సరాల పాటే లోక్‌సభ పదవీకాలం ఉంటుంది.నియామక తేదీ తర్వాత ఏర్పడే అసెంబ్లీల పదవీకాలం కూడా లోక్‌సభ పూర్తి పదవీకాలంతో పాటు ముగుస్తుందని తెలిపింది. అలాగే.. ఒక శాసనసభ పదవీకాలం రద్దయితే మిగిలిన కాలానికే ఎన్నికలు జరుగుతాయని బిల్లు స్పష్టం చేసింది. ఏ అసెంబ్లీకైనా ఎన్నికలు నిర్వహించలేకపోతే ఆ అసెంబ్లీ ఎన్నికలు తర్వాత జరిగినా దాని పదవీ కాలం లోక్‌సభ పదవీకాలానికి అనుగుణంగానే ఉంటుందని బిల్లు పేర్కొంది. కాగా, ఎన్నికల నిర్వహణకు భారీగా ఖర్చు కావడం, అత్యధిక సమయం పట్టడం, దేశంలో అనేక ప్రాంతాలలో ప్రవర్తన నియమావళి అమలు వల్ల అభివృద్ధి దెబ్బతినడం, సాధారణ ప్రజాజీవనానికి విఘాతం కలగడం, ఉద్యోగులను సుదీర్ఘకాలంపాటు ఎన్నికల నిర్వహణకు నియమించాల్సి రావడం వంటి కారణాల వల్ల జమిలి ఎన్నికలు తప్పనిసరిగా భావించినట్లు బిల్లులో వివరించారు.

## 60 ఏళ్లు దాటిన వారందరికీ ఉచిత వైద్యం



**న్యూఢిల్లీ-నవభూమి:**వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఆమ్ ఆద్మీ పార్టీ కీలక ప్రకటన చేసింది. సీనియర్ సిటిజన్లు అందరికీ ఢిల్లీలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో ఉచిత వైద్య చికిత్స అందిస్తామని పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ బుధవారంనాడు తెలిపారు. తమ పార్టీ తిరిగి అధికారంలోకి రాగానే 60 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్లందరికీ 'సంజీవని యోజన' కింద ఉచిత వైద్య చికిత్సలు అందిస్తామని చెప్పారు. "ప్రజల బాగోగులు చూడాల్సిన బాధ్యత మాకు ఉంది. దేశాన్ని ముందుకు తీసుకు వెళ్లడంలో మీరంతా ఎంతో కష్టపడుతున్నారు" అని కేజ్రీవాల్ అన్నారు.'సంజీవిని యోజన' కింద సీనియర్ సిటిజన్లకు ఎంత ఖర్చయినా ఉచిత వైద్యం అందిస్తామని, ఖర్చుకు పరిమితంటూ లేదని కేజ్రీవాల్ చెప్పారు. ఇందుకోసం ఒకటి రెండు రోజుల్లో రిజిస్ట్రేషన్ మొదలవుతుందని చెప్పారు. ఆప్ కార్యక్రమలే స్వయంగా ఇంటింటికి వెళ్లి పేరు రిజిస్టర్ చేస్తారని, అనతంరం ఒక కార్డు ఇస్తారని, దానిని భద్రంగా ఉంచుకోవాలని వివరించారు. ఎన్నికల తర్వాత తాము అధికారంలోకి రాగానే ఈ పథకం అమలు చేస్తామని వాగ్దానం చేశారు. కాగా, వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు గాను 'ప్రిపరేటరీ మీటింగ్'ను భారత ఎన్నికల కమిషన్ ఈవారంలో నిర్వహించనుంది. ఈ సమావేశానంతరం అసెంబ్లీ ఎన్నికల తేదీలను ప్రకటించే అవకాశం ఉంది.

## వామ్మో.. చిరుత ఎంత దర్జాగా తిరుగుతోందో..




**చెన్నై-నవభూమి:**కోయం బత్తూర్ (జిల్లా వాల్పారై ప్రభుత్వ కళాశాల రోడ్డులో చిరుతపులి సంచరించే సీసీ టీవీ దృశ్యాలు విద్యార్థులు, తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. వాల్పారై, చుట్టుపక్కల గ్రామాల్లో కొద్దిరోజులుగా వన్యమృగాల సంచారం అధికమవుతోంది. ఈ నేపథ్యంలో, మంగళవారం తెల్లవారుజామున 5 గంటలకు కళాశాల రోడ్డులో చిరుత సంచరించింది.ఈ సమయంలో ఆ ప్రాంతంలో వాకింగ్‌కు వెళ్లిన కొందరు, చిరుతను చూసి భయాందోళనకు గురై సమీపంలోని దుకాణాలపై ఎక్కి తప్పించుకున్నారు. వారిలో కొందరు చిరుత సంచరించే దృశ్యాలు సెల్‌ఫోన్(లో చిత్రీకరించి సోషల్ మీడియా(లో పోస్ట్ చేశారు. అలాగే, ఆ ప్రాంతంలోని సీసీ కెమెరాల్లో కూడా చిరుత సంచారం దృశ్యాలు నమోదయ్యాయి. ఈ విషయమై అటవీ శాఖ అధికారులు విచారిస్తున్నారు.

## ఊపిరందక ఆరుగురి మృతి.. నలుగురికి తీవ్రగాయాలు



**శ్రీనగర్-నవభూమి:** జమ్ము కాశ్మీర్‌లోని కథువా జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. శివనగర్ ప్రాంతంలో ఓ ఇంట్లో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఈ దుర్ఘటనలో ఆరుగురు మరణించారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు సైతం ఉన్నారని పోలీసులు వెల్లడించారు. బుధవారం తెల్లవారుజామున 2.30 గంటలకు ఇంట్లో నుంచి మంటలు రావడాన్ని గమనించారు. దీంతో వారు వెంటనే స్పందించి.. పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. అనంతరం మంటలను ఆర్పి.. ఆ ఇంట్లోని వారిని కథువాలోని ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రికి తరలించారు. ఆరుగురు మరణించారని వైద్యులు వెల్లడించారు. మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉందని వారు తెలిపారు. అయితే అగ్ని ప్రమాదం కారణంగా.. వీరంతా ఊపిరాడక మరణించారని వారు చెప్పారు. ఇదే విషయం తమ ప్రాథమిక దర్యాప్తులో తేలిందని పోలీసులు వివరించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. నిద్రిస్తున్న సమయంలో ఈ అగ్ని ప్రమాదం చోటు చేసుకొని ఉంటుందని.. దీంతో వారంతా ఊపిరాడక మరణించి ఉంటారని పోలీసులు తెలిపారు. మరో వైపు ఈ ప్రమాదం షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిందా? లేకుంటే ఉద్దేశ పూర్వకంగా జరిగిందా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అందులోభాగంగా ఆ ఇంటిని పోలీసులు పరిశీలించారు.

## కడుపులో కొకైన్ క్యాప్సూల్స్!



**చెన్నై-నవభూమి:** చెన్నై అంతర్జాతీయ విమానాశ్రయంలో రూ.14 కోట్ల విలువైన కొకైన్ మాదకద్రవ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇథియోపియా రాజధాని అడిస్ అబాబా నుంచి ఆదివారం చెన్నైకి చేరుకున్న విమాన ప్రయాణికులను కస్టమ్స్ అధికారులు తనిఖీ చేయగా, కెన్యాకు చెందిన 35 ఏళ్ల మహిళ అనుమానాస్పదంగా నడవడాన్ని గుర్తించారు. ఆమెను ప్రత్యేక గదికి తీసుకువెళ్లి స్కానింగ్ యంత్రంతో పరీక్షించగా, ఆమె కడుపులో క్యాప్సూల్స్ ఉన్నట్టు గుర్తించారు. ఆమెను ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించగా...వైద్యులు ఆమెకు ఎనిమా ఇచ్చి కడుపులో ఉన్న 90 క్యాప్సూల్స్‌ను బయటికి తీశారు. ఆ క్యాప్సూల్స్‌లో కొకైన్ మాదకద్రవ్యాన్ని గుర్తించిన అధికారులు తూకం వేయగా, 1.25 కేజీలు ఉన్నట్టు తేలింది. ఆ మాదక ద్రవ్యం విలువ అంతర్జాతీయ మార్కెట్‌లో రూ.14.2 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు. పోలీసులు ఆమెను అరెస్టు చేసి, విచారణ జరుపుతున్నారు.

# కంప్యూటర్ ఆధారిత పరీక్ష కేంద్రాలు ప్రభుత్వ సంస్థల్లోనే..



**న్యూఢిల్లీ-నవభూమి:** కంప్యూటీ ఆధారిత పరీక్షల(సీబీటీ) విషయంలో కేంద్ర ప్రభుత్వం ఇస్రో మాజీ చీఫ్ ఆర్.రాధాకృష్ణన్ నేతృత్వంలో నియమించిన కమిటీ కీలక సూచనలు చేసింది. ఈ కమిటీ నివేదిక మంగళవారం మీడియాకు విడుదలైంది. సీబీటీ పద్ధతిలో ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్న జాతీయ పరీక్షల సంస్థ(ఎన్‌టీఏ) ఇకపై పకడ్బందీగా వ్యవహరించాలని.. డిజీ-యాత్ర మాదిరిగా 'డిజీ-పరీక్షల వ్యవస్థ'ను ఏర్పాటు చేయాలని కమిటీ సూచించింది. ఇందుకోసం ఎన్‌టీఏలో డైరెక్టర్ల స్థాయిలో ప్రక్షాళన అవసరమని పేర్కొంది. సాంకేతికత, ఉద్పాదకత, ఆపరేషన్స్, సైబర్ భద్రత, నిఘా విభాగాలను ఏర్పాటు చేసి, ఎన్‌టీఏను బలోపేతం చేయాలని స్పష్టం చేసింది. ఇకపై.. సీబీటీలను ప్రైవేటు కేంద్రాల్లో కాకుండా.. ప్రభుత్వ సంస్థల్లోనే నిర్వహించాలని సూచించింది."ఇందుకోసం దేశవ్యాప్తంగా ఉన్న నవోదయ, కేంద్రీయ విద్యాలయాలను వినియోగించుకోవాలి. అక్కడ సీబీటీకి సంబంధించిన వనరులను సమకూర్చాలి. కనీసం 400-500 కేంద్రాలను ప్రభుత్వ సంస్థల్లో ఏర్పాటు చేయాలి. ఇందుకోసం ఏడాది సమయం తీసుకోవచ్చు. దశల వారీగా ఈ పనిని పూర్తిచేయాలి" అని రాధాకృష్ణన్ కమిటీ తన నివేదికలో సిఫారసు చేసింది. అంతేకాదు.. గ్రామీణ ప్రాంతాలకూ సీబీటీని విస్తరించాలని, ప్రవేశ పరీక్షల విషయంలో మారుమూల ప్రాంతాల్లో ఉండే విద్యార్థులకు దూరాభారాన్ని తగ్గించాలని పేర్కొంది. ఇందుకోసం మొబైల్ టెస్టింగ్ కేంద్రాలను(ఎంటీసీ) ఏర్పాటు చేయాలని.. వీటిల్లో 30-50 మంది విద్యార్థులు పరీక్షలు రాసే వనరులను సమకూర్చాలని తెలిపింది. వచ్చే ఏడాది నుంచి కొన్ని తరగతులకు సంబంధించిన ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్య పుస్తకాల ధరలు తగ్గుతాయని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మంగళవారం వెల్లడించారు. ఏటా 5 కోట్ల పాఠ్య పుస్తకాలను ముద్రిస్తున్న ఎన్‌సీఈఆర్‌టీ.. వచ్చే ఏడాది నుంచి ఆ సామర్థ్యాన్ని 15 కోట్లకు పెంచేందుకు కసరత్తు చేస్తున్నట్లు చెప్పారు. దీంతో పాఠ్య పుస్తకాల కొరత తీరుతుందన్నారు. నూతన విద్యా విధానాన్ని అనుసరించి 9-12 తరగతులకు రూపొందించిన పాఠ్య పుస్తకాలు 2026-27 విద్యా సంవత్సరం నుంచి అందుబాటులోకి వస్తాయని చెప్పారు. ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్య పుస్తకాలు అన్ని షెడ్యూల్డ్ భారతీయ భాషల్లో ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. కాగా.. సీబీఎసఈకి అనుబంధంగా ఉండే పాఠశాలల సంఖ్య రెట్టింపు(2014లో 14,974 ఉండగా 2024కల్లా.. 30,415కు చేరుకున్నాయి) అయినట్లు ధర్మేంద్ర ప్రధాన్ వివరించారు.

వచ్చే ఏడాది ఎన్‌టీఏ ప్రక్షాళన

వచ్చే ఏడాది ఎన్‌టీఏను సమూలంగా ప్రక్షాళన చేస్తామని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మంగళవారం ప్రకటించారు. నీట్, యూజీసీ-నెట్‌లలో ప్రశ్నపత్రాల లీకేజీ అనుమానాలు వచ్చిన విషయాన్ని ఆయన ప్రస్తావిస్తూ.. ఇకపై పకడ్బందీగా పరీక్షలు జరుగుతాయని స్పష్టం చేశారు. పేపర్-పెన్/ఓఎంఆర్ కాకుండా.. ప్రవేశ పరీక్షలన్నీ సీబీటీ విధానంలో జరుగుతాయన్నారు. నీట్ విషయంలో ఓఎంఆర్ విధానమా? సీబీటీనా? అనే అంశంపై కేంద్ర ఆరోగ్య శాఖతో సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. ఎన్‌టీఏ ఇకపై ఎలాంటి రిక్రూట్‌మెంట్ పరీక్షలను నిర్వహించదని, కేవలం ప్రవేశ పరీక్షలకే పరిమితమవుతుందని స్పష్టం చేశారు. సీయూఈటీ-యూజీని ఏడాదికి ఒకసారే నిర్వహిస్తారని చెప్పారు. పలు సంస్థల(స్వయం పోర్టల్ వంటి కోర్సులు) కోసం ఎన్‌టీఏ పరీక్షలు నిర్వహించడం వల్ల ఆ సంస్థపై ఎక్కువ భారం పడుతోందన్నారు.

# అంతరిక్షంలో క్రిస్మస్ సందడి... సునీతా విలియమ్స్ లేటేస్ట్ అప్ డేట్ ఇదే!



**న్యూఢిల్లీ-నవభూమి:**అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐ.ఎస్.ఎస్.)లో ఉన్న నాసా వ్యోమగామి సునీతా విలియమ్స్, ఆమె సిబ్బంది అంతరిక్షంలోనే క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడానికి సిద్ధమవుతున్నారు. ఈ సందర్భంగా... శాంటాక్లాస్ టోపీ ధరించి కనిపించారు సునీత. ఈ సమయంలో.. ఆమె తిరుగు ప్రయాణం, అంతకంటే ముందు ఆమె ఆరోగ్య పరిస్థితిపై మరోసారి చర్చ మొదలైంది. అవును... అంతరిక్షంలో క్రిస్మస్ సందడి మొదలైందని అంటున్నారు. తాజాగా నాసా జాన్సన్స్ స్పేస్ సెంటర్ ఎక్స్ వేదిక విడుదల చేసిన పోస్టులో ఈ విషయం వెల్లడింది. ఇదే సమయంలో.. అంతరిక్షంలో ఉన్న ఆస్ట్రోనాట్స్ హాలిడే కస్టమ్స్ ను పునఃసృష్టిస్తారని.. భూమి నుంచి పంపిన తాజా పదార్థాలతో తయారు చేసిన ప్రత్యేక భోజనాన్ని ఆనందిస్తారని అంటున్నారు. ఇదే సమయంలో... ఈ క్రిస్మస్ కు ముందు వ్యోమగాములు వీడియో కాల్ ద్వారా తమ తమ కుటుంబం, స్నేహితులతో కనెక్ట్ అవుతారని కూడా భావిస్తున్నారని అంటున్నారు. కాగా... ఈ ఏడాది జూన్ లో ఎనిమిది రోజుల మిషన్ కోసమని భూమిని విడిచిపెట్టి అంతరిక్షానికి బయలుదేరిన సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ లు ఇప్పటికే సుమరు ఆరు నెలలుగా అక్కడే ఉండిపోయిన సంగతి తెలిసిందే. వారు బయలుదేరివెళ్లిన అంతరిక్ష నౌకలో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వారు అక్కడే చిక్కుకుపోయారు. అన్నీ అనుకూలంగా జరిగితే వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఆమె భూమిపైకి తిరిగి రానున్నారని అంటున్నారు. మరోపక్క గత నెలలో సునీత విలియమ్స్ అంతరిక్షంలో థాంక్స్ గివింగ్ జరుపుకున్నారు. దీనికి సంబంధించిన ఫోటోల్లో ఆమె బరువు తగ్గడం గురించిన పాత పుకార్లకు చెక్ పెట్టినట్లు చెబుతున్నారు. ఇందులో భాగంగా... మిషన్ అపూర్వమైన పొడిగింపు కారణంగా ఆహార కొరత ఉందని, ఆమె ఆరోగ్యం దెబ్బతింటున్నట్లుందని, అందుకే ఆమె బుగ్గలు బోలుగా ఉన్నాయని చెబుతూ దానికి సంబంధించిన ఫోటో నెట్టింట హల్ చల్ చేసింది. ఈ నేపథ్యంలో ఆమె ఆరోగ్యం గురించిన ఆందోళన నెలకొందనే చర్చ మొదలైంది. అయితే... ఆమె ఆ పుకార్లను తోసిపుచ్చారు. %ూశ్రీంశీ =ఝు% - ఆ 20 మందిలో ముగ్గురు కేంద్ర మంత్రులు? అయితే... ఈ మిషన్ వచ్చే ఏడాది ఫిబ్రవరిలో మాత్రమే భూమికి తిరిగి వచ్చే అవకాశం ఉందని ఇటీవల నాసా వెల్లడించగా.. అందులోనూ మార్పులు తప్పదని తెలుస్తోంది. ఇందులో భాగంగా... సునీతా విలియమ్స్, విల్ మోర్ ల తిరుగు ప్రయాణం వచ్చే ఏడాది మార్చి కంటే ముందు ఉండటం కష్టమని.. ముందుగా చెప్పినట్లుగా ఫిబ్రవరి కంటే మరో నెల ఆలస్యమయ్యే అవకాశం ఉందని అంటున్నారు.

## చెన్నైలో ఉగ్రవాది మరణం... అంత్యక్రియల్లో ఏమిటీ జనం?



**న్యూఢిల్లీ-నవభూమి:**ఉగ్రవాద సంస్థ ఎల్-ఉమ్మా వ్యవస్థాపకుడు ఎస్.ఏ.బాషా ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. కోయంబత్తూరు వరుస పేలుళ్ల కేసులో ఫిబ్రవరి 1998 నుంచి జీవిత ఖైదును అనుభవిస్తున్నాడు 84 ఏళ్ల బాషా. ఈ క్రమంలో అనారోగ్య కారణాలతో మద్రాసు హైకోర్టు కొన్ని నెలల క్రితం పెరోల్ పై విడుదల చేసింది. దీంతో.. కొంతకాలంగా తన కుటుంబంతో గడుపుతున్నాడు. ఈ క్రమంలో మంగళవారం మృతి చెందాడు. ఈ సమయంలో బాషా అంత్యక్రియల ఊరేగింపు దక్షిణ ఉక్కడం నుంచి ఉత్తర కోయంబత్తూరులోని ఫ్లవర్ మార్కెట్ వద్ద ఉన్న హైదర్ అలీ టిప్పు సుల్తాన్ సున్నత్ జమాత్ మసీదు వరకూ అంత్యక్రియల కోసం ఊరేగింపుగా తీసుకెళ్లారు! అయితే.. పదుల సంఖ్యలో ప్రజల మరణానికి కారకుడైన బాషా అంతిమయాత్రకు వేలాదిగా ప్రజలు తరలివచ్చారు. అవును... కోయంబత్తూరు వరుస పేలుళ్ల కేసులో జీవితఖైదు అనుభవిస్తున్న బాషా అంత్యక్రియలకు వేలాది జనం తరలివచ్చారు. 58 మందిని చంపి, సుమారు 231 మంది గాయపడటానికి కోయంబత్తురు వరుస పేలుళ్ల సూత్రధారి ఈ తీవ్రవాది అని తెలిసినప్పటికీ డిసెంబర్ 17న కోయంబత్తురులో వేలాది మంది ముస్లింలు అతని అంతిమయాత్రలో పాల్గొనడం చర్చనీయాంశంగా మారింది. దీంతో... ఈ వ్యవహారంపై తమిళనాడు ప్రభుత్వంపైనా విమర్శలు వస్తున్నాయి. ఇందులో భాగంగా.. ఓ ఉగ్రవాది కోసం ఇంత భారీ ఊరేగింపు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఎలా ఇస్తుందంటూ బీజేపీ మండిపడింది. ఈ సందర్భంగా స్పందించిన బీజేపీ ఉపాధ్యక్షుడు నారాయణన్ తిరుపతి ఎక్స్ లో స్పందిస్తూ.. తమిళనాడు సర్కార్ పై విరుచుకుపడ్డారు. తమిళనాడులోని కొంతమంది రాజకీయ నాయకులు ఉగ్రవాది బాషాను సమాజానికి సేవ చేసిన వ్యక్తిగా, అమరవీరుడిగా కీర్తించడం చూసి తాను ఆశ్చర్యపోయాయని.. సుమారు 60 మంది తమిళ ప్రజలను హత్య చేసి, వందలాది మందిని గాయపరిచినందుకు జీవిత ఖైదు అనుభవిస్తున్న దోషి అతడు అని పేర్కొన్నారు. కాగా... కోయంబత్తూరు బాంబు పేలుళ్లకు ప్రధాన సూత్రధారి అయిన అల్-ఉమ్మా వ్యవస్థాపకుడు ఎస్.ఏ. బాషా.. ఆజం ఘోరీ, ఫరూక్ అహ్మద్, సలీం జునైద్ వంటి ఐ.ఎస్.ఐ. ఏజెంట్ల మద్దతుతో తన సంస్థ నెట్ వర్క్ ను విస్తరించి.. దాడులు అమలు చేయడానికి ఉపయోగించాడు. ఇదే సమయంలో... 1993లో చెన్నైలోని ఆర్.ఎస్.ఎస్. కార్యాలయం బాంబు దాడిలోనూ చిక్కుకున్నాడు!

## తీవ్రరూపం దాల్చనున్న అల్పపీడనం.. 6 జిల్లాలకు భారీ వర్ష సూచన



**చెన్నై:-నవభూమి:**ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రస్తుతం పశ్చిమ వాయువ్య దిశగా కదులుతోందని, దీని ప్రభావంతో ఈ నెల 20వతేదీ వరకు చెన్నై సహా 6 జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని ప్రాంతీయ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. రాష్ట్రంలో ఈశాన్య రుతుపవనాలు తీవ్ర రూపం దాల్చడంతో దక్షిణ, డెల్టా జిల్లాల్లో వారం రోజుల నుంచి పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా దక్షిణ జిల్లాల్లో కురుస్తున్న వర్షాలకు వాగులు, చెరువులు, ఆనకట్టలు పూర్తిస్థాయిలో నిండాయి.దీంతో కోతకు సిద్ధంగా ఉన్న వరి, అరుతడి పంటలు నీటి పాలైనాయి. ఈ నేపథ్యంలో సోమవారం ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారి దక్షిణ బంగాళాఖాతం మధ్య తీరంలో కేంద్రీకృతమైందని, ఇది గురువారానికి శ్రీలంక, తమిళనాడు తీరాలకు చేరే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉండగా మంగళవారం ఉదయం 5 గంటలకు ఏర్పడిన అల్పపీడనం సముద్ర మట్టం నుంచి 5.8 కిలోమీటర్ల దూరం వరకు విస్తరించిందని,రానున్న మూడు రోజుల్లో ఈ అల్పపీడనం మరింత బలపడే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. తాజాగా ఏర్పడిన ఈ అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో చెన్నై, తిరువళ్లూరు, కాంచీపురం, తిరువారూర్, నాగపట్నంచెంగల్‌పట్టు జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో బుధవారం నుంచి శుక్రవారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.దక్షిణ బంగాళాఖాతంలోని మధ్య ప్రాంతంలో తాజాగా మరో అల్పపీడనం ఏర్పడిందని, ఇది మరో 48 గంటల్లో బలపడి సముద్రతీరం వైపు పశ్చిమ వాయువ్య దిశగా పయనించనున్నదని తమిళనాడు వాతావరణ శాఖ వెల్లడించింది. అల్పపీడనం కారణంగా రానున్న రెండు రోజుల్లో ఉరుములు, మెరుపులతో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కారణంగా మరో బలమైన అల్పపీడనంగా రూపుదిద్దుకుంది.%ఈ అల్పపీడనం పడమర, వాయువ్య దిశగా సముద్రతీర ప్రాంతాల వైపు కదులుతోందని, ఇప్పటికే దీని ప్రభావం తమిళనాడు, పుదుచ్చేరి ప్రాంతాలపై ఉండటం వల్ల మోస్తరు వర్షాలు కురుస్తున్నాయని వివరించారు. తీర ప్రాంతాల్లో మూడు రోజుల పాటు 35 నుండి 45 కిలోమీటర్ల వేగంతో పెను గాలులు వీస్తాయని, ఈ క్రమంలో పుదుచ్చేరి రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లకూడదని వాతావరణ శాఖ హెచ్చరించింది.

## నింగిలోకి దూసుకెళ్లాక.. విఫలమైన జపాన్ రాకెట్



**టోక్యో-నవభూమి:** జపాన్ శాటిలైట్ పరీక్ష విఫలమైంది. ఆ దేశానికి చెందిన స్పేస్ వన్ కంపెనీ ఇవాళ కైరోస్ రాకెట్‌ను ప్రయోగించింది. ఉపగ్రహాలను మోసుకెళ్తున్న ఆ రాకెట్.. నింగిలోకి వెళ్లిన తర్వాత విఫలమైంది. ఆ కంపెనీ రాకెట్ విఫలం కావడం 9 నెలల్లో ఇది రెండోసారి. సెంట్రల్ జపాన్‌లో ఉన్న వకయామా పర్వత శ్రేణుల నుంచి రాకెట్ లిఫ్టాఫ్ అయ్యింది.అయితే మిషన్ పూర్తి చేయడంలో రాకెట్ విఫలం అయిన్నట్లు ఆ కంపెనీ ప్రకటించింది. కక్ష్యలో ఉపగ్రహాలను ప్రవేశపెట్టేందుకు జపాన్ ఈ రాకెట్‌ను ప్రయోగించింది. నిజానికి శనివారం జరగాల్సిన ప్రయోగం.. బలమైన గాలుల వల్ల బుధవారానికి వాయిదా పడింది. మార్చిలో జరిగిన ప్రయోగం కూడా విఫలమైన విషయం తెలిసిందే. అప్పుడు టేకాఫ్ తీసుకున్న 5 సెకన్లలోనే ఆ రాకెట్ పేలింది.ఇవాళ జరిగిన పరీక్షలో.. లిఫ్టాఫ్ తర్వాత కైరోస్ రాకెట్‌లో సాంకేతిక సమస్యలు వచ్చాయి. కైరోస్ ఓ చిన్నతరహా, ఘన ఇంధనంతో ఎగిరే రాకెట్. తక్కువ ఖర్చులో పేలోడ్స్‌ను నింగికి మోసుకెళ్లే రీతిలో ఈ రాకెట్‌ను డిజైన్ చేశారు. ఇవాళ ఎగిరిన రాకెట్ 5 చిన్నతరహా శాటిలైట్లను మోసుకెళ్లింది.

## ట్రావెల్ ఏజెంట్ మోసం.. 22 ఏండ్ల తర్వాత భారత్‌కు



**లాహోర్:-నవభూమి:**ట్రావెల్ ఏజెంట్ చేతిలో మోసపోయి 22 ఏండ్లుగా పాకిస్థాన్‌లో ఉన్న భారతీయ మహిళ సోమవారం స్వదేశానికి చేరుకుంది. వాఘా సరిహద్దు నుంచి ఆమె భారత్‌లోకి ప్రవేశించిందని ఓ అధికారి తెలిపారు. బాధితురాలైన హమీదా బానో కథనం ప్రకారం ముంబైకి చెందిన ఆమె 2002లో పాకిస్థాన్‌లోని హైదరాబాద్‌కు వచ్చింది.దుబాయ్‌లో వంట మనిషి ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి ఆమెను మోసం చేసిన ఓ ట్రావెల్ ఏజెంట్ ఆమెను పాకిస్థాన్‌లో వదిలి పెట్టి వెళ్లిపోయాడు. ఆమె అక్కడే ఒక పాకిస్థానీని పెండ్లి చేసుకొంది. 2022లో స్థానిక యూట్యూబర్ ఆమె గురించి చేసిన వ్లాగ్ ఆమెను తిరిగి కుటుంబం దగ్గరకు చేరేలా చేసింది.

## త్వరలో కెనడా ప్రధాని రాజీనామా?



**న్యూఢిల్లీ-నవభూమి:** కెనడాలో సిక్కు ఓటర్ల ప్రాపకం కోసం భారత్‌పై విషప్రచారం చేస్తున్న ప్రధాన మంత్రి జస్టిన్ ట్రుడోకు షాకుల మీద షాకులు తగులుతున్నాయి. దీంతో త్వరలో ప్రధాని పదవికి ట్రూడో రాజీనామా చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ట్రూడోతో తలెత్తిన విధానపరమైన విభేదాల వల్ల కెనడా ఉప ప్రధాని, ఆర్థిక మంత్రి క్రిస్టియా ఫ్రీల్యాండ్ తన పదవికి రాజీనామా చేశారు. తాజా గా ఆయన మిత్రుడు, ఖలిస్థానీ మద్దతుదారుడు, ఎన్‌డీపీ నేత జగ్మీత్ సింగ్ కూడా ట్రూడో రాజీనామా చేయాలని పట్టుబట్టాడు.

## కువైట్‌లో 21 నుంచి రెండు రోజులు ప్రధాని మోదీ పర్యటన..!

**కువైట్ -నవభూమి:** కువైట్ ఆహ్వానం మేరకు డిసెంబర్ 21వ తేదీ నుంచి రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం ప్రధాని నరేంద్రమోదీ ఆ దేశంలో పర్యటిస్తారు. కువైట్ అమీర్ షేక్ మెషల్ అల్-అహ్మద్ అల్-జాబర్ అల్-సబా, క్రౌన్ ప్రిన్స్ షేక్ సబా అల్-ఖాలీద్, ప్రధాని అహ్మద్ అల్ అబ్దుల్లా అల్ సబాహ్ తదితరులతో ప్రధాని మోదీ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించనున్నారు.ప్రధాని మోదీ తన పర్యటనలో భాగంగా భారతీయ కమ్యూనిటీ సంఘాలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ నెల 22న కువైట్ ఉన్నత అధికారులతో ఆయన అధికారికంగా చర్చించనున్నారు. కువైట్‌లో దాదాపు 10 లక్షలమంది భారతీయులు నివసిస్తున్నారు. 2014లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఇప్పటివరకు మోదీ పర్యటించని ఏకైక జీసీసీ సభ్య దేశం కువైట్.1981లో కువైట్‌ను సందర్శించిన చివరి భారత ప్రధాని ఇందిరా గాంధీ. 43 ఏండ్ల విరామం తర్వాత కువైట్‌లో ప్రధాని స్థాయి పర్యటన జరుగుతోంది.



## శ్రీతేజ్‌కు అల్లు అరవింద్ పరామర్శ.. మహిళ కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ

ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్‌లో డిసెంబర్ 4న రాత్రి పుష్ప 2 ది రూల్ బెనిఫిట్ షో నేపథ్యంలో అల్లు అర్జున్ రాక సందర్భంగా తొక్కిసలాట జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో రేవతి (39) అనే మహిళ మృతి చెందగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ (9)కు గాయాలయ్యాయి. ప్రస్తుతం శ్రీతేజ కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో అల్లు అర్జున్ తండ్రి, నిర్మాత అల్లు అరవింద్ కిమ్స్ ఆస్పత్రికి వెళ్లారు. శ్రీతేజ్‌ను పరామర్శించి అతని ఆరోగ్యపరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం శ్రీతేజ కుటుంబసభ్యులతో మాట్లాడారు. ఈ సందర్భంగా అల్లు అరవింద్ మాట్లాడుతూ.. మృతి చెందిన మహిళ కుటుంబాన్ని పూర్తిగా ఆదుకుంటామన్నారు. ప్రభుత్వం మాకు పూర్తి స్థాయిలో సహకారం అందించింది. కేసు కోర్టులో ఉన్నందున అల్లు అర్జున్ రాలేకపోయారు. అల్లు అర్జున్ తరపున నేను ఆస్పత్రికి వచ్చానని స్పష్టం చేశారు. ఇప్పటికే జైలు నుంచి విడుదలైన సందర్భంగా అల్లు అర్జున్ మీడియాతో మాట్లాడుతూ.. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన దురదృష్టకరమని.. బాధిత కుటుంబానికి జరిగిన నష్టం పూడ్చలేనిదన్నాడు. ఆ కుటుంబానికి మరోసారి నా క్షమాపణలతో పాటు సానుభూతి తెలుపుతున్నా. బాధిత కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటాను. నేను సినిమా చూసేందుకు వెళ్లినప్పుడు అనుకోకుండా ఈ ఘటన జరిగిందని.. ఉద్దేశపూర్వకంగా జరిగింది కాదన్నాడు.






## కవర్ షూట్: రష్మిక మందన్న రెబల్ స్టైల్

ప్రస్తుతం 'పుష్ప 2' గ్రాండ్ సక్సెస్ ని ఆస్వాధిస్తోంది రష్మిక మందన్న. శ్రీవల్లిగా తన అద్భుత నటనకు ప్రశంసలు అందుకున్న ఈ బ్యూటీ తదుపరి 'సికందర్' చిత్రంపైనా దృష్టి సారించింది. ఈ చిత్రంలో సల్మాన్ ఖాన్ సరసన రష్మిక నటిస్తున్న సంగతి తెలిసిందే. ఏ.ఆర్.మురుగదాస్ తెరకెక్కిస్తున్నారు. మరోవైపు రష్మిక వరుస ఫోటోషూట్లు అంతర్జాలంలో వైరల్ అవుతున్నాయి. తాజాగా 'కాస్మోపాలిటన్' మ్యాగజైన్ కవర్ పేజీ కోసం రష్మిక ఫోటోషూట్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. కాస్మో ఇండియా నవంబర్-డిసెంబర్ సంచిక కోసం ఫోటోషూట్ ఇది. ఇప్పటికే కొన్ని స్టిల్స్ అంతర్జాలంలోకి రిలీజయ్యాయి. తాజాగా మరో స్పెషల్ ఫోటోషూట్ ని కాస్మోఇండియా ఇన్ స్టాలో షేర్ చేయగా వైరల్ గా మారింది. ఈ ఫోటోషూట్‌లో రష్మిక యూనిక్ స్టైల్ లో కనిపించింది. కొంత బోల్డ్ గా కనిపించినా యూనిక్ ఫోటోగ్రఫీతో కాస్మో ఇండియా షూట్ ఆకర్షిస్తోంది. రష్మిక మందన్న రెబల్ స్టైల్ ఆకట్టుకుంటోందంటూ అభిమానులు ప్రశంసిస్తున్నారు. అసామాన్యుడి వీర విప్లవ గాథ..! తాజాగా షేర్ చేసిన ఫోటోగ్రాఫ్ తో పాటు రష్మిక మందన ఇంటర్వ్యూ నుంచి కొన్ని ఆసక్తికర విషయాలను కాస్మో ఇండియా ఇన్ స్టాలో షేర్ చేసింది. నటిగా ప్రేక్షకుల తీర్పు కోసం ఎదురు చూసేప్పుడు భయం ఉంటుందని, పుష్ప 2 విడుదల సమయంలో అలాంటి భయంతో గడిపానని రష్మిక మందన కాస్మో ఇండియా ఇంటర్వ్యూలో తెలిపారు. ఎల్లప్పుడూ తీర్పు బాధపెడుతుందనే భయం ఉండనే ఉంటుంది. నాకు ఎప్పుడూ ఏదో ఒక భయం ఉన్నట్లు అనిపిస్తుంది. 'పుష్ప' చిత్రీకరణను ముగించిన రోజు నేను మూడు-నాలుగు గంటలు ఏడ్చేంతగా భావోద్వేగాలతో మునిగిపోయాను. చిత్రీకరణ పూర్తయిందనే ఉద్వేగం.. ఇలాంటి ప్రక్రియ ముగియాలని నేను కోరుకోలేదు.. ఆరోజు చాలా ఎమోషన్‌కి గురయ్యాను.. అని తెలిపింది. సల్మాన్ తో 'సికందర్' తర్వాత బన్నీతో 'పుష్ప 3'లోను రష్మిక నటించనుంది.

## పుష్ప-2 స్ట్రాటజీతో గేమ్ ఛేంజర్ !



పాన్ ఇండియాలో పుష్ప-2ప్రచారం ఏ రేంజ్ లో నిర్వహించారో తెలిసిందే. ఒక్క బీహార్ ఈవెంట్ తోనే దశం దద్దరిల్లింది. ఈ వెంట్ జరుగుతున్నంత సేపు ఉత్తరాదిన జరుగుతుందా? తెలుగు రాష్ట్రాల్లో జరుగుతుందా? అన్న సందేహం వచ్చింది. %-%పుష్ప ది రైజ్%-% తో బన్నీ నార్త్ ఆడియన్స్ కి బాగా కనెక్ట్ అవ్వడంతోనే ఆ రేంజ్ లో ఈవెంట్ సక్సెస్ అయింది. అటుపై ముంబై, బెంగుళూరు, చెన్నైలో నిర్వహించిన ఈవెంట్లు గ్రాండ్ సక్సెస్ అయ్యాయి. ప్రచారం పరంగా ఎక్కడా ఎలాంటి లోపాలు లేకుండా పక్కాగా ప్లాన్ చేసుకుని ముందుకెళ్లడంతోనే గ్రాండ్ సక్సస్ అయ్యారు. సినిమాకి భారీ ఎత్తున ఓపెనింగ్స్ సాధించడంలో ఆ రకమైన ప్రచారం కీలక పాత్ర పోషించింది అన్నది వాస్తవం. బాలీవుడ్ హీరోలెవరు నేరుగా ఆడియన్స్ ముందుకెళ్లరు. తొలిసారి బన్నీ అలా వెళ్లే సరికి ఎక్కడ లేని క్రేజ్ తోడైంది. అందుకే ఖాన్ లు..కపూర్ తొలి రోజే కాదు...మొత్తం అన్ని రకాల రికార్డులను తిరగరాసాడు వైల్డ్ ఫైర్ పుష్పరాజ్. మరి ఇప్పుడు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కూడా ఇదే స్ట్రాటజీతో నార్త్ ఆడియన్స్ ముందుకు వెళ్లబోతున్నాడా? అంటే అవుననే లీకులందుతున్నాయి. సంక్రాంతి కానుకగా గేమ్ ఛేంజర్ జనవరి 10న రిలీజ్ అవుతున్న సంగతి తెలిసిందే. దర్శకుడిగా శంకర్ తాను చేయాల్సిన పని పూర్తయింది. ఇక సినిమాని జనాల్లోకి తీసుకెళ్లడమే మిగిలి ఉంది. గతం తరహాలో ఇప్పుడు సినిమాని ప్రమోట్ చేసి వదిలేస్తే సరిపోదు. ప్రేక్షకుల్లోకి కంటెంట్ బలంగా వెళ్లాలంటే అంతకు ముందు హీరో సహా మేకర్స్ జనాల్లోకి వెళ్లాలి. ఈ నేపథ్యంలో గేమ్ ఛేంజర్ టీమ్ అంతా నార్త్ లో ఈవెంట్లు నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నారుట. రిలీజ్ సమయం కూడా దగ్గర పడటంతో ఈనెల 25 తర్వాత ఉత్తరాదిన రెండు రాష్ట్రాల రాజధాని ప్రాంతంలో అభిమానులతో ఇంటరాక్ట్ అవ్వాలని ప్లాన్ చేస్తున్నారుట. నేరుగా జనాల్లోకి వెళ్లకుండా ఓ పెద్ద స్టార్ హోటల్ లో భారీ ఎత్తున అభిమానుల్ని ఆహ్వానించి చిన్న పాటి వేడుక చేసి మీడియా ఇంటరాక్షన్ పెట్టాలని భావిస్తున్నారట.

## టెండూల్కర్‌లో నాటీని చూశారా?



సారా క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ వారసురాలు సారా టెండూల్కర్ పరిచయం అవసరం లేదు. బాలీవుడ్ యువకథానాయికలకు ఏమాత్రం తీసిపోని అందగత్తె. టాప్ మోడల్ గా, ఫ్యాషనిస్టాగా సుపరిచితం. సారా నటించిన వాణిజ్య ప్రకటనలు ఇంతకుముందు టెలికాస్ట్ అయ్యాయి. అలాగే బాలీవుడ్ కథానాయికలు, సెలబ్రిటీలతో సారా టెండూల్కర్ సాన్నిహిత్యం గురించి తెలిసిందే. యువ క్రికెటర్ శుభ్ మాన్ గిల్ తో డేటింగ్ చేస్తోందంటూ పుకార్లు షికార్ చేసినా కానీ దానికి అధికారిక సమాచారం లేదు. మరోవైపు సారా సోషల్ మీడియాల్లోను స్పీడ్ గా ఉంది. ఇక్కడ నిరంతర ఫోటోషూట్లు అంతర్జాలంలో వైరల్ అవుతున్నాయి. 13వ రోజు తెలుగులో అత్యధిక కలెక్షన్స్ సాధించిన సినిమాలివే తాజాగా సారా టెండూల్కర్ బీచ్ వెకేషన్ లో ఉన్నప్పటి ఓ వీడియో ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. ఆస్ట్రేలియాలోని గ్రేట్ బారియర్ రీఫ్‌లో సారా టెండూల్కర్ దేని ఆస్వాధిస్తోంది. ఈ పర్యటనలో సారా ఎంతో జాలీగా గడిపేస్తోంది. సారా ఈ వీడియోలో నాటీగా కనిపిస్తోంది. బీచ్‌లో ఓ చోట తీరిగ్గా కూచుని వీక్షకులను నాటీగా టీజ్ చేస్తోంది. అలా గాల్లోకి ఎగరవేసిన పండును నోటితో అందుకునే ప్రయత్నం చేస్తుంటే అది దూరంగా పడిపోయింది. అయితే సారా తన ప్రయత్నాన్ని విరమించలేదు. చివరికి పండు(పుచ్చ కాయ ముక్కలు, బ్లూ బెర్రీస్) తన నోటికి చిక్కింది. అలా పండును అందుకున్న తర్వాత సారా కన్ను గీటుతూ కొంటెగా కనిపించింది. ఇటీవల బ్రిస్బేన్‌లో జరిగిన ఇండియా వర్సెస్ ఆస్ట్రేలియా టెస్ట్ మ్యాచ్‌కు హాజరైన సారా ఆ తర్వాత కొంత సమయాన్ని విహారయాత్రకు కేటాయించింది. అక్కడ బీచ్ సెలబ్రేషన్స్‌లో మునిగి తేలింది. క్వీన్స్‌లాండ్‌లోని గ్రేట్ బారియర్ రీఫ్‌లో నాణ్యమైన సమయాన్ని గడిపింది. బీచ్ షికార్‌లో అలసిపోయిన తర్వాత, సారా తాజా పండ్లను తినేందుకు ప్రయత్నించింది. బీచ్‌లోని అందమైన దృశ్యాన్ని ఆస్వాధిస్తూ ఇలా సరదాగా ఓ వీడియోకి ఫోజులిచ్చింది. సారా ఈ వెకేషన్‌లో మినీ జలాంతర్గామిలో ప్రయాణించి పగడపు దీవిలోకి ప్రవేశించింది. అలాగే డైవింగ్ , స్నార్కెలింగ్ వంటి సాహసక్రీడలను ఆస్వాధించింది. ప్రపంచంలోని అత్యుత్తమ పగడపు దిబ్బలలో అరుదైన సముద్ర జీవుల మధ్య ఈత కొట్టడం వంటి సరికొత్త అనుభూతులను ఆస్వాధించింది.

## పాన్ ఇండియాలో అల్లరి నరేష్ స్వాప్ స్టోరీ!



టాలీవుడ్ నుంచి స్టార్ హీరోలంతా పాన్ ఇండియాలో సినిమాలు చేస్తున్నారు. రామ్ చరణ్, ఎన్టీఆర్, బన్నీ, ప్రభాస్ సహా టైర్ హీరోలు నిఖిల్, నాని ఇలా హీరోలంతా పాన్ ఇండియాని టార్గెట్ చేసి ముందుకెళు న్నారు. మరి ఇండియాని షేక్ చేయడానికి నరేష్ అలియాస్ అల్లరి ఎప్పుడు బరిలోకి దిగుతుంది? అంటే నేను కూడా రెడీ అంటున్నాడు అల్లరి నరేష్. నరేష్ కామెడీ సినిమాలు తగ్గించి వైవిధ్యమైన పాత్రల వైపు ప్రయాణం మొదలు పెట్టిన తర్వాత గాడి తప్పిన సంగతి తెలిసిందే. 13వ రోజు తెలుగులో అత్యధిక కలెక్షన్స్ సాధించిన సినిమాలివే స్టార్ హీరోలతో కలిసి పనిచేసిన చిత్రాల వరకూ బాగానే ఆడుతున్నాయి. కానీ సోలోగా సీరియస్ రోల్స్ చేస్తే మాత్రం పనవ్వడం లేదు. అలాగని నరేష్ కామెడీ చిత్రాలకు దూరంగా కాలేదు. కథలు కుదరకపోవడంతో చేయలేక పోతున్నాడు. ఇక అల్లరి నరేష్ కెరీర్ లో సుడిగాడు అప్పట్లో ఎంత పెద్ద విజయం సాధించిందో తెలిసిందే. ఈసినిమాకి సీక్వెల్ గా సుడిగాడు-2 కూడా ప్రకటించారు. అయితే ఇంతవరకూ ఈ చిత్రాన్ని పట్టాలెక్కించలేదు. కానీ ఇప్పుడు సుడిగాడు -2ని ఏకంగా పాన్ ఇండియాలోనే ప్లాన్ చేస్తున్నాడు. అన్ని భాషల ప్రేక్షకుల్ని కడుపుబ్బా నవ్వడించడానికి తనదైన మార్క్ లో రాబోతున్నాడు. పాన్ ఇండియా సినిమాలన్నింటిని కలిపి ఓ స్వాప్ లా చేసి సుడిగాడు-2 చిత్రాన్ని చేస్తున్నట్లు తెలిపాడు. అయితే ఈ కథ సిద్దం అవ్వడానికి చాలా సమయం పడుతుంద న్నాడు. సుడిగాడు కథ రాయడానికే 15 నెలలు సమయం పట్టిందని.. సుడిగాడు 2 రాయడానికి ఇంకా ఎక్కువ సమయం పట్టొచ్చు అన్నాడు. 2026లో సినిమా రిలీజ్ అవ్వొచ్చు అని అంచనాగా చెప్పుకొచ్చాడు. అయితే ఆలస్యానికి ఓ ప్రత్యే క కారణం చెప్పాడు. సుడిగాడు చిత్రం హిందీలో రిలీజ్ అయినప్పుడు అందులో సంభాషణలు అర్థం కాక. అది స్వాప్ అని తెలియక హిందీ ప్రేక్షకులు గందర గోళానికి గురయ్యారు. దక్షిణాది సినిమాలంటే ఇలా ఉంటాయా? అని మాట్లాడుకున్నారు. ఈసారి అలాంటి కామెంట్లు రాకూడదనే ఎక్కువ సమయం తీసుకుని కథ రాస్తున్నట్లు తెలిపారు.

## రవిచంద్రన్ అశ్విన్ రిటైర్మెంట్.. కీలక వ్యాఖ్యలు చేసిన రోహిత్ శర్మ..!



టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ బుధవారం రిటైర్మెంట్ ప్రకటించి అందరికీ షాకిచ్చాడు. టెస్టులు, వన్డేలు, టీ20లకు వీడ్కోలు పలుకుతున్నట్లు ప్రకటించాడు. ఇకపై దేశవాళీ, ఐపీఎల్‌లో అశ్విన్ కనిపించనున్నాడు. గబ్బా టెస్ట్ డ్రాగా ముగిసిన అనంతరం.. కెప్టెన్ రోహిత్ శర్మతో కలిసి అశ్విన్ విలేకరుల సమావేశానికి వచ్చాడు. ఆ సమయంలోనే అశ్విన్ రిటైర్మెంట్ ప్రకటన చేశాడు. అయితే, పింక్ బాల్ టెస్ట్ వరకు కొనసాగాలని తాను అశ్విన్‌ను కోరినట్లు రోహిత్ ఈ సందర్భంగా వెల్లడించాడు. ఆస్ట్రేలియా టూర్‌కు చేరుకున్న తర్వాత రిటైర్మెంట్‌పై అశ్విన్ నిర్ణయం తీసుకున్నాడని తెలిపాడు. అడిలైడ్ వేదికగా జరిగిన డే-నైట్ టెస్ట్‌లో తుదిజట్టులో చోటు దక్కించుకున్నాడు. అయితే, పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్ట్, బ్రిస్బేన్‌లో జరిగిన టెస్టుల్లో చోటు దక్కలేని విషయం తెలిసిందే. రవిచంద్రన్ అశ్విన్ ఈ నెల 19న భారత్‌కు వెళ్తాడని రోహిత్ వివరించాడు. అశ్విన్ రిటైర్మెంట్ నిర్ణయాన్ని పెర్త్ టెస్ట్ తర్వాత కలిసిన సమయంలో తెలుసుకున్నట్లు రోహిత్ తెలిపాడు. జట్టు ప్రణాళిక, కలయికను అర్థం చేసుకున్నాడని.. అందుకే బ్రిస్బేన్‌లో జరిగిన మ్యాచ్ తర్వాత రిటైర్మెంట్ ప్రకటించాడని టీమిండియా కెప్టెన్ వెల్లడించాడు. తొలి టెస్ట్ సమయంలోనే రిటైర్మెంట్ ప్రకటిస్తానని చెప్పగా.. పింక్ బాల్ టెస్ట్ వరకైనా కొనసాగాలని ఒప్పించినట్లు వివరించాడు. క్రికెట్‌కు వీడ్కోలు పలుకడంలో గుడ్‌బై చెప్పడం వెనుక కారణాలు సైతం ఉన్నాయని పేర్కొన్నారు. రిటైర్మెంట్‌పై అశ్విన్ నిర్ణయం వ్యక్తిగతమని.. దాన్ని గౌరవిస్తానని చెప్పాడు. రిటైర్మెంట్‌పై అన్ని ప్రశ్నలకు అశ్విన్ సమాధానం ఇస్తాడని చెప్పాడు. జట్టుకు ఏది అవసరమో అతనికి తెలుసునని.. తాము ఎలాంటి కాంబినేషన్ ఆలోచిస్తున్నామనే సైతం స్పష్టమైన అవగాహన ఉందని రోహిత్ చెప్పుకొచ్చాడు.

## గబ్బా టెస్ట్ డ్రా.. టీమిండియా WTC ఫైనల్ ఆశలు సజీవం..!



బ్రిస్బేన్‌లోని గబ్బా మైదానంలో ఆస్ట్రేలియా-భారత్ మధ్య జరిగిన మూడో టెస్ట్ డ్రాగా ముగిసింది. ఈ మ్యాచ్ తర్వాత ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (%ఔజ%) పాయింట్ల పట్టికలో భారత జట్టు మూడవ స్థానంలోనే కొనసాగుతున్నది. అయితే, %ఔజ% ఫైనల్‌కు చేరుకోవాలన్న భారత్ ఆశలు సజీవంగా నిలిచాయి. భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన మూడో టెస్టు డ్రాగా ముగిసిన విషయం తెలిసిందే. గబ్బా టెస్ట్‌లో ఆస్ట్రేలియా భారత్‌కు 275 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. భారత్ తన రెండో ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టపోకుండా ఎనిమిది పరుగులు చేసింది. ఈ సమయంలో వరుణుడు మ్యాచ్‌కు ఆటంకం కలిగించగా.. ఇద్దరు కెప్టెన్లు మ్యాచ్‌ను డ్రాగా ముగించాలని నిర్ణయించారు.
టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 445 పరుగులు చేసింది. దీంతో భారత్ తొలి ఇన్నింగ్స్ 260 పరుగుల వద్ద ముగిసింది. ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో 185 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా ఏడు వికెట్లు కోల్పోయి 89 పరుగులు చేసింది. ఆ తర్వాత ఆసిస్ డిక్లేర్ చేశారు.

## రిటైర్మెంట్ ప్రకటించిన స్పిన్నర్ అశ్విన్




బ్రిస్బేన్: ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్.. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికారు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా బ్రిస్బేన్‌లో జరిగిన మూడవ టెస్టు చివరి రోజు అశ్విన్ తన రిటైర్మెంట్ ప్రకటించేశాడు. టెస్టు కెరీర్‌లో అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా నిలిచాడు అశ్విన్. అతను 106 టెస్టుల్లో 24 యావరేజ్‌లో 537 వికెట్లు తీసుకున్నాడు. అనిల్ కుంబ్లే తర్వాత రెండో స్థానంలో ఉన్నాడతను. కుంబ్లే 132 టెస్టుల్లో 619 వికెట్లు తీసిన విషయం తెలిసిందే.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**